# తెలుగుజ్యోతి

తెలుగు కళా సమితి ద్వారా వెలువడుచున్న సారస్వత పత్రిక

# TELUGU JYOTHI

*A Literary Magazine*

*from The Telugu Fine Arts Society, Inc.*


పాఠకులకు క్రిస్టమస్ శుభాకాంక్షలు



TO OUR READERS ! MERRY CHRISTMAS




TFAS
C/O RAMA K. CHALIKONDA
1650 OHIO AVENUE
NORTH BRUNSWICK, NJ 08902



Non-Profit
Organization
Bulk Rate
U.S. Postage
PAID
Permit# 55
SOMERSET, NJ

DECEMBER 1989

ADDRESS CORRECTION REQUESTED

# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుతున్న సారస్వత పత్రిక

సంపుటం 6 డిసెంబరు 1989 సంచిక : 12

**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**
**(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)**
1650 Ohio Avenue, North Brunswick, NJ 08902

తెలుగు కళాసమితి



**Board of Trustees**
**1988 & 1989**

**President**
Mr. Rama K. Chalikonda
(201) 937-6991

**Vice President & Chairperson, Community Affairs**
Mr. Mahesh Saladi
(718) 956-9151

**Secretary**
Dr. V. Rajarao Bandaru
43 Church Lane
East Brunswick, NJ 08816
(201) 821-4268

**Treasurer**
Mr. Krishna Vemuri
(201) 249-8468

**Committee Chairpersons**

**Annual Events**
Ms. Madhavi Vemuri
(201) 251-4983

**Membership Services**
Ms. Prema Reddy
(201) 876-9138

**Special Programs**
Dr. M.D.N. Rao
(201) 627-8245

**Philanthrophic Projects**
Ms. Vijayalakshmi Chimmiri
(718) 445-6098

**Youth Activities**
Ms. Bharathi Kintala
(201) 580-0991



**Editor, Telugu Jyothi**
Dr. Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
(201) 463-0876



We acknowledge with thanks the Editors of Andhra Jyothi Telugu weekly and Wisdom magazines for allowing us to publish material from their magazines.


## మామాట

సుమారు 7 వారాల పాటు ఆంధ్రదేశంలోనూ, భారతంలోనూ యూరప్‌లోనూ పర్యటించాను. భారతమంతా ఎన్నికల హడావిడి. అధికారంలో ఉన్న పార్టీకి వ్యతిరేకంగా ప్రజలు వోటు వేశారు. ఇంతకుముందు వలే అధికారంలో ఉన్నవారు ప్రజలను అవలీలగా స్వంతం చేసుకోవచ్చుననుకున్న వారికి, భారత ప్రజలు మంచి గుణపాఠం నేర్పారు.

పలుచోట్ల పెక్కుమందిని కలుసుకున్నాను. అందరూ ఏదో ఒకటి సాధించాలనే పట్టుదలతో ప్రయత్నిస్తున్నారు. ఇది మంచికే కదా. డబ్బుంటే భారతంలో దొరకనిదంటూ లేదు. అయితే నైతిక విలువలు జారిపోతున్నాయనిపించింది. స్వార్థపరత్వం ప్రజ్వరిల్లుతోంది. 21వ శతాబ్దపు నాగరికత ఎలాగుంటుందో!!

తెలుగు కళాసమితి కార్యక్రమాలు చాలామందికి తెలుస్తున్నవి. ఏదైనా పకడ్బందీగా తె.క.స చేస్తుందనే నమ్మకం చాలామందికి ఏర్పడింది. దీనికి దోహదం చేసినవారు మీరే కదా!! Keep it up!!!!!!! మదరాసు రాజ్యలక్ష్మి అవార్డు సభ బ్రహ్మాండంగా జరిగింది. మన తె.క.స.కు టైప్‌రైటరు బహూకరణ మనకెంతో ఆనందదాయకం. రాజాగారికి కృతజ్ఞతలు. హైదరాబాదు వంశీ సభలో కూడా మన తె.క.స.కు అభినందనలు తెలిపారు. ఎంతో మంది కళాకారులకు అమెరికా పర్యటన చేయవలెనని ఉన్నది. మీ అభిప్రాయమేమిటి?? తెలుపండి...

నూతన సంవత్సర శుభాకాంక్షలతో
— కిడాంబి రఘునాథ్

## విషయసూచిక:


1. మామాట ........ 2
2. బద్ధకం .. కథ ... బెండూ ........ 3
3. ప్రవాసి .. ; యం .. జ్యోత్స్న ........ 3
4. రాజ్యలక్ష్మి అవార్డు విశేషాలు ........ 5
5. స్వర్గం ప్లస్ సంస్కారం = మనిషి .. కథ .. ముద్దాళి నిర్మల ... 6,7
6. వార్తలు ........ 7
7. 20 QUESTIONS .... KVR ........ 9
8. నాటకం ... నాటిక .. మరువాడ రాజేశ్వరరావు ........ 10,11,12,13
9. ఈ మధ్య కనిపెట్టిన విడ్డూరం .. గేయం .. పి.వి.జి. .... 15
10. ఆకుకూరలు - ఆహారపు విలువలు - వ్యాసం ........ 16,17
11. భారత ప్రశంస .. గేయం .. శేషం సుప్రసన్నాచార్యులు ... 18
12. INDIA LITERACY PROJECT ........ 19
13. ఇందుప్రియ .. సీరియల్ .. పోటుబండ్ల విజయలక్ష్మి ........ 23,24,25
14. జాప్యానికి పుట్టిన రాజు ... సి. నారాయణ రెడ్డి ........ 25
15. అమరావతి కథలు ... సత్యం శంకరమంచి ........ 27
16. ఏకలవ్యులం .. పెద్ద కథ .... హరిప్రియ .. 29,30,31,32,33
17. MATRIMONIAL ........ 33
18. TEASERS - ANU KATTOJU ........ 33
19. కామాక్షి - క్రొత్త చీర ... కథ .. షేక్ షేక్ మౌలాలి ........ 35
20. ANSWERS TO 20 QUESTIONS ... KVR ........ 37
21. Question of the Month ........ 37


స్థలాభావం వల్ల ఈ నెలలో కొన్ని శీర్షికలు ప్రచురింపబడలేదు. అనివార్య కారణాల వల్ల (అస్వస్థత వల్ల) ఈ డిసెంబరు, 1989 ఆలస్యంగా వెలువడుతోంది. ముందు ముందు సకాలంలో అందజేయడానికి ప్రయత్నం చేయగలం. క్షమించండి. 20వ శతాబ్దపు ఆఖరు దశాబ్దంలో వినూత్నంగా మన తెలుగుజ్యోతి వెలువడుతుంది. ఎదురుచూడండి.


*EDITORIAL COMMITTEE: Dr. Kidambi Raghunath, Dr. Murty P. Bhavaraju, Mr. Rama K. Chalikonda, Dr. K.V.R. Chary, Mr. Venakaiah Dama, Dr. Rama K. Jonnada, Ms. Indira Kolli, Dr. K.V. Rao, Dr. M.D.N. Rao, Mr. Mahesh Saladi, Mr. Laxminarayana Tangirala.*



*Ad Donations: Cover Pages: $400, Full Page: $300, ½ Page: $175, ¼ Page: $100 per year. Year Starts in January. We will prorate the rates to December usually.*

*PLEASE PATRONIZE OUR ADVERTISERS.....*


కళ్యాణ వైభోగం
— బాపు
(SP's కు కృతజ్ఞతలతో)


The Articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or the Telugu Fine Arts Society.

"ఒరేయ్! లే! లేచి చదువుకో!"

"లేస్తాన్లేమ్మా! పరీక్షలకింకా టైముంది!"

"ఒరేయ్! ఇవాళ కాలేజీ లేదుకదా! వెళ్ళి కరెంటు బిల్లు కట్టి రారాదూ"

"కట్టొచ్చులెండి నాన్నగారూ! ఇంకా చాలా టైముంది!"

"మొన్న వద్ద ఎడ్వర్టయిజ్‌మెంట్లకు అప్లయ్ చేశావంట్రా?"

"అబ్బబ్బ! చేస్తాన్లేమ్మా! అంత తొందర ఏముంది?"

"ఇంటర్వ్యూల కోసం ప్రిపేరయినట్లు కనపడవేంరా?"

"ప్రిపేరయినా, కాకపోయినా ఒకటే నాన్నగారూ!"

"పిల్లాడి సీటు సంగతి కాన్వెంట్‌లో కనుక్కోమని వారం నుంచి చెప్తున్నాను. ఇవ్వాళైనా కనుక్కున్నారా, లేదా?"

"అబ్బబ్బ! కనుక్కుంటాలేవే విసిగించకు! నాకా మాత్రం తెలీదా!"

## బద్ధకం

"పంచదార అయిపోయింది. తెమ్మని చెబితే తీసుకురారేమిటి! ఎంతకని బదులు చేసేది?"

"నన్ను వేధించకపోతే నువ్వెళ్ళి తెచ్చుకోరాదా ఏం?"

"అదేమిటయ్యా! ఎన్నాళ్ళని ఆ ఫైలు పెండింగులో పెడ్తావు? అర్జెంటని చెప్పానా! మరీ ఇలాగైతే ఎలా?"

"ఇవాళ సాయంత్రానికి అయిపోతుంది సార్!"

"రేడియో పాడయింది! రిపేరు చేయించరా?"

"అన్నీ నాకు చెప్పకపోతే అబ్బాయికిచ్చి పంపకూడదా బజారుకు?"

"ఏమండీ! అమ్మాయి పెళ్ళి విషయం ఆలోచించరేమిటి?"

"తీరిగ్గా ఆలోచించవచ్చు లేవోయ్! ఇవాళ పిక్చరుకు వెళ్దాం పద"

"ఏమండీ! మనవడికి ఉంగరం సంగతి ఏం చేశారు?"

"చూద్దాంలే!"

"బాబూ! ఇక వెళ్దామా!

"వెళదాములే.... ఆఁ .... ఎవరు నువ్వు ఇంతకీ?"

"నేనా! మృత్యువును .... వాయిదాల లాభం లేదు. ఇంకా బద్ధకమేమిటి పద!"

"అయ్యో! అయిపోయిందా జీవితం! నేనెప్పుడు జీవించాను?"

—'చెందూ'

## ప్రవాసి



అనంత
ఏకాంతవాసిని నేను!
నిరంతర
నిశ్శబ్ద నివాసిని నేను!
భాషరాని దేశంలో
ప్రవాసిని నేను!

—జ్యోత్స్న









**TELUGU CULTURAL CENTER**
**presents**
SANKRANTHI CELEBRATIONS
On Saturday, January 13, 1990
at 4.30 P.M.
at Lucy Stone Auditorium
Livingston College, Rutgers University
Piscataway, NJ 08854
Info: Ms. Laxmi Tangirala (201) 254-2669
Ms. Manu Tadepalli (201) 463-8832

# PADMINI KRISHNAMURTHY

## Corals, Jade & Pearls

## Silk & Cotton Handloom Saris

(Largest Selection of South Indian Silks & Cottons)

## 35-62 73rd STREET
## JACKSON HEIGHTS, NY 11372
## 718 565-1202

**By Appointment Only · Mail Orders Accepted!**

# *The Fastest Way For Your Savings To Grow...*

### Earn highest interest

We pay the highest interest rates allowed by law on money deposited in India. No bank can pay higher rates on Foreign Currency Non Resident (FCNR – US dollars or pounds sterling) or Non Resident External (NRE – rupee) accounts.

### Fast, efficient service

You are a valued customer at SBI, not an account number on a computer screen. Our employees give you fast, efficient service with up-to-date account information. Deposit your money in India and get personal banking service with all the benefits of modern banking technology. Our computerized services are spreading in India to continually improve our services for you.

### It's easy to bank with SBI

Open and operate your accounts by mail. Or call us toll free to get current interest and exchange rates, account application forms or for information about your personal banking needs.

### You can benefit by banking with SBI

* No income, wealth or gift tax in India
* Low minimum balances; no service charges to maintain account
* Deposits fully repatriable in dollars
* Loans freely available against fixed deposits
* Earn interest from day of deposit

CALL TOLL-FREE 1-800-227-4309

**STATE BANK OF INDIA** where your money grows fast

**NEW YORK:** 460 PARK AVE. (57TH ST.) NEW YORK, NY 10022 • (212) 735-9600
42-08 MAIN STREET, FLUSHING, NY 11355 • (718) 445-3900
**LOS ANGELES:** 707 WILSHIRE BLVD., SUITE 1995, LOS ANGELES, CA 90017 • (213) 623-725
**CHICAGO:** 19 LASALLE STREET, SUITE 200, CHICAGO, IL 60603 • (312) 621-1200

# రాజా-లక్ష్మీ అవార్డుల బహుకరణ

నవంబరు 19,
1989
మద్రాసులో



బెజవాడ గోపాలరెడ్డికి ఇరవై అయిదువేల నగదు, శాలువానిచ్చి సత్కరిస్తున్న రాజాలక్ష్మి దంపతులు. పక్క ఫోటోలు: పారిశ్రామికవేత్త వి.ఎల్.దత్తు చేతులమీదుగా తిరుమల రామచంద్రకు లిటరరీ అవార్డు, పదివేల రూపాయల బహూకరణ. సాహిత్యరంగానికి చెందిన యార్లగడ్డ ఆంజనేయులును పతకంతో సన్మానిస్తున్న డాక్టర్ కిదంబి రఘునాథన్ (న్యూజెర్సీ).

మద్రాస్, నవంబర్ 20 (టెలిమ్యాప్): స్వాతంత్ర్య సమరయోధుడు డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డికి ఆదివారం నాడు మద్రాస్ నగరంలోని రాణిసీతాబ్ హాల్‌లో ప్రతిష్టాత్మక రాజాలక్ష్మి అవార్డు ప్రధానోత్సవం వైభవోపేతంగా జరిగింది. అదే సందర్భంలో శ్రీ రాజా-లక్ష్మి ఫౌండేషన్ వారి సాహితీ అవార్డును డాక్టర్ తిరుమల రామచంద్ర అందుకున్నారు. 1989వ సంవత్సరానికిగాను శ్రీ రాజాలక్ష్మి ఫౌండేషన్ వారిచే ప్రధానోత్సవానికి ఏర్పాటైన సభకు డాక్టర్ డి.పి.కొటారీ అధ్యక్షత వహించారు. ప్రముఖ పారిశ్రామిక వేత్త శ్రీ వి.ఎల్.దత్ సన్మాన ప్రతిని శ్రీ గోపాలరెడ్డికి అందించగా, తెలుగు యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.నారాయణరెడ్డి రాజాలక్ష్మి సాహితీ అవార్డును తిరుమల రామచంద్రకు అందజేశారు. ఆంధ్రప్రదేశ్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఆర్.వి.ఆర్ చంద్రశేఖరరావు సన్మాన పత్రాన్ని అందించారు. ఆంధ్రా యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ ఎ.ప్రసన్నకుమార్ సభకు స్వాగతం పలికారు. డాక్టర్ డి.పి.కొటారీ తన అధ్యక్షోపన్యాసంలో డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి, డాక్టర్ తిరుమల రామచంద్రను అభినందిస్తూ 11 సంవత్సరాలుగా అవార్డులనిస్తూ వివిధ రంగాల వారిని ప్రోత్సహిస్తున్న శ్రీ రమణయ్య రాజా దంపతులకు హృదయ పూర్వక అభినందనలు అందజేశారు. సన్మాన పత్రాన్ని డాక్టర్ ప్రసన్నకుమార్ చదవగా శ్రీ వి.ఎల్.దత్ సన్మాన పత్రాన్ని డాక్టర్ గోపాలరెడ్డికి అందించారు. రమణయ్యరాజా దంపతులు శ్రీ గోపాలరెడ్డిని ఖద్దరు మాలతోను, శాలువతోను సత్కరించి రాజాలక్ష్మి అవార్డుకు సంబంధించిన 25 వేల రూపాయల చెక్కును ఆయనకు అందజేశారు. ఫలకాన్ని సభాధ్యక్షుడు కొటారీ అందజేశారు. డాక్టర్ తిరుమల రామచంద్ర సన్మాన పత్రాన్ని డాక్టర్ పప్ప వేణుగోపాలరావు చదవగా డాక్టర్ శేఖరరావు సన్మాన పత్రాన్ని అందించారు. సాహిత్య అవార్డును డాక్టర్ సి.నారాయణరెడ్డి అందించారు. శ్రీ రాజా కుమారులు శ్రీ వెంకట్రావ్, శ్రీ కృష్ణారావు దంపతులు వచ్చిన అతిథులనుఖద్దరు మాలతో, శాలువలతో సత్కరించారు. శ్రీ రాజా కుమార్తె డాక్టర్ కాంత తన తండ్రి జన్మదిన సందర్భంగా ఆప్తాల్మిక్ ఎక్విప్‌మెంట్‌ను (ఆధునిక కంటి పరీక్షా సాధనం) ఎగ్మోర్ హాస్పటల్‌కు బహూకరించగా డాక్టర్ గుహానందన్ అందుకున్నారు. ఈ సందర్భంగా మరో ముగ్గురు ప్రముఖులను సత్కరించారు. శ్రీ రాజా ఫౌండేషన్ వారు యాక్టర్ విత్ క్యారెక్టర్ డాక్టర్ గుమ్మడి వెంకటేశ్వరరావును, యార్లగడ్డ ఆంజనేయులుగారిని, యాక్టర్ సోషియల్ వర్కర్ పేకేటి శివరాంను సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆర్.వి.ఆర్ చంద్రశేఖర్ మాట్లాడుతూమద్రాసు సాంస్కృతిక కార్యక్రమాలు అద్భుతంగా జరుగుతాయని అనడానికి ఈ సభా వేదిక నిదర్శనం, ఆంధ్ర సంస్కృతిని గురించి అందరూ తెలుసుకునే అవకాశం ఇలాంటప్పుడే కలుగుతుంది. ఇలాంటి ఉత్సవంలో పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నాను అంటూ అవార్డు గ్రహీలను, అవార్డు ప్రదాతలను అభినందించారు.

## పుట్టిన రోజు పండుగే అందరికీ మరి పుట్టింది ఎందుకో తెలిసేది ఎందరికి?

డాక్టర్ సి.నారాయణరెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగు యూనివర్సిటీ ద్వారా డాక్టరేట్ అందుకున్న దర్శకులు విశ్వనాథ్ శ్రీ తిరుమల రామచంద్ర, గుమ్మడి వెంకటేశ్వరరావు నా ముందు ఉన్నారు అని ఆయన తెలిపారు. దేశమనెడు దొడ్డ వృక్షంలో ఎన్నో శాఖలున్నాయి. భాషా శాఖలో పుట్టిన డాక్టర్ తిరుమల రామచంద్ర ప్రాకృత భాషా పాండిత్యాన్ని సంపాదించి గాథా సప్తశతిలో పరిశోధనా గ్రంథం వ్రాశారు. ఆచార్యులకే ఆచార్యుడు శ్రీ తిరుమల పి.హెచ్.డి గ్రంథాలకు ఆయన వ్రాసిన గ్రంథాలే ఆధారం. వీరిద్దరిని సన్మానించడం రాజా రమణయ్య ఔచిత్యం అనే కిరీటంలో కలికితురాయి అని చెప్పవచ్చునని తమ అభినందన సుమాలందించారు.

న్యూజెర్సీ (యు.ఎస్.ఎ) తెలుగు కళా సమితి ఫైనార్ట్స్ అసోసియేషన్ తరపున డాక్టర్ బెజవాడ గోపాల్ రెడ్డిని అమెరికాకు ఆహ్వానించడానికి డాక్టర్ కిదంబి రఘునాథ వచ్చారు. ఆయన మాట్లాడుతూ రాజాలక్ష్మి అవార్డుకు కాంప్లిమెంట్‌గా డాక్టర్ కె.వి.రావు, డాక్టర్ రావ్‌ల అవార్డు 1990 కి గాను డాక్టర్ గోపాల్‌రెడ్డిగారికి 1500 డాలర్స్ అందజేయడం జరుగుతుంది. దానికి తోడు డాక్టర్ నలపతిరావు సోమయాజుల 500 డాలర్లు, డాక్టర్ శర్మ (గ్రేటర్ వాషింగ్టన్ సొసైటీ) 500 డాలర్లు వెరసి మొత్తం రెండు వేల ఐదువందల డాలర్లు గోపాల్ రెడ్డిగారికి అమెరికాలో అందజేయడం జరుగుతుందని చెప్పారు. రాజాగారి హృదయం చాలా పెద్దది. ఆయనఇస్తున్న అవార్డులకు తమ అవార్డులు జోడిస్తున్నామని డాక్టర్ రఘునాథ్ అన్నారు. డాక్టర్ రఘునాథ్‌కి శ్రీ రమణయ్య రాజా తెలుగు టైప్‌రైటర్‌ని బహూకరించారు.

స్కూలు చదువు కూడాలేని తనకు సి.నారాయణరెడ్డి గారి చలవవల్లే డాక్టరేట్ డిగ్రీ వచ్చిందని తిరుమల రామచంద్ర అన్నారు. గోపాల్ రెడ్డి నాలుగు సార్లు జైలుకు వెళ్ళారు. తాను రెండు సార్లు జైలుకు వెళ్ళాను అని ఆయన అన్నారు. ఈ అవార్డు అందిస్తున్న రాజా దంపతులకు కృతజ్ఞుడునని ఆయన చెప్పారు.

## 'విశ్వభారతికి నా పురస్కార ద్రవ్యం ఇస్తాను'

డాక్టర్ బెజవాడ గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ముందుగా రమణయ్య రాజాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. 1979 లో ప్రారంభమైంది శ్రీ రాజాలక్ష్మి వారి పురస్కార ఉదయం. పది వేలతో ప్రారంభమై ముప్పై ఐదు వేలకు పెరిగింది. లక్ష వరకూ చేయాలనే ఆకాంక్ష రాజా కుంది. పూర్వం ఈ అవార్డు అందుకున్నవారంతా తనకంటే చిన్న వారేనని ఆయన అన్నారు. ఒక సభకు తప్ప దాదాపు అన్ని సభలకు తాను హాజరైనట్లు ఆయన చెప్పారు. పురోహితుడే పెళ్ళి కొడుకైతే బాగుంటుందా? అనే సందేహంతోనే అంగీకరించాను అని అన్నారు. ఓ రకంగా మానసిక దౌర్బల్యాన్ని తప్పించుకోలేక పోయానని ఆయన తెలిపారు. నేడు నెహ్రూ శత జయంతి ఉత్సవాలు,. ఇందిరా గాంధీ జన్మదినం. నెహ్రూ తనకు ఆదర్శ పురుషుడని ఆయన అన్నారు. ఆయన శత జయంతి ఉత్సవాల సందర్భంగా అవార్డు ఇస్తామంటే తాను కాదంటే రాజా బాధపడతాడని ఒప్పుకున్నానని ఆయన తెలిపారు. నిజానికి ఇంత క్రితం అవార్డులు అందుకున్న వారంతా దక్షులే. స్వాతంత్ర్య పోరాటం సాగించిన వారిలో తనకంటే దక్షులు ఎందరో ఉన్నారని ఆయన అన్నారు. తన హయాంతో నాగార్జున సాగర్‌ను ప్రారంభోత్సవం చేశానని అన్నారు. ఆంధ్రప్రదేశ్ అవతరణకు చాలా వరకు తాను కృషి చేశానని చరిత్రకు తెలియని ఆంధ్రుల ఐక్యత గురించి సెమినార్లు జరిపానని విశ్వవిద్యాలయాలను కోరుతున్నానని ఆయన తెలిపారు. నవంబర్ నెలకు తన జీవితంలో ప్రాధాన్యత ఉంది. నవంబర్ 23నే శ్రీమతి ఇందిరా గాంధీ బెంగల్ గవర్నర్‌గా చేస్తావా అని అడిగారు. సరోజినీ నాయుడున్న రాజ్ భవన్‌లో ఉండే అదృష్టం దక్కింది లక్నోలోఅని ఆయన అన్నారు. తనకు అందిన ఈ పురస్కార ద్రవ్యాన్ని విశ్వభారతికి ఇస్తున్నానని ఆయన తెలిపారు. తనకు ప్రియమైన సంగీత విభాగానికి ఎక్కువ భాగం ఇస్తాను. విశ్వధరం విశ్వభారతి దృక్పథం తనది. అన్నీ తనవే అనుకుంటే సంతోషంగా ఉంటుందని ఆయన అన్నారు. మానవత్వం వికసించడంలో పూర్తి విశ్వాసం ఉంది. భవిష్యత ఆహ్వానం తనను ఆకర్షిస్తోందని ఆయన అన్నారు.

## మరో జన్మ కావాలి

మానవత్వం సాధించిన ప్రగతి చూటానికి మరో జన్మ కావాలి నాకు. నేను భగవంతుడిని నమ్ముతాను. నేను మళ్లీ పుట్టాలని కోరుకుంటున్నాను. ఎన్నికలంటే ఎవరో ఒకరు గెలుస్తారు... కొందరు ఓడి పోతారు.. మరి కొందరు డిపాజిట్లు పోగొట్టుకుంటారు ఎవరు గెలిచినా, ఓడినా ప్రజాస్వామ్యం సమగ్రంగా ఉండాలని నా ఆకాంక్ష అని 82 సంవత్సరాల గోపాల్‌రెడ్డిగారు ఎంతో. ఉద్వేగంతో మాట్లాడుతుంటే కరతాళ ధ్వనులు మిన్నుముట్టాయి. 'న్యూయార్ నగరంలో ఓ నల్ల మనిషి మేయర్ అయ్యారంటే ఎంతో సంతోషించాను. ఆంధ్రా ఓ స్త్రీ ముఖ్యమంత్రిగా ఎప్పుడు వస్తుందో? అని చమత్కరించారు 'వాంబీటే కావ్‌కీ ఆద్మీ' అన్నాడు గోలిబ్ వయస్సు పెరిగిన కొద్దీ నా భావాలు కొత్తదార్ల వైపు వెళ్తున్నాయి. నెహ్రూ గారి ఆధునిక భావాల పట్లే మొగ్గుతుంది నా మనసు. నేను 20వ శతాబ్దపు మనిషిని. ఈ శతాబ్దంలో పుట్టినందుకు గర్విస్తున్నాను. దశ దళ పుండరీకమీ శతాబ్దం. 25 రాష్ట్రాలు వున్న ఈ దేశంలో ఐదు రాష్ట్రాలు మాత్రం నేను చూడలేదు ఫిబ్రవరి, మార్చి నెలల్లో వాటిని చూస్తాను అంటూ రమణయ్య రాజా దంపతులకు కృతజ్ఞతలు చెప్పి అమెరికాకు ఆహ్వానించిన డాక్టర్ రఘునాథ్, తెలుగు కళా సమితి అధ్యక్షుడు రామకృష్ణ, జ్యోతిరావు, కె.వి.రావు దంపతులకు శ్రీ గోపాల్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్ జయ ఈ సందర్భంగా రాజా దంపతులను అవార్డు గ్రహీతలను అభినందిస్తూ మాట్లాడారు. సభా ప్రారంభానికి ముందు మంజుభార్గవి అపూర్వ నృత్య ప్రదర్శన జరిగింది. డాక్టర్ వెంపటి చిన్న సత్యం, మంజుభార్గవిలను సత్కరించారు. శ్రీ ఎస్.పాండురంగ వందన సమర్పణతో సభ జయప్రదంగా ముగిసింది.

(ఉదయం దినపత్రిక నుండి
-పోటి బండ్ల విజయలక్ష్మి—)

డా. బెజవాడ గోపాల రెడ్డిగారు ఏప్రెల్-మే, 1990 నెలలలో అమెరికా పర్యటించవచ్చును. ఆయన పర్యటన వివరాలకై తెలుగు కళాసమితిని సంప్రదించండి. ... సం.

తెలుగు రచనా సమితి (...) చిన్న కథల పోటీలో రు.200 గెలుపొందిన రచన

# స్వార్థం స్పర్ధ సంస్కారం = మనిషి

— మద్దాళి నిర్మల



వేగంగా వెడుతు న్న బస్‌లో కూర్చుని వెనక్కి వెళ్ళే చిన్న చిన్న ఊళ్ళను, చెట్లను, పొలాలను ఎంతో ఆసక్తిగా చూస్తున్న నాకు చిన్నపిల్లనైపోయిన అనుభూతి కలుగు తోంది. ఈ పరిసరాలు కొత్త కావడంతో నాకు [illegible] పక్కన కూర్చుని బయటికి చూడాలని వున్నా, నా పిల్లలు స్రవంతి, మారుతి నేను ఇంకా చిన్నదాన్ని కాను అని చెప్పిన చెపుతూ కిటికీ ప్రక్కకి చేరారు.

వాళ్ళతో పోటీపడలేక కిటికీలో నుంచి కనిపించినంత మేర చూస్తూ కూర్చున్నాను. ముగ్గురు కూర్చునే సీటు అది. నేను అర టిక్కెట్టు మనిషిని. నా పక్కన కూర్చున్నది పిల్లలు కావడంతో బాగా విశ్రాంతిగా కూర్చోగలిగాము. మా పక్కన మేము కాస్త సర్దుకు కూర్చుంటే ఇంకో మనిషికి కూడా సరిపడేంత చోటు వున్నది. బయలుదేరిన చోటే ఎక్కాము కాబట్టి బస్సు ళ్ళంతా దాదాపు ఖాళీగానే వుంది.

నాకెందుకో బస్సు అలా ఖాళీగా వుంటే ఎంతో సంతోషం. క్రిక్కిరిసి జనం వున్నచోట వుండాలనిపించదు. బస్సయినా, సినిమా హాలు అయినా సగం పైన ఖాళీగా వుంటే బాగుండుననిపిస్తుంది. సినిమాకైతే అది పూరి నుండి వెళ్ళిపోయే ముందు వెళ్ళాలనివుంటుంది. బస్ మన ఇష్టం కాదు కదా. కానీ నా అదృష్టవశాత్తూ బస్ చాలా ఖాళీగా వుండడం నాకు చాలా సంతోషం కలిగించింది. ఫిబ్రవరి నెల అయినా ఇంకా ఎండలు ఎక్కువగా లేవు. పైగా పోతూవుంటే చల్లని గాలి. ప్రాణం హాయిగా వుంది. ఈ ప్రయాణం అనుకోకుండా చెయ్యవలసి వచ్చింది. నాకీ ప్రాంతాలకి రావడం ఇదే మొదటిసారి. నెల్లూరు నా అత్తవారి ఊరైనా నేనెప్పుడూ ఇటు వచ్చిన పాపాన పోలేదు. నేను పుట్టింది, పెరిగిందీ, ప్రస్తుతం వుంటున్నదీ హైదరాబాద్‌లోనే. శ్రీవారి ఉద్యోగం కూడా హైదరాబాద్‌లోనే కావడంతో నాకు ఇటు వచ్చే అవకాశం కలగలేదు. [illegible] [illegible] [illegible] ...ద్ది. దాని ఫలితమే [illegible] ప్రయాణం. ఆయన [illegible] [illegible] వెంటనే వెళ్ళిపోయినా, నేను, [illegible] వాళ్ళకి రాక తప్పలేదు. [illegible] వాతావరణంలో తిరిగే నాకూ కాస్త మార్పు కావాలనిపించి వెంటనే ఒప్పుకున్నాను.

ఇప్పుడు తిరుగు ప్రయాణంలో వున్నాను. సాయంత్రానికి నెల్లూరు చేరిపోతాము కాబట్టి అక్కడి నుంచి రేపో, ఎల్లుండో హైదరాబాద్ వెళ్ళొచ్చు. నా ఆలోచనలకి అంతరాయం కలిగిస్తూ బస్సు ఆగింది. కాస్త పెద్ద ఊరే. ఓ సినిమా హాలు కూడా వుంది. కిటికీలోంచి చుట్టుపక్కల వున్న బోర్డులు చూశాను. 'సంగం' అట. ఈ ఊళ్ళో జనం బాగా ఎక్కారు ఎక్కడా ఊపిరి ఆడేందుకు సందు లేకుండా. సీట్లన్నీ నిండిపోయి ఇంకా చాలా మంది నిలబడిపోయారు. నా సీటు మీద ఎవరి దృష్టి అయినా పడుతుందేమోనని భయంతో బాగా విశ్రాంతిగా పరుచుకుని మరీ కూర్చున్నాను. అదృష్టవశాత్తూ నన్ను ఎవరూ జరగమని అడగలేదు. ఇదే హైదరాబాద్ సిటీ బస్ అయితే "జర సర్దుకో!" అంటూ మనని పక్కకి తోసి మరీ కూర్చుంటారు.

నా ముందు సీట్లో ముగ్గురూ మగవాళ్ళే. అది ఆడవాళ్ళ సీటు. నా పక్కన నలుగురు ఆడవాళ్ళు నిలబడి వున్నారు. వాళ్ళు కాస్త నీట్‌గానే వున్నారు. కానీ బస్‌లో మూడు వంతుల జనం పల్లెటూరివాళ్ళు. నాకో ఆలోచన వచ్చింది. ఈ నీట్‌గా వున్నవాళ్ళలో ఎవరికైనా నా సీటులో చోటిస్తే ఇంకెవరి దృష్టీ ఇటు పడదు కదా! మళ్ళీ ఎటువంటి మురికివాళ్ళైనా వచ్చి కూర్చుంటే ఇబ్బంది అయిపోతుంది అని. అయినా ఆ ప్రయత్నం నేనేమీ చేయలేదు. కండక్టరు వచ్చి నా ముందరి సీట్లోని మగవాళ్ళని లేపి ఆ నలుగురు ఆడవాళ్ళని కూర్చోపెట్టాడు. అమ్మయ్య, తృప్తిగా నిట్టూర్చాను.

ఈసారి బస్ ఆగినప్పుడు ఇద్దరు మగవాళ్ళు, ఒక ఆడ మనిషి ఎక్కారు. కండక్టరు వాళ్ళని లోపలికి పొమ్మని కసురుతున్నాడు. ఎలాగో తోసుకుంటూ వాళ్ళు లోపలికి వచ్చారు. ఆ అమ్మాయికి పాపం ఏదో జబ్బులాగా వుంది. ఊరికే వణికిపోతోంది. వయస్సు ముప్పై లోపు వుంటుంది. మనిషి ఓ మాదిరిగా వున్నా, అక్కడక్కడ చిరిగిన చీర ఆమె పేదరికాన్ని ఎత్తిచూపుతోంది. అయ్యో! పాపం. ఎవరైనా ఆమెకు కాస్త చోటు ఇవ్వకూడదా. ఎలా వణికిపోతూందో. ఆ ముందరి సీట్లో అబ్బాయి లేచి ఆమెకు సీటు ఇవ్వచ్చు కదా. ప్రక్కన వున్నది ఇద్దరూ ఆడవాళ్ళే కాబట్టి సరిపోతుంది. అయినా అతను లేవలేదు. ఆ అమ్మాయి ఎలాగో జరిగి, జరిగి నా ముందరి సీటు పక్కన వచ్చి నిలబడింది. చూస్తూ, చూస్తూ ఆమెకు నా ప్రక్కన కూర్చోపెట్టుకోవలనిపించలేదు. అందుకే కిటికీలో నుంచి బయటికి చూస్తున్నట్టు ఆమెని గమనించనట్టు నటిస్తూ కూర్చున్నాను. అయినా ఓరకంట ఆమె వంక చూస్తూనే వున్నాను.

మెల్లిగా ఆలోచనలు ముసిరాయి. ఇంతకు ముందు వాళ్ళు, వీళ్ళు ఆమెకి సీటు ఇవ్వకూడదా అని ఆలోచించానే కానీ ఆ పని నేనెందుకు

# RELANGI BUSH AWARDS FETE

## Allu felicitated

HYDERABAD, Nov. 12. "That humour is best which culminates into and generates the mood of compassion," said Dr. C. Narayan Reddy, Vice-Chancellor of Telugu University.

At the inauguration of the fifth Relangi-Bush Awards held under the auspices of the Relangi Arts Academy at Rail Kalarang on Sunday evening, Dr. C. Narayan Reddy lauded the Relangi Academy for instituting the awards for comedy films.

Dr. Kidambi Raghunath, President of International Product and Technology Exchange of U.S.A. presided over the function.

Dr. K. Viswanath, film director who was the chief guest, presented the awards to the winners. Relangi Arts Academy honoured the famous comedian Allu Ramalingaiah to mark the completion of his forty years in film acting.

Mr. Vamsee Ramaraju invited the guests to the dais. Film actor, Ravi Kondala Rao conducted the programme. Mr. N. Chandrasekhar, chairman of Relangi-Bush awards presented the welcome address. Dr. K. Viswanath also presented mementoes to Mr. N. Chandrasekhar, (Bush TV), Mr. Dayal Chimnani, Mr. Garapati Prasad and others.

Other awards presented were: Award for film reference book: B. Viswanatha Reddy of 'Vijayachitra'. Best Comedy film: Koneru Ravindranath ('Choopulu Kalasina Subhavela'), best actor: Rajendra Prasad ('Donga Kollu'), best actress: Rajani ('Bhama Kalapam'), special prize: Naresh ('Kanakamahalakshmi record dancing troupe'), best supporting actor: Kota Srinivasa Rao ('Sahasam Seyara Dimbaka'), best supporting actress: Ramaprabha ('Vivaha Bhojanambu'), best character actress: Radhakumari ('Choopulu Kalasina Subhavela'), best comedian: Brahmanandam ('Vivaha Bhojanammu'), best director: Jandhyala ('Choopulu Kalasina ...'), director of sensational film: Relangi Narasimha Rao ('Bhama Kalapam'), best story writer: Adivishnu ('Bhama Kalapam'), best film journalist: Goteti Srirama Rao, Relangi memorial award: Peketi Sivarama, Ramanareddy memorial award: Nagesh, Rajababu memorial award: Rallapalli, Suthi Veerabhadara Rao award: Suthi Velu.



Rajani sports a smile and her trophy for best actress award for her movie "Bhama Kalapam"

The function started with a dance recital by Sarita Nangunuri and party, disciples of A. Sanjeevi Babu of Vempati Chinna Satyam Kuchipudi Art Academy of Hyderabad.

After the presentation of awards, Nagesh, Kota Srinivasa Rao, Ramaprabha, Brahmanandam and others presented humorous skits much to the delight of the vast gathering of spectators.

Mr. R.A. Narayana Rao, general secretary, Relangi Arts, proposed a vote of thanks.

— C.K.

శ్రీ రంగనాథ దేవాలయము, P.O. Box 120, POMONA, NY 10970, (914) 354-1687. శ్రీ వైష్ణవ సంప్రదాయానుసారముగా నిర్వహించబడుచున్న ఈ దేవాలయమునకు త్వరలోనే అంకురార్పణ జరుగవచ్చునని నిర్వాహకులు, మన సంఘ యావజ్జీవ సభ్యులు డా. కనుమిల్లి వెంకట్ తెలియజేస్తున్నారు. ఆయన పెక్కు స్థలములలో భాగవత సప్తాహం నిర్వహించడమే గాక, కళ్యాణోత్సవములు, యథాశక్తి పూజలు మా గృహములలో జీవకళ ఉట్టిపడుచున్న శ్రీ రంగనాథ, భూదేవి, అలమేలుమంగ, మహాలక్ష్మి విగ్రహములను ప్రతిష్ఠించి జరుపగలరు. వివరములకు పై టెలిఫోను నంబరులో శ్రీ వెంకట్ గారిని సంప్రదించండి. ప్రవేశులు కండి.

## వార్తలు

1. మన మాజీ అధ్యక్షులు, తె.క.స. ప్రారంభకులు డా. రామకృష్ణ, సావిత్రి జొన్నాడ దంపతులు, శుక్రవారం డిసెంబరు 22, 1989 మధ్యాహ్నం 11.18 గంటలకు విశాఖపట్టణములోని ప్రహ్లాద కళామండపములో తమ జ్యేష్ఠపుత్రుడు: చి. శివసుబ్రహ్మణ్యం వివాహం కుం.సౌ. రత్నకుమారి తో గావించుచున్నారు. నూతన వధూవరులకు తె.క.స. సకలైశ్వర్య సౌభాగ్యాలు కలగాలని కోరుతున్నది.

2. ప్రఖ్యాత గాయని కుం.సౌ. S.P. శైలజ (SP. Balasubrahmanyam చెల్లెలు) వివాహం సినీనటుడు చి. శుభలేఖ సుధాకర్ తో డిసెంబరు 21, 1989 ప్రొద్దున 11.28AMకు మద్రాసులోని రాఘవేంద్ర కళామండపమున (కోడంబాకం) జరుగుచున్నది. శుభలేఖ SP మాకార్యాలయమునకు పంపించారు. నూతన వధూవరులకు తె.క.స. శుభాకాంక్షలను తెలుపుతున్నది.

3. ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఎన్నికలలో కాంగ్రెసు పార్టీకి అత్యధిక మెజారిటీ లభించగా. డా: మర్రి చెన్నారెడ్డి గారు ముఖ్యమంత్రిగా పదవీ స్వీకరణ గావించారు.

4. మన తెలుగు కళాసమితి 1990-1991 కార్యవర్గపు ఎన్నికల ఫలితాలను వచ్చే సంచికలో ప్రకటించగలము.

5. రాజలక్ష్మి ఫౌండేషన్ తరఫున శ్రీ పి.వి. రమణయ్య రాజా, మహాలక్ష్మి దంపతులు బహూకరించిన తెలుగు టైప్‌రైటరు ఎంతో ఉపయోగపడుతున్నది. వచ్చేవేల నుండి దాన్ని ఉపయోగిస్తాము. రాజాగారి దాతృత్వానికి తె.క.స తరఫున కృతజ్ఞతలు — కి.ర.

వెయ్యలేకపోయాను? ఆమె వేషం, స్థితి మాస్తూ మాస్తూ నాలోని అహం ఆ పని వెయ్యనివ్వలేదు. బస్సులో అందరూ ఆమె వంక జాలిగా మాస్తున్నారే తప్ప ఎవరూ ఆమెకి సీటు మాపించలేదు, చివరికి కండక్టరు కూడా. అసలు టిక్కెట్టు డబ్బులైనా వున్నాయో, లేదో. ఇలాంటివాళ్ళు బస్సెందుకు ఎక్కుతారో. ఆమె వంటరిగానే ప్రయాణం చేస్తున్నట్టుంది.

మాస్తుండగానే ఆమె నా పక్కన వచ్చి నిలబడింది. మనిషి బాగా వణికి పోతోంది. చీర చిరుగులు పట్టినా శుభ్రంగానే వుంది. నేను వూహించినట్టు ఆమె మురికిగా లేదు. అయినా పేదరికం ఆమె తప్పు కాదు కదా! ఇక నాలోని సంస్కారం స్వార్థాన్ని తరిమేసింది. నాలోని అహాన్ని, ఇంకా నాలో మిగిలి వున్న సంస్కారం జయించి ఆమె అడగకపోయినా ఆమెకు నా చేత చోటు ఇప్పించింది. నేను ఆమెను పిలిచి మరీ కూర్చోమని చెప్పి కాస్త పక్కకి కూడా జరిగాను. ఆమె కళ్ళలో అప్పుడు మెరిసిన కృతజ్ఞతా భావాన్ని వర్ణించడానికి నా మాటలు చాలవేమో! అప్పుడు అన్పించింది ఈ పని ఇంకా ముందే చేసి వుండవలసిందని. కండక్టరు దగ్గరికి రాగానే తాను వెళ్ళవలసిన వూరు పేరు చెప్పి పది రూపాయిల నోటు ఇచ్చింది వణికే చేత్తోనే. నిజంగా సిగ్గుపడ్డాను ఆమెను తప్పుగా అంచనా వేసినందుకు. ఇప్పుడు బస్‌లో అందరూ ఆమెని జాలిగా మాడడం మానేసి నా వేపు జాలిగా మాస్తున్నారు. ఆమె వంటి స్త్రీ నా వంటి నాగరికురాలి ప్రక్కన కూర్చున్నందుకు. అసలు ఎవరిది నాగరికత? నేనూ అందరి వంక సూటిగా మాశాను. వాళ్ళ కళ్ళలోని జాలికి నా తల వంగిపోలేదు: వాళ్ళు చెయ్యలేని పని నేను చేసి ఇంకా మనిషిగా మిగలగలిగినందుకు కాస్త గర్వంగా వాళ్ళ వంక మాశాను ఒక విధమైన తృప్తితో.

స్వార్థం + సంస్కారం =

తెలుగు వారి కోసం ప్రత్యేకంగా

# TASNEEM, M.D.

**PEDIATRICS**

Infants, Children And Adolescents

OFFICE HOURS BY APPOINTMENT

136-30 SANFORD AVE., SUITE. B
FLUSHING, NY 11355

(718) 358-3100

---

CORALS, PEARLS , JADE , CRYSTALS
TURQUOISE AND COSTUME JEWELRY
AT DISCOUNT PRICES

## NEETHA CORALS
I M P O R T E R

CALL : NEETA ACHARYA
TEL 718-779-2947
34-36 , 70 TH STREET
JACKSON HEIGHTS, NY 11372

* 4 BLOCKS FROM SAM & RAJ *
* 2 MILES FROM HINDU TEMPLE VIA NORTHERN BLVD *
* OPEN 7 DAYS BY APPOINTMENT
* MAIL ORDERS WELCOMED

---

## BOJEDLA & COMPANY
PUBLIC ACCOUNTANT

Corporate Taxes
Partnership Taxes
Individual Taxes
Investment Analysis

AND

Tax Planning

CALL FOR AN APPOINTMENT

(914) 963-5280 (Between 9 AM - 3 PM)

(914) 968-9482 (Between 7 PM - 12 AM)

"SERVICE OFFERED AT OUR BEST"

---

RK VIDEO DUB
PAL • NTSC • SECAM

**PROFESSIONAL QUALITY CONVERSION OF VIDEO CASSETTE THROUGH:**

## DIGITAL SYSTEM

**PAL to NTSC, NTSC to PAL, SECAM to NTSC, VHS, BETA, U-MATIC (3/4")**

**ASK FOR BELANI**

## R.K. VIDEO DUB, INC.

60-15 ROOSEVELT AVE., WOODSIDE, N.Y. 11377
**(718) 639-2881 • (1-800) 851-8514**

We have made it more convenient for you now. Just drop off your tape at SAM & RAJ in Jackson Heights. We will collect it, convert it and leave it at SAM & RAJ for you to pick up.



DIGITAL COMPUTERIZED MACHINE

**ASK FOR LILU SAM AND RAJ (718) 803-1013**

**WE DO VIDEO COVERAGE OF WEDDINGS**
**$35 — 1/2 Hour (min. 3 Hrs.)**

***SPECIAL OFFER***

## GET $5 OFF

**Regular Price of $39.95 per tape up to 3 hours WITH THIS COUPON**

(Limit 1 coupon per conversion. Offer expires 7/31/88.)

**EXTRA COPY $15 ONLY**

In this forum, every month Telugu Jyothi publishes 20 interesting questions on a particular subject and provides answers elsewhere. This month, the subject is about NATIONS OF THE WORLD.

1. How many independent nations are there in the world now ?
2. Name the world's smallest independent nation/state and its population'
3. Which nation has the world's highest population at present ?
4. Name the countries whose names start and end with the same letter in English language. There are nine !
5. Name 3 countries whose names commence with 'Z' in English.
6. In which country, the soverignity of the King or Queen is lost, if the King or Queen does not have child ?
7. Which country has a Navy, yet it does not have seacoast ?
8. Which country has the longest coastline ?
9. Which country has changed "hands" many times, till it got independanc
10. Is there an "International Anthem" ?
11. How far or close USA and USSR are, in terms of time and distance ?
12. Which country in the world has the highest diversity of religions, customs, languages and costumes ?
13. Which is the only country whose name starts with 'O' in English ?
14. Which country has the highest number of republics and nationalities ?
15. Which two countries have shrunk considerably after becoming indepene-ent state/country due to war losses ?
16. Name three smallest independent countries.
17. Apart from USSR, which country is the biggest in surface area ?
18. Name some independent countries which are not members of U.N. ?
19. Amongst the African countries, which is the biggest ?
20. Which country has the highest number of languages with or without script ?

Answers on page no...... 37

*WE ARE PLEASED TO ANNOUNCE THAT.....*

**MRS. AMBA RAO**

An accomplished Veena Artist started giving Classes in New Jersey on Saturday and Sunday.

*For Information Please Call:*

**718-463-5472 (NY)**

**201-464-4159 (NJ)**



Mrs. Amba Rao has been teaching Veena for the last 10 years in New York City. She has given numerous performances in the tri-state area. She is an active social worker in our community.

# నాటకం (ఏకాంకిక) రచన: మరువాడ రాజేశ్వరరావు, Summerdale, NJ

కవి, చేతిలో నాటకం కాగితాలతో ప్రవేశిస్తాడు. ప్రేక్షకుల వైపు తిరిగి

కవి: సభాసదులకు నమస్కారం. ఈరోజు ప్రదర్శించబోయే నాటకం చాలా గొప్ప నాటకం. ఇది స్వయంగా నేను రచించిన నాటకం. ఇందులో ఉదాత్తమైన పాత్రలు, మనస్సు నాకట్టుకునే సన్నివేశాలు, బరువైన సంభాషణలు, రసవత్తరమైన నాటకీయత మూర్తీభవించి ఉంటాయి. నాటకం పేరు "అమెరికాలో ఆదర్శ కుటుంబం" తెర లేవగానే....

(తెర లేవదు)

తెర లేవగానే ....

(తెర లేవదు)

(కొంచెం విసుగ్గా) తెర లేవగానే .......

(తెర లేస్తుంది)

(సంతోషంగా) తెర లేవగానే, ఒక సోఫా, టేబిలు, టేబిలు మీద అలారం టైంపీసు, గదిలో ఒక కలర్ టీవీ, ఖరీదైన కర్టెన్లూ, ఒక సంపన్నుల యింటిలో డ్రాయింగ్ రూము చూస్తారు. అంటే, అవన్నీ మీకు యిప్పుడు స్టేజి మీద మీకు కనిపించకపోవచ్చు. ఉన్నట్టు ఊహించుకోవాలని మనవి.

(ఇంతలో స్టేజి మీదికి ఒక పన్నెండేళ్ళ కుర్రాడు ప్రవేశిస్తాడు. కవి అనాలోచితంగా కుర్రాడి వైపు చూసి, సాదరంగా నవ్వుతాడు.)

ఈ నాటకం ప్రారంభంలో.......

(కుర్రాడు అలారం పీసు పట్టుకుని వెళ్ళిపోతూ ఉంటే కవి చూసి, ఉలిక్కిపడి, గాభరాగా)

ఏయ్, ఎవర్నువ్వు ?

కుర్రాడు: నేను దొంగని.

కవి: ఏంవిటో? నేను గవర్నర్ని, pleased to meet you అన్నట్టు, "నేను దొంగని" అని ధీమాగా చెప్తున్నావ్?

కు: ఇంతకీ నువ్వెవరు?

క: నేను కవిని. ఈ నాటకం నేనే రాసేను. అయినా అసలు నా నాటకంలో నీ పాత్ర లేదే? ఎలాగొచ్చావ్?

కు: నువ్వు రాయకపోతే, నేను ఉండకుండా పోతానా?

కవి: (ప్రేక్షకుల వైపు తిరిగి) అయ్యో, ఈ పాత్రని నేనసలు సృష్టించలేదండీ. పేదవాళ్ళ పాత్రల్నీ, దొంగల పాత్రల్నీ నేనసలు సృష్టించలేను. బాబూ, దొంగా! నువ్వెళిపో, నీ పాత్రకి నా నాటకంలో చోటు లేదు. (కుర్రాడు అలారంపీసు పట్టుకుని వెళ్ళిపోతూ ఉంటాడు.)

కవి: ఏయ్, ఆగాగు. ఆ వాచక్కడ పెట్టు!

కు: పెట్టను. ఇది నేను దొంగిలించేను. ఇది నాది.

క: ఏంవిటో? దొంగిలించేవ్ కనక నీదా? పోలీసుల్ని పిలుస్తాను. జాగ్రత్త.

కు: పిలు. వాళ్ళొచ్చేలోగా నేను పారిపోతాను.

క: ఏయ్. ఆగాగు. ఆ టైంపీసు ఈ నాటకానికి చాలా అవసరం.

కు: నాకూ అవసరమే. అమ్మితే రెండు డాలర్లు వస్తాయి.

క: (ప్రేక్షకుల వైపు తిరిగి) ఇదెక్కడి గొడవొచ్చి పడిందండీ. పోలీసులొచ్చేలోగా వాడు పారిపోతాడు. మన నాటకానికి యీ టైంపీసు చాలా అవసరం.... (కుర్రాడి వైపు తిరిగి).. సరే.. ఆ రెండు డాలర్లు నేనిస్తానుగానీ, అదక్కడ పెట్టు

కు: రెండు కాదు, మూడు డాలర్లియ్యి.

క: అమ్మితే నీకొచ్చేది రెండు డాలర్లే కదా?

కు: అమ్మకపోతే నువ్వు మూడిస్తావు కదా?

క: ఆఁ? అలాగ నేనన్నానా?

కు: కాదు. నేనంటున్నాను.

క: అయ్యయ్యో! ఇదెక్కడి గొడవరా బాబూ. ఇదుగో మూడు డాలర్లు పట్టుకుపో... (ఇస్తాడు)

కు: వస్తాను.

క: ఏంవిటో? మళ్ళీ వస్తావా?

కు: ఆఁ!

క: రాకు, మళ్ళీ రాకు.

కు: అయితే, మరో మూడు డాలర్లియ్యి

క: ఆఁయ్!

(కుర్రాడు నవ్వుతూ పారిపోతాడు.)

క: అమ్మయ్య! (ప్రేక్షకుల వైపు తిరిగి) క్షమించాలి. నిజంగా నేనా పాత్రని సృష్టించలేదు. ఈ నాటకంలోకి ఎలాగొచ్చిందో... I mean, ఎలాగొచ్చాడో నాకు అంతుపట్టకుండా వుంది...

సరే, నాటకం మొదలౌతూనే, మన కథానాయకుడు ప్రవేశిస్తాడు.

(రామారావు స్టేజి మీదికి ప్రవేశించి Freeze అవుతాడు)

ఈ నాటకం కథానాయకుడిది చాలా ఉదాత్తమైన పాత్ర. సౌమ్యంగా మాట్లాడుతాడు.. ఇంట్లోకి వస్తూనే, ప్రేమగా....

(రామారావు కదిలి)

రా: సీతా, సీతా (అని చీకాకుగా, గట్టిగా అరుస్తాడు.)

క: అహాఁ హాఁ. అలా కాదు. 'సీతా, సీతా' అని ప్రేమగా అనాలి.

రా: సీతా, సీతా (కోపంగా అరుస్తాడు)

క: (ప్రేక్షకుల వైపు తిరిగి) అయ్యయ్యో, నేనిలా రాయలేదండీ (రామారావు వైపు తిరిగి) బాబూ, ప్రేమగా పిలవాలి, 'సీతా, సీతా!'

రా: మధ్య నువ్వెవరివయ్యా. నా పెళ్ళాన్ని నేనెలా పిలుచుకుంటే నీకేం?

క: అమ్మమ్మమ్మ! అలాగనకూడదు. నేను, ఈ నాటకం రచయితని. మీ పాత్రని నేనే సృష్టించేను.

రా: గొప్ప పని చేశావ్. ఎందుకు సృష్టించేవ్? నా బాధలు నువ్వు పడతావా?

క: (ప్రేక్షకుల వైపు తిరిగి) రామ రామ! ఈ డైలాగులు నేను రాయనే లేదండీ. ఈ పాత్రని చాలా సౌమ్యంగానూ, ఉదాత్తంగానూ సృష్టించేనండీ... పాపం! ఆఫీసులో బాగా అలిసిపోయాడేమో.. సరే.... మన హీరోగారు 'సీతా' అని పిలవగానే, Background లోనుంచి ఆయన సతీమణి ఎంతో తీయని కంఠంతో....

(Background లోంచి)

సీ: అలాగ గావుకేకలు పెడతారేం

రా: మరింత సేపట్నుంచి అరుస్తూంటే పలకవేం?

సీ: నాకు తీరికైనప్పుడు పలుకుతాను. ఏం? ఇంతకీ ఏం కావాలి?

రా: కాఫీ.

సీ: (స్టేజి మీదకు ప్రవేశించి) మీకు కాఫీ యివ్వను.

రా: What?

సీ: కాఫీ యివ్వనంతే.

రా: I don't believe this!

సీ: You better believe it. మీ Orders obey చేసే వాళ్ళెవరూ లేరిక్కడ.

క: అమ్మా, సీతమ్మా, అలాగ భర్తని ఎదిరించకూడదమ్మా. భర్తని ఒక ప్రాణస్నేహితుడిలాగ ప్రేమించే పాత్రగా మిమ్మల్ని సృష్టించేను

సీ: (కవి వైపు తిరిగి) నువ్విలా సృష్టిస్తే అలాగ నేను పడి ఉంటాననుకున్నావా? ఆ దేవుడికే దిక్కు లేదు.

రా: I am not ordering, I am asking...

సీ: Sure, you can ask. I am saying no.

(రామారావు కోపంగా ఏదో అనబోతూ ఉండగా, స్టేజి మీదకు

అప్పారావు ప్రవేశం... వెంటనే రామారావు, సీత మొహాల మీద
కు నవ్వు తెచ్చుకుంటారు.
క॥ ఏయ్! ఎవర్నువ్వు?
(రామారావు, సీత Freeze)
అ: నేను అప్పారావుని.
క॥ సారీ, నీ పాత్రని నేను సృష్టించలేదు.
అ: నువ్వు నన్ను సృష్టించకపోయినా, ఆయన్ని సృష్టించేవు కదయ్యా!
మరి ఆయనకి ఇరుగూ, పొరుగూ, స్నేహితుడూ, శత్రువు
లూ ఉంటారు కదా! నీకు తట్టకపోయినా నేను పుట్టకపోతానా?
వెర్రిబాగులోడా!
(రామారావు వేపు చూసి)
హలో! ఇప్పుడే వచ్చారా?
(రామారావు, సీత కదుల్తారు)
రా: ఆఁ ఫైవ్ మినిట్స్ అయింది.
సీ: రండి. రమ రాలేదేం? కాఫీ తాగుతారా?
అ: అబ్బే, వద్దండీ
రా: పరవాలేదు, తాగండి.
అ: సరే,
సీ: (రామారావు వేపు తిరిగి) మీరెలాగూ తాగరు కదా! (అని వం
టింటి వేపు వెళుతుంది.
క: అయ్యయ్యో! మొగుడికి కాఫీ ఇవ్వనంటావేమిటమ్మా??
సీ: నీ రాత అలాగుంది. (అని నవ్వుకుంటూ వెళ్ళిపోతుంది).
క॥ (నుదుటి మీద రాసుకుంటూ) రాతా? లేక (కాగితం వేపు
చూసి), రాతా? (అనుకుంటాడు స్వగతంగా)
రా: ఊఁ, ఏఁవిటి విశేషాలు? నిన్న గేమ్ చూశారా?
అ: నిన్నేవిటి? శనివారం నాడు కదూ?
రా: అదేంటి? సెల్టిక్స్ గేము నిన్ననే కద!
అ: ఓ, అదా, నేను హాకీ చూడనండీ
రా: హాకీ కాదండీ!
అ: నేను హాకీ చూడనండీ. రెజ్లింగు చూస్తాను. ప్రతి శనివారం
ఆడవస్తాదుల రెజ్లింగ్. చాలా ఎక్సైటింగ్‌గా వుంటుంది.
రా: Oh! My God!
(సీత కాఫీ తీసుకొచ్చి అప్పారావు కొక్కడికే ఇస్తుంది...
అ: (కాఫీ పుచ్చుకుని చప్పరిస్తూ) నా కారు పాడైపోయింది సార్.
రా: అయ్యో! ఏమైంది??
అ: చెప్పేను కదండీ, పాడైపోయిందని.
రా: అదే? ఏమిటి పాడైపోయింది అని?
అ: దాని గుండెకాయ ఆగిపోయిందనుకుంటాను.
రా: (నవ్వుతూ) ఏం, దాని గుండె కొట్టుకోవడం లేదా?
అ: అస్సలు కొట్టుకోవడం లేదు.
రా: ఎలా తెలిసిందండీ మీకు?
అ: 'కీ' తిప్పితే ఉలుకూ, పలుకూ లేదు.
రా: బేటరీ చచ్చిపోయిందేమో! (ట్రిపుల్ 'ఏ' వాళ్ళని పిలవ
కపోయేరా?
అ: పిలిచేను. మెంబర్లైతేనే వాళ్ళు వస్తారుట.
సీ: మీకు ఏ ఆటో క్లబ్బులోనూ మెంబర్షిప్ లేదా?
అ: ఆఁ లేదు. ఏం క్లబ్బులండీ! ఒక ఆటా లేదూ, పాటా
లేదూ. నేను చేరన చేసాను.
రా: అవి క్లబ్బులు కాదండీ. అసోసియేషన్స్.
అ: అమ్మో! అసలు చేరను
రా: అదేం?
అ: రాజకీయాల జోలికి పోనండీ!

రా: ఆటోమొబైల్ అసోసియేషన్స్‌లో రాజకీయాలేవిటండీ?
అ: అమ్మమ్మో! మీకు తెలీదండీ. ట్రిపుల్ 'ఏ' కదండీ. ఇండియాలో
ట్రిపుల్ 'ఏ' లు చాలా చూసేనండీ! అంటే "అనామకుల, అర్భకుల
అసోసియేషన్లు." మాకు రాజకీయాలు లేవంటూనే, ఏవో రాజ
కీయ వాదాలు లేవదీస్తారండీ! అలాగే మా ఫ్రెండొకడు
ఒక అసోసియేషన్లో చేరి, ఎమర్జెన్సీ రోజుల్లో ఒకరోజు
రోడ్డు మీద నుంచొని, ఉన్నట్టుండి చెయ్యెత్తి "జిందాబాద్"
అన్నాడట. అంతేనండి. ఆ చేతికి బేడీలు వేసి వాణ్ని
తీసుకుపోయారండీ. ఇప్పటివరకూ మళ్ళీ కనపళ్ళేదండీ
అతను! అందుకే నాకు ఈ అసోసియేషనంటే హడలు.
ఇంతకీ నేనొచ్చిందెందుకంటే, మీ కారు కొంచెం ఇస్తా
రేమోనని....
క॥ ఇచ్చుకోండి బాబూ! పిలవని పేరంటంలాగా నాటకంలో
కొచ్చెయ్యడమే కాక, కారు కూడా కావాల్ట.
రా: ఎందుకూ. మా కారుకి జంప్ ఇస్తాను పదండి.
సీ: కారు, అమ్మాయి తీసుకెళ్ళింది.
రా: ఎక్కడికెళ్ళింది?
సీ: ఏదో పోటీ వుందట!
రా: పోటీయా?
సీ: ఆఁ. ఎవరు ఎన్ని రెడ్ లైట్స్ బీట్ చెయ్యగలరో
పోటీ వేసుకున్నారుట వాళ్ళ ఫ్రెండ్సంతా.
రా: (గట్టిగా అరుస్తాడు) ఏమిటీ? నువ్వు వెళ్ళనిచ్చావా?
సీ: ఏదో పిల్లలు ఆడుకుంటారు. పోనీయండీ.
రా: (రచయిత వేపు తిరిగి, కోపంగా) ఇదంతా నీవల్లనే.
క॥ మీకిద్దరికీ రత్నాల్లాంటి పిల్లలున్నట్టు రాసేనండీ,
కావాలంటే ఇదిగో....
రా: ఊఁ ఏడిచేవ్.
క॥ అయ్యో, రామచంద్రా? నా పాత్రలే నన్నిలాగా తీసి
పారేస్తూ వుంటే....
రా: (సీత వేపు తిరిగి) ఇంతకీ రఘు ఏడీ?
సీ: పోకిరీ పనులు చెయ్యడానికి వెళ్ళేడు.
రా: ఎక్కడికి?!!! (విస్తుపోతూ)
సీ: పోకిరీ పనులు చెయ్యడానికి అని చెప్పేను కదండీ.
ఊసుపోవడం లేదట. వాడి ఫ్రెండ్ మైకేల్ దగ్గర
పోకిరీపనులేవైనా నేర్చుకుందామని వెళ్ళేడు.
రా: ఓ గాడ్, ఇదంతా కలా, నిజమా?
(గిల్లుకుంటాడు. కళ్ళు ఒకసారి రుద్దుకుంటాడు.
ఒక మొట్టికాయ మొట్టుకుంటాడు.)
(రచయిత అప్పారావు వేపు తిరిగి "ఇలా రా" అంటాడు
రామారావు, సీత Freeze)
అ: ఏంటయ్యా, ఎందుకు పిలిచేవు?
క॥ నువ్వొచ్చిన పని అయిపోయింది కదా. ఇక నువ్వెళ్ళు. నా
నాటకానికి అడ్డు తగలకు.
అ: నేను వెళ్ళనయ్యా! ఏమిటి నీ గొప్ప? నేను వెళ్ళనంతే!!
క॥ నా నాటకం. నా ఇష్టం. వెళ్తావా? లేదా?
అ: వెళ్ళకపోతే ఏం చేస్తావేం. (రచయితను తంతానన్నట్టు
ముందుకొస్తాడు.
క॥ (కొంచెం వెనక్కి తగ్గి) ఏం చేస్తానా. నీ ఉద్యోగం పీకేస్తా
ముందు.
(గబగబా కాగితం మీద రాసేస్తూ వుంటాడు)
(రామారావు, సీత కదుల్తారు.)
అ: నా ఉద్యోగం ఊడిపోయింది సార్.

అయ్యో! ఉద్యోగం ఊడిపోయిందని అంత చల్లగా చెప్తారేంటండీ!
అ: ఆc. పరవాలేదు. అనెంప్లాయ్‌మెంటూ వస్తుందికదా! నాలుగు నెల్లు పోయాక మరో ఉద్యోగం చూసుకోవచ్చు.
: అసలు మీ వుద్యోగం ఎందుకు పోయిందండీ?
: అదంతా ఒక పెద్దకథలెండి. అసలే నాపేరు అప్పారావు కదండీ. అప్పులు చెయ్యడమంటే నాకు చాలా సరదా. గొప్ప, పేదా తేడాలేకుండా అందరిదగ్గరా అప్పులు చేసే వాడిని. అంతెందుకండీ. ఒకసారి మా యింటికి ముష్టి వాడొచ్చేడండి. వాడికి ముష్టివెయ్యలేదు సరికదా, పది నిముషాలు వాడితో మాట్లాడి, వాడి దగ్గరనుండి రూపాయి పావలా అప్పు తీసుకున్నానండీ.
అంతటి అప్పు ప్రతిష్ఠ వెంటపెట్టుకుని అమెరికా వొచ్చేనాండి! ఇక్కడ కూడా అప్పుచెయ్యడం మొదలెట్టేనండి. మా సెక్రటరీ దగ్గరా, కొలీగ్స్ దగ్గరా, నర్స్ దగ్గర, మా బాస్ దగ్గరా అందరి దగ్గరా అప్పులు చేశానండీ... ఆ అప్పు తీర్చలేదన్న కుళ్ళు మనసులో పెట్టుకుని, ఏదో మిష పెట్టి నన్ను ఉద్యోగం లోంచి తీసేసేడండీ.
' అయ్యో, అప్పారావు గారూ, అప్పారావు గారూ ఓ క్షణమాగు.
: ఏమిటయ్యా?
: తమరు సాక్షాత్తూ ఆ ముళ్ళపూడి వెంకటరమణగారి సృష్టేనని పిస్తోంది. నా అదృష్టం కొద్దీ నా నాటకంలోకొచ్చేసేరు. నాదగ్గర ఐదు డాలర్లు అప్పుతీసుకుని నన్ను తరింపజెయ్యండీ.
: ఛఛ! మరీ అంత దిగజారిపోయేననుకున్నావటయ్యా? మరీ నీదగ్గరా అప్పు?
క: అదేంటి సార్, ముష్టి వాడి దగ్గర అప్పుతీసుకున్నానన్నారు.
అ: వాడైతే రోజుకి పదో పాతికో సంపాయిస్తాడు. మీ రచయితలు, రచనల్లో ఏమి సంపాయిస్తారయ్యా? నో! నో!
క: హరి దేవుడా! ముష్టివాడి కన్నా కిందిమెట్టు నాది!!
(చేతిలో అట్లకాడ విదిలిస్తూ రమ స్టేజిమీదకు ప్రవేశించేసరికి, మిగతా characters అలెర్ట్ అవుతారు. రమ అట్లకాడని రచయిత వేపు Point చేస్తూ విసవిసా అతని దగ్గరకు నడుస్తుంది.
ర: ఏవయ్యా, చేతిలో కలం, కాగితం వున్నాయికదా అని మా ఆయన వుద్యోగం ఊడగొడ్తావా? ఆయన మీద కోపం వచ్చి, ఆయన ఉద్యోగం ఊడకొడితే, ఆయన పెళ్ళాం, పిల్లలూ ఏంకావాలి? ఆ సంగతి ఆలోచించేవా?
క: శాంతించు తల్లీ! ఇంతకీ తమరెవరు?
ర: నేను అప్పారావుగారి భార్యను. ఉన్నపాటున గనుక ఆయన ఉద్యోగం ఊడకొడితే నా గతేంకాను, చెప్పు. చెప్పవయ్యా, నేను నీకేమపకారం చేశాను?
క: శాంతించండి. పొరపాటైపోయింది. మీ ఆయన ఉద్యోగం ఊడిపోలేదని రాస్తాను కద. నన్ను నమ్మండి మీరు వెళ్ళండి. నేను చెప్తున్నానుకదా. హామీ యిస్తున్నాను. ఇంక మీరు......
ర: (కోపంగా అట్లకాడ మరోసారి ఝుళిపించి, వెనక్కు తిరుగుతుంది.)
క: మీరేం, కంగారు పడకండి. మీ ఆయనకు పోయిన వుద్యోగం మళ్ళీ దొరికేటట్టు ... ఇదిగో రాసేస్తున్నాను. ... అన్నట్టు వీళ్ళందరికీ ఏమైంది? ఎవ్వరూ కదట్లేదు.

ర: అది నా పాతివ్రత్యమహిమనుకుంటాను. (అంటూ అట్లకాడ వేపు ఒక్కసారి చూసుకుంటుంది.
క: అయ్యయ్యో! మీకు చేతులెత్తి దండం పెడతాను. వాళ్ళని మళ్ళీ సజీవం చెయ్యి తల్లీ. అటువంటి అప్పుల అప్పారావుకి నీవంటి మహా పతివ్రత భార్య కావచ్చునని, ఇంతటి మహా రచయితని, నేనూ వూహించలేకపోయేను. ఇదిగో, లెంపలు వేసుకుంటున్నాను.
ర: ఊc (అంటూ అట్లకాడ మరోసారి విదిలించేసరికి, స్టేజి మీది మిగతా characters కదుల్తాయి.)
(రమ స్టేజి మీంచి Exit అయి, కొడుకుతో కలిసి వెంటనే Enter అవుతుంది.)
ర: నమస్కారమండీ, బాగున్నారా?
పి: బాగానే వున్నాం. How about you?
ర: బాగానే ఉన్నాం. (అప్పారావు వేపు తిరిగి) మీకో శుభవార్త.
అ: ఏంటది, అప్పిస్తావా?
ర: నా దగ్గర కూడా అప్పుతీసుకుంటారా?
(అందరూ నవ్వుతారు)
కొ: అదికాదు నాన్నా. వాళ్ళ స్టైలే తేడా.. వాడొక మంచి Toy కొన్నాడు నాన్నా. సేల్‌లో వుందిట. హండ్రెడ్ డాలర్సే.
ర: నువ్వుండరా....
కొ: నువ్వుండమ్మా...
అ: నువ్వు నోరు మూసుకోరా...
ర: మీరుండండీ ..
కొ: నువ్వుండమ్మా...
పి: అందరూ ఉన్నారు ఎవ్వరూ ఎక్కడికీ పోలేదు.
(అందరూ నవ్వుతారు)
అ: ఆc ఏదో గుడ్ న్యూసన్నావు.
ర: మీ బాస్ ఫోన్ చేసి మీ ఉద్యోగం తీసేలేదని చెప్పమన్నాడు.
అ: ఆశ్చర్యంగా వుందే!
ర: ఆఫీసులో మీకు అప్పులిచ్చిన వాళ్ళంతా చేరి, "అతని ఉద్యోగం తీసేస్తే మా అప్పులెవరు తీరుస్తారు? అతన్ని తిరిగి ఉద్యోగంలోకి తీసుకోకపోతే నిన్ను యింటికి వెళ్ళనివ్వం" అని మీ బాస్ చుట్టూ చేరి మొండిపట్టు పట్టుకూర్చున్నారుట. మీరిప్పుడు ఆఫీసుకు ఫోను చేసి రేపు యథాప్రకారంగా ఆఫీసుకొస్తానని హామీయిస్తేగాని మీ బాస్‌కు విముక్తి లేదుట.
(అందరూ అప్పారావుకి కంగ్రాచ్యులేషన్స్ చెప్తారు.)
కొ: తినడానికేమైనా వుందా?
ర: ఇంట్లో ఏం పెట్టినా తినడా! ఇంకోళ్ళింటికి వెళ్తే మాత్రం, వీడికి అర్జెంటుగా ఆకలేస్తుంది.
కొ: నిజంగానే ఆకలేస్తుందమ్మా.
పి: ఉండు. Cookies తీసుకొస్తాను.
ర: వద్దండీ, అరగంటలో భోంచేస్తాడు. పదండీ, మీ బాస్‌కి ఫోను చెయ్యాలి.
(అప్పారావు ఫ్యామిలీ Bye చెప్తూ exit)
కొ: (Backgroundలో) బాగా ఆకలేస్తోందమ్మా. Cookies తిని వెళ్దాం. పోనీ Icecream కొంటావా?
పి: భలే వాళ్ళే మొత్తానికి.
క: (తలపట్టుకుని) ఇదేం ఖర్మరా బాబూ. ఏ ముహూర్తంలో

ఈ నాటకం ప్రారంభించేనా కానీ, నేను సృష్టించిన పాత్రలు నేను ఆడించినట్లు ఆడక, నా డైలాగులు పలకవు. నేను సృష్టించని పాత్రలు నాటకంలోకొచ్చేస్తున్నాయి. చిన్న నాటకాన్ని సృష్టించిన నాకే ఇన్ని చిక్కులవుతే, ఈ ప్రపంచాన్ని సృష్టించి ఈ జగన్నాటకం ఆడిస్తున్న ఆ పరమాత్ముడికి ఎన్ని ఇబ్బందులో కదా!

శ్రీ గణపతేయనమః అని రాసుకుని అతడి దయవల్లనే ఈ నాటకం మొదలుపెట్టేను. మరి ఇన్ని విఘ్నాలెందుకొస్తున్నాయో తెలియడం లేదు. (పేజీ తిప్పి మొదటి పేజీ మీద వేలు చూపిస్తూ) ఇదిగో స్పష్టంగా రాసేను. శ్రీ..... ఓ... సి. గణాచారి వెధవ అని రాసేనా! శ్రీగణపతేయనమః అనడానికి బదులు గణాచారి వెధవ అని రాసేను. గణాచారి గాడెందుకు జ్ఞాపకం వచ్చాడు చెప్మా. చిన్నప్పుడు మా వూళ్ళో అడిగిన వాడికీ, అడగని వాడికీ అప్పులిచ్చి వడ్డీలతో సహా పీడిస్తుండేవాడు.

సరే. మొదలుపెట్టిన నాటకం ముగించాలి కదా.
ఏదీ కానివ్వండి... బాబూ.....
(గీత ప్రవేశం)

గీ: హాయ్ అమ్మా, హాయ్ నాన్నా. నాకు టిక్కెట్టొచ్చింది.
రా: టిక్కెట్టా? ఏం టిక్కెట్టు.
గీ: ట్రాఫిక్ టిక్కెట్టు
రా: వాట్! ఏం చేశావ్?
గీ: ఎర్ర దీపం లోంచి దూసుకుపోయేను.
రా: ఎర్రదీపం లోంచి దూసుకుపోవటమేమిటమ్మా!
గీ: I jumped the Red light, ok?
రా: రెడ్ లైట్ జంప్ చేయడం నేరమా? వై డిడ్ యూ డూ దట్?
గీ: Eighty Miles speed లో డ్రైవ్ చేస్తున్నప్పుడు రెడ్‌లైట్ దగ్గరెవ్వరాగుతారు?
రా: స్పీడింగ్ టిక్కెట్ కూడా ఇచ్చేరా?
గీ: అది కూడా ఇచ్చేడు. ఇంకా సీట్ బెల్ట్... (నవ్వుతుంది)
రామారావు ఏదో అనబోతుండగా గీత Exit. రామారావు కొడుకు రఘు గాబరాగా ప్రవేశిస్తాడు.)
(అతను నాటకం మొదట్లో వాలెట్ దొంగిలించబోయిన కుర్రాడే. అతన్ని రచయిత విస్తుపోయి చూస్తాడు.)
ర: స్మిత్తుగారు వస్తున్నారు.
రా: ఎందుకు? నువ్వలాగ రొప్పుతున్నావెందుకు?
ర: నన్ను తన్నుతారు.
రా: ఎందుకు తంతారు?
ర: ఆయన మీదకు రాయి విసిరేను.
రా: వాట్? ఆర్ యూ అవుట్ ఆఫ్ యువర్ మైండ్? రాయి విసిరేవా?
ర: అవును.
రా: ఎందుకు విసిరేవు?
(రచయిత గబగబా పేజీలు తిరగేస్తుంటాడు.)
ర: ఆయన నన్ను తిట్టేడు.
రా: ఎందుకు తిట్టేడు?
ర: నేను వాళ్ళ కారు టైర్లో మేకు గుచ్చాను కనుక.
క: (విస్తుపోయిన మొహంతో ప్రేక్షకుల వైపు తిరిగి) నిజమే నండోయ్. వాడు నేను సృష్టించిన పాత్ర. మొదట్లో గురు పట్టేడు. నా దగ్గర ఎంత నాటకం ఆడేడు! [illegible] కోసం ఆ వాలెట్ తీసుకుంటాడు. అది నేను రాసిందే. వీడూ వాడు చెప్పిన డైలాగులే నేను రాయండి...

**శ్రీమతి వాణీ జయరాం** గాత్రకచ్చేరీ డిసెంబరు 3, 1989న రట్గర్స్ యూనివర్శిటీలోని హిక్మన్ ఆడిటోరియములో దిగ్విజయప్రదముగా జరిగినది. మన తెలుగు కళా సమితి ఆధ్వర్యమున, ఈస్ట్ బ్రన్స్‌విక్ ఇండియా అసోసియేషన్, ఉత్తర అమెరికా తెలుగు సంఘము, ఆర్ష విద్యా గురుకులముల సహాయముతో నిర్వహించిన కార్యక్రమమునకు 450 మందికి పైన జనము వచ్చారు. ఇక్కడ తెలుగు భాషలోనే గాక మరాఠీ, గుజరాతీ, పంజాబీ, హిందీ, కన్నడ, తమిళం, మలయాళ భాషలలో కూడా ఆమె శాస్త్రీయపరమైన కీర్తనలతోపాటు, చలనచిత్ర సంగీతమును కూడా మనకు రుచి చూపించారు. సుమారు మూడు గంటలసేపు సాగిన ఈ సంగీత కార్యక్రమమునకు ప్రక్క వాయిద్యాలు హార్మోనియంపై ఏ. అప్పలరాజ్, తబలాపై కె. దత్తాత్రేయ, వయొలిన్‌పై ఎస్. కృష్ణమూర్తి, ఢోలక్‌పై కె. ప్రదీప్, కీబోర్డుపై ఎన్. గురుమూర్తి గానందర్ సహకరించగా, శ్రీ S. Jairam ~~సహాయక్~~ పర్యవేక్షించారు. మన కార్యవర్గ సభ్యులు డా. M.D.N. రావ్ వేదిక మీదకు గాయకులనాహ్వానించగా, మన సంఘాధ్యక్షురాలు శ్రీమతి కొండ రాజ్యలక్ష్మి వందన సమర్పణ గావించారు. గాయకులకు యథోచితంగా మెమెంటోలను ప్రొఫెసర్ వేమూరి వెంకటేశ్వరరావు అందజేశారు. ఇది చాలా చక్కనైన కార్యక్రమమని ఆహూతులు పలువురు తెలియజేశారు. సహాయపడిన వారందరికీ తె.క.స. కృతజ్ఞతలను తెలుపుతున్నది.

రా: నీకేం మతిపోయిందా? వాళ్ళ కారులో మేకు గుచ్చావా?
ర: లేదు, అవును.
రా: అదేంటి?
ర: మతిపోలేదు. మేకు గుచ్చాను.. బాబోయ్ నేను పారిపోనా? స్మిత్తుగారు తన్నుతారు (లోపలికి పారిపోతాడు)
రా: (కోపంగా సీత వైపు తిరిగి) వాట్ ఈజ్ హాపెనింగ్? మీరంతా ఈవేళ ఎందుకిలాగ బిహేవ్ చేస్తున్నారు?
సీ: (పకపకా నవ్వుతూ) మీరు బాగా ముసలివాళ్ళైపోయారు. ఇంక మిమ్మల్నెవ్వరూ లక్ష్యపెట్టరు. (ఇంతలో అలారం గడియారం అలారం కొడుతుంది)
అదిగో, మీకు Bedtime అయిపోయింది. Mr Old Man!
రా: Old Man!!!
సీ: Yes. You are fifty today!
(కొడుకూ, కూతురూ Birthday Cake తో ప్రవేశం)
ర, గీ: Happy Birthday Daddy
సీ: Happy Birthday to you.
రా: అయితే మీరంతా నాటకం ఆడేరా! గీతా, నిజంగా నీకు ట్రాఫిక్ టిక్కెట్టు రాలేదూ!
గీ: నో (నవ్వుతుంది.
రా: రఘూ! నువ్వు స్మిత్తుగారి కారులో మేకు గుచ్చలేదూ?
ర: నో (నవ్వుతాడు)
రా: సీతా, నువ్వు నాకు కాఫీ ఇవ్వలేదు.
సీ: Yes, I mean no. కేక్ కట్ చెయ్యండి. కాఫీ తెస్తాను.
రా: శుభం.
క: అదిగో అదొక్కటే నేను రాసిన డైలాగు. నేను ఇన్ని డైలాగులు రాస్తే అందులోంచి ఆ ఒక్క డైలాగే చెప్పేరు వాళ్ళు...
(తెరపడుతుంది).

# Viswam Financial Services

*Thoga Viswam*

| | | |
|---|---|---|
| 826 Inman Avenue<br>Edison, NJ 08820 | 201-396-4860<br>201-530-9312 | 25 Mechanic Street<br>Red Bank, NJ 07701 |

*Our Financial Services Team* is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer ) quality **Professional, Financial, Investment and Insurance** Services.

We are associated with the **Northwestern Mutual Life** and a large number of other *Quality* Insurance Carriers and Investment Firms.

**INSURANCE PRODUCTS**

*Life Insurance
*Insured Savings Plan
*Disability Income Plan
*Children's Education Plan
*Health Insurance Plan
*Visitors' Medical Insurance

**INVESTMENT PRODUCTS**

*Money Market Funds
*Stocks & Bonds
*Mutual Funds
*Zero Coupon Bonds
*C.Ds

**RETIREMENT PLANS**

*IRA and Keogh Plans
*Pension Plan
*Profit Sharing Plan
*401(k) Plan
**Annuities**
*Funding Options*
- Securities and CDs

- **You can call us with complete confidence that you are getting the best.**
- **Our mission is to enhance the overall financial well-being of our clients.**

---

# CHAND PALACE

Enjoy Our Special Buffet Lunch
Wednesday & Friday

[redacted]

BRING YOUR OWN WINE

## FINE EXOTIC INDIAN CUISINE

Enjoy Authentic Indian Tandoori Entrees Brought Sizzling
To Your Table From Our Charcoal Clay Ovens

• SEAFOOD • VEGETARIAN • MEAT DISHES
Prepared With Mild, Medium Or Hot Spices
Rated "VERY GOOD" By The N.Y. TIMES 1987

**539-7433**

79 Washington Street, Morristown
(Route 24 West)

| | | |
|---|---|---|
| **$6.00 OFF**<br>ANY DINNER CHECK For 2 Or More People<br>With Coupon - Limit 1 Per Table<br>Not To Be Combined With Any Other Offers<br>Expires 1988 | **$3.00 OFF**<br>ANY LUNCHEON CHECK ($10.00 And Up)<br>Excluding Buffet<br>With Coupon - Limit 1 Per Table<br>Not To Be Combined With Any Other Offers<br>Expires 1988 | **$3.00 OFF**<br>ANY TAKE-OUT ORDER ($10.00 And Up)<br>With Coupon - Limit 1 Per Table<br>Not To Be Combined With Any Other Offers<br>Expires 1988 |

# ఈ మథన కనిపెట్టిన విడ్డూరం

అనాదిలో కణాదుడు
అనంత వ్యాప్త విశ్వాన్ని
ఖండ ఖండాలుగా భావించి
అవిభాజ్యమయిన
ఆఖరు ఖండానికి
కణమని పేరాడు
నామకరణం.
రకరకాల కణాలతో
అనేక రకాల ఆత్మలతో
ప్రారంభమయిన సృష్టి
మనకంటికి కనిపించే
మాయాప్రపంచానికి పునాది.
ఇది వైశేషిక విజ్ఞానం.

అతనికంటె పూర్వమె
అయిదువందల ఏళ్ల క్రీతం
అతనివంటి ఘనుడు
గ్రీసుదేశపు నివాసుడు
డిమోక్రిటస్ ఊహించాడు.
పదార్థ నిజస్వరూపం
అణువుల సముదాయమని.
పదార్థ ప్రవర్తనలకు
అణువుల శక్తిగతులకు
అవినాభావ సంబంధముందని
శక్తికి పదార్థానికి
పేరులోనే తేడా
ప్రవహించే తరంగాలు
పరుగెత్తే అణువులు
మనం ఇచ్చిన వైవిధ్యమే
రెండూ క్వాంటాలేనని
నిక్కచ్చిగా వక్కాణించింది
క్వాంటం శాస్త్రం.

ఆకర్షణా వికర్షణా
సంకర్షణా సంయోగాలు
అణువుల మధ్య సంబంధాలు
వాటన్నిటికీ హేతువులు
వాటిమధ్య చేతులుమారే
శక్తి పదార్థ క్వాంటాలేనని
వాటిపంపిణీ, వాటిరవాణా
నిత్య చైతన్య స్రవంతిని
తీర్మానం చేసింది
క్వాంటం సిద్ధాంతం
పరుగెత్తే పంపిణీకణాల
వేగం పరిమితమైనదని
ఏ ఒక్క సెకనులోనూ
మూడులక్షల కిలోమీటర్లు
దాటి అడుగెయ్యడం
దుర్లభం, అన్నాయమని
ప్రపంచంలో అణువులు
కణువులు ఉన్నాకలిసి
ఘోషిస్తున్నాయి.
ఇదే ఐయిన్‌స్టైను
నిర్ధారించిన విశేషం.
ఫోటానులు, గ్రావిటానులు
వాటికున్న ప్రత్యేక గొప్పతనం
సెకనుకి మూడులక్షల కిలోమీటర్ల
వేగంలో పోగుతాయి.
దాటవు, తగ్గవు, తగ్గవేవు.
తగ్గితే మామూలు పదార్థమవుతాయి
హెచ్చితే మనలో స్థానంలేదు.
అంతులేని విశ్వాంతరాళంలో
విశ్వపు మూలపు తునకలమధ్య
వార్తాహరులుగా పనిచేసే
ప్రత్యేక పంపిణీకణాలివి.

వార్తాహర క్వాంటాలుంటేనే
వస్తువుల మధ్య బంధుత్వం
కలిసిమెలిసి తిరిగిన జంట
విడిపోయి దూరంగా పోతే
వాటి మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు
వార్తాహర క్వాంటాలుంటేనే.

పారిసులో పరిశోధనలలో
ఈ మథన కనిపెట్టిన విడ్డూరం
విడిపోయిన జంటకణాలు రెండు
వార్తాహరులకు అందని దూరంలో
విశ్వాంతరాళంలో విహరిస్తుంటే
ఒక కణానికి కలిగిన అనుభవం
మరొక కణానికి తెలిసిందట!
ఇది విడ్డూరం కాదు, ఇది సత్యం.

మనకు తెలియని బాదరాయణ సంబంధం
మరొక తెరయిగా మనలోఉందా?
కాంతి కిరణ వేగాన్ని దాటగల
సమాచార సంగ్రహణ సత్తువ
గుప్తంగా నిఘూఢమయి ఉందా?
అనంత వ్యాప్త విశ్వంలో
అద్భుత చైతన్య స్రవంతి
ఆధ్యాత్మిక చింతనా శక్తి
మనలోపలి మహాదాత్మకు
మూలంకూడా ఉందిగా!
ఏదినిజం? ఏది విడ్డూరం?

— పివిజి

# ఆకు కూరలు - ఆహారపు విలువలు

(చైతన్యవాహిని సౌజన్యంతో)

ఆకు కూరలంటే మనలో చాలామంది తేలికగా తీసికొంటారు. ఇది పేదల ఆహారమని భాగ్యవంతులు వాడితే వారి గౌరవానికి తక్కువనే తప్పుడు అభిప్రాయం ఉన్నది. నిజానికి ఆకు కూరలు చాలా విలువైనవి. అవి ఆకలిని పెంచుతాయి. రుచిగా కూడా వుంటాయి.

మన ఆహారంలో ప్రతి దినము ఒక వ్యక్తి సగటున 100 గ్రా. ఆకు కూరలు తినాలని వైద్య శాస్త్రం తెలియ జేస్తుంది. ఆకు కూరలలో శరీరానికి కావలసిన ఎ. బి. సి. విటమినులు విరివిగా ఉన్నాయి. అందులోని మెత్తని పీచు పదార్థం మలబద్ధకము లేకుండా చేస్తుంది. తక్కువ ఖర్చుతో, ఎక్కువ బలాన్ని సమకూర్చేవి ఈ ఆకు కూరలే. మన దేశంలోని ప్రజలు ఎక్కువగా శాకాహారాన్నే తీసుకుంటారు. కాని వారు ఆహారములో ఆకు కూరల ప్రాముఖ్యతను గుర్తించడంలేదు.

ప్రస్తుతం మనలో చాలా తక్కువ మంది మాత్రమే ఈ ఆకు కూరలను వాడుతున్నారు. ఆకు కూరలు వాడిన వారు కూడా ధర తక్కువని, అందుబాటులో వున్నాయని వాడుతున్నారే తప్పపోషక పదార్థాల విలువలను గూర్చి ఆలోచించడంలేదు. ఇది చాలా విచారించ వలసిన విషయం మన ఆహారంలో తగినన్ని ఆకు కూరలు వాడకపోతే చాలా రకాల వ్యాధులకు గురి కావలసి వుంటుంది. మన శరీరంలో విటమినులు నిలువవుండవు, మనంతినే ఆహారం నుండి శరీరానికి అవసరమయిన విటమినులు తయారు కావలసి వుంది. అందువలన మనం తప్పని సరిగా విటమినులు, ఖనిజ లవణములు ఎక్కువగా లభించే ఆకు కూరలు తినవలసి వుంది.

ఆకు కూరలు పెంచటంలో ఆనందం, సంతృప్తి, విజ్ఞానము లభిస్తాయి. ఆకు కూరల పెంపకం మనకు ఆరోగ్యాన్ని, ఆదాయాన్ని సమకూర్చుతుంది.

ఆకు కూరల పెంపకం చాలా తేలికయిన పని. అన్ని కాలాలలోను ఆకు కూరలను మనం పెంచుకోవచ్చు. ఇంటికి చుట్టూ వున్న ప్రాంతంలో ఆకు కూరలను పెంచుకోవచ్చు. పెద్దగ పెట్టుబడి పెట్టవలసిన అవసరంలేదు. పర్యవేక్షణసులభం. మనకు ఇష్టమున్న వాటినే పెంచుకోవచ్చు. ఇంటిలో వాడ్చిన చెత్తను, వాడిన నీటిని దీనికి ఉపయోగించు కొనవచ్చును. వీటి పెరుగుదల పిల్లలకు, పెద్దలకు ఆనందాన్ని ఉత్సాహాన్ని కలిగిస్తున్నది.

ఆకు కూరలను తినుట వలన రేచీకటి, చర్మ వ్యాధులు రావు. విటమిను 'ఎ'ను సమకూర్చు తోటకూర. చుక్కకూర, దంతవ్యాధులు, రక్తస్రావ సంబంధమయిన వ్యాధుల నిరోధకానికి కావలసిన 'సి' విటమిను అందజేయును. మునగ. ముల్లంగి ఎముకల పెరుగుదలకు. ఎర్రి కణములకు అవసరమయిన ఖనిజములను అధికముగా సరఫరాచేయు 'లెట్యూస్' లాంటి ఆకులు, క్రొవ్వు పదార్థములు, మాంస కృత్తులు అందజేసి, శక్తినిచ్చు యితర ఖనిజములను సమకూర్చే. ఆకు కూరలు అందరూ తినదగినవి. మానవ శరీర యంత్రాంగం సరిగా పనిచేయాలంటే కనీసం పది ఖనిజాలయినా అవసరమని పరిశోధనల వలన తేలింది. వీటిని సులభంగా పొందటానికి ఆకు కూరలే మార్గం.

## ఆకు కూరలు ఎలా వాడాలి ?

ఆకు కూరలలో 'సి' విటమినులు ఎక్కువ వుండటం వల్ల 50 శాతం నుండి 80 శాతం వరకు వంట వండే పద్ధతిని బట్టి నష్టమవుతుంది. అందుచేత వీటిని ఎక్కువగా వుడకబెట్టగూడదు. ఆకులు కొద్దిగా మెత్తబడగానే తీసేయాలి. నీటిని చాలా తక్కువగా పోసి వార్చకుండా చూడాలి. వార్చక తప్పనప్పుడు ఆ వార్చిన నీటిని రసంలోగాని, సాంబారులోగాని వుపయోగించుకొందే మంచిది. ఆవార్చిన నీటిలో చాలా విలువయిన పోషక పదార్థాలు పోతాయి. వండేటప్పుడు పాత్రలపైన మూతవేసి వుంచాలి. వేపుడు చేయడం చాలా వరకు తగ్గిస్తే మంచిది.

ఆకు కూరలను పెద్ద పెద్ద ముక్కలుగా తరగాలి. ఘాటయిన మసాలా వాడితే అసలు రుచి తగ్గిపోతుంది. నిరుపయోగ మయిన పదార్థం మాత్రమే మిగులుతుంది వండిన ఆకు కూరలను కాస్త వేడిగా వున్నప్పుడే తినాలి. మనం ప్రతిరోజు ఆహారంలో ఎక్కువగా ఆకు కూరలు వుపయోగించడంవల్ల వ్యాధులకు దూరమై ఆరోగ్యంగా జీవించవచ్చు.

**గోంగూర :** ఈ ఆకు కూరలో పౌష్టికశక్తి ఎక్కువ. మాంసకృత్తులు 1.7 శాతం, ఖనిజ లవణములు 0.9 శాతం. 'ఎ' విటమిను ఎక్కువగా వుండటం వలన వివిధ కంటి వ్యాధులు ముఖ్యంగా రేచీకటి రాకుండా నివారిస్తుంది. దీని లేహ్యం పైత్యాన్ని పోగొడుతుంది. గోగు పువ్వుల నుడికించి చెక్కెరపాకం కలిపి మురబ్బాలు చేయవచ్చు.

**పెద్ద బచ్చలి :** ఇందులో విటమిను 'ఎ' ఎక్కువ. విటమిను "సి" ఖనిజలవణములుకూడా వున్నాయి. మాంసకృత్తులు 1.7 శాతం. గంధకము కూడా యెక్కువ. ఫోలిక్ ఆసిడ్ ఎక్కువగా వుండుటవలన రక్తం వృద్ధిచెందుతుంది. దీని ఆకులు, కాడలు కలిపి వండిన కూరతింటే శరీరంలోని అధిక వేడిని తొలగిస్తుంది. సుఖవిరేచన మగునట్లు చేస్తుంది. మేహము పైత్యాన్ని, దాహాన్ని తగ్గిస్తుంది. ఆకలిని పెంచుతుంది. వీర్య వృద్ధికి తోడ్పడుతుంది.

**చుక్కకూర :** దీనిలో విటమిను 'బి' హెచ్చుగా వుంటుంది. గుండెజబ్బులు, క్షయ, మేహము, రక్త పైత్యముగల రోగులకు ఇదిమంచిది. బాగా ఆకలిని పుట్టిస్తుంది. పప్పులోకలిపి దీని ఆకులను వండితే సులభముగా జీర్ణమవుతుంది. దీని కషాయాన్ని పుక్కిలించి ఉమ్మిన లేక ఆకులను నమిలి ఉమ్మినా దంతవ్యాధులురావు.

**మెంతికూర :** ఇందులో సున్నము, ఇనుము యెక్కువ పాళ్ళలో వుండుటచేత ఎముకలకు, దంతములకు గట్టిదనము నిస్తుంది. రక్తవృద్ధికి తోడ్పడుతుంది. విటమిను ఎ.బి.సిలు ఎక్కువగా వున్నవి. దీనిని పప్పులోగాని, పచ్చడి చేసుకొని వాడవచ్చును.

**పొన్నగంటి కూర :** ఇది శరీరానికి చలువ చేస్తుంది. నేత్ర రోగులకు ఇది మంచిది. వీర్యవృద్ధి గావిస్తుంది. వాతము, దగ్గు, శ్వాస, జ్వరము, క్రిమి రోగాలను పోగొడుతుంది. మూత్ర వ్యాధులు గలవారు దీనిని తింటే మంచిది. దీనిలో సున్నం ప్రతి 100 గ్రాముల కూరకు 73 మిల్లీగ్రాములున్నది.

**లెట్యూస్ :** దీనిలో విటమిను ఎ.సి.లు హెచ్చుగానున్నవి. 'బి' విటమినులు కూడా వున్నవి. భాస్వరము కూడాఎక్కువ. మాంస కృత్తులు 3.6 శాతం ఖనిజములు 2.2 శాతం వున్నవి, ఇది దేహారోగ్యమును కాపాడును. భోజనము తరువాత 1 చంచా లెట్యూస్ ఆకురసము తీసుకొన్నచో సుఖ విరేచన మగుతుంది. దీని ఆకులను నమిలిన దంత వ్యాధులురావు. దీని విత్తనాల చూర్ణమును తేనెతోకలిపి వాడిన గొంతు వాపు, రొంప, దగ్గు, గుండె దడ పోవును.

**కొత్తిమీర :** ఇది కూరలకు మంచి రుచి-వాసన నిస్తుంది. ఆకులు కత్తిరించి, పచ్చడిగా కూడా చేసి తినవచ్చు. ఇందులో 'ఎ' విటమిను యెక్కువగా వున్నది. సున్నము, ఇనుము ఎక్కువగా నుండుటచే ఎముకలు, పళ్ళు గట్టిగా వుండునట్లు చేస్తుంది. రక్తవృద్ధిని కలిగిస్తుంది.

**పుదీనా :** కడుపులో నొప్పి, వాంతులు, అజీర్ణము, కడుపులో నులి పురుగులు వున్నప్పుడు పుదీనాకును నీటిలో మూడు గంటలు నానబెట్టి, ఆకును తీసి నీటిని మాత్రము త్రాగిన తగ్గును. ఇందులో విటమినులు ఎ. సి. లు ఎక్కువగా వున్నాయి. కూరలకు రుచి వాసన కలిగిస్తుంది. కళ్ళు, ఎముకలకు బలాన్ని చేకూర్చుతుంది.

**కేబేజీ :** ఇందులో సున్నము, భాస్వరము యెక్కువగా నున్నవి. ఇందులో 1.8 శాతం మాంస కృత్తులు, 0.6 శాతం లవణములున్నాయి. క్రొవ్వు పదార్థములు చాలా తక్కువగా వుంటాయి. విటమినులు ఎ. సి. లు యెక్కువ. కేబేజీని గుజ్జుగాగాని; పొడరుగాని వాడవచ్చు. ఇవి కడుపులోని పుండ్లను మాన్పిస్తాయి. రక్తనాళాలను దృఢపరచి, మరింత బలాన్నికలిగిస్తాయి.

**తోటకూర :** ఇందులో ఇనుము, సున్నము హెచ్చు ఇందులో 3 శాతం మాంసకృత్తులు, 3.6 శాతం ఖనిజ లవణములున్నాయి. దీనిలో 'ఎ' విటమిను యెక్కువ. విటమిను బి. సి. లు కూడా వున్నాయి. దీనికూర వాడిన జలుబు, ఇన్‌ఫ్లుఎంజా వంటి శ్వాస సంబంధ వ్యాధులను నిరోధించును. ఫోలిక్ ఆసిడు యెక్కువగా వున్నందువల్ల రక్తవృద్ధిని జేస్తుంది.

**ఉల్లికాడలు :** కూరలలో ఉల్లి కాడలను వాడిన రుచి నిచ్చుటయే గాక, గుండె జబ్బులు కలవారికి యిది మంచిది. ఇందులో 0.9 శాతం మాంస కృత్తులు, 0.8శాతం ఖనిజ లవణములు, మరియు సున్నముకూడా వున్నాయి.

కొన్ని చెట్ల ఆకులను, దుంపల ఆకులను కూడా ఆకు కూరలుగా మనము ఉపయోగించెదము. వాటిలో కొన్నింటిని గూర్చి తెలుసుకుందాం.

**మునగ ఆకు :** ఇది శరీరాభివృద్ధికి కావలసిన ఇనుము, విటమిను ఎ. సి. లను యిస్తుంది. దీని ఆకుకూర మేహశాంతికి ఆకలి పెరుగుటకు ఉపయోగపడుతుంది. వీర్య పుష్టి కలిగిస్తుంది. దీని ఆకులతో పులుసు చేసి బాలింతలకు యిచ్చిన ఇందులో 6.7 శాతం మాంసకృత్తులు, 2.3 శాతం ఖనిజ లవణములు వున్నవి.

# భారత ప్రశంస

(పద్యకవిత)

కం॥ శ్రీమద్భారత భారతి
నీ మహిమల నెంచలేము నీరాజనమో
కామిత దాయిని! కరుణా
ధామమ్మును కలిగియున్న ధరణీ మాతా!

సీ॥ శోకింపగా నది శ్లోకమై విలసిల్లి
"వాల్మీకి" చేతిలో వాసి గాంచె!
ఆదిగా నాంధ్రమ్ము ఆంధ్ర భారతముగా
"నన్నయ్య" కవితలో నాట్యమాడె!
రాముడు పలికింప రమ్య భాగవతమై
"పోతన్న" గంటాన పొంగి పొర్లె!
సంస్కృతి బింబమ్ము సంస్కృత భాషలో
"కాళిదాసు"ని చెంత కాంతినొందె!
గీ. తెలుగు తెలుగులో కవనమ్ము లలరినట్టి
విజయనగరమ్ము సాహితీ వీధి మనకు
సకలభాషా వికాసమ్ము జగతి పైన
వేల కలము లందే నాడు వెలుగు చూడె.

సీ॥ రాగమాలా పించి రాళ్ళను కరిగించు
రాగాల రాజు మా "త్యాగరాజు"
శ్రీనివాసుని పదశైలలో గాల్చిన
ఆత్మాభిమాని మా "అన్నమయ్య"
క్లిష్టమ్ములో మది కష్టమౌ గీతాలు
రాల్చిన ఘనుడు మా "రామదాసు"
హరికీర్తనమ్ముచే ఆత్మతృప్తిని పొంది
"మేటిగా" నిల్చిన "మీరబాయి"

గీ॥ సకల సంగీత కారులే స్థలమునందు
జననమొందిరి "ఏ పూర్వజన్మ ఫలమొ?"
భరత సాంప్రదాయ సహిత భావనమున
వేగ! గొంతెత్తి పాడరా! విశ్వగీతి!

—శేషం సుప్రసన్నాచార్యులు
—హుస్నాబాద్, కరీంనగర్ జిల్లా
ఆంధ్రప్రదేశ్

## ఆకుకూరలు - చిగుళ్ళు

**చింత చిగురు :** ఇది గర్భిణీ స్త్రీలకు మంచిది. దీనిని పచ్చడిగా పప్పులోగాని వేసి వాడవచ్చు. పచ్చి లేత చిగురుకూడా తినవచ్చు., ముదురు ఆకుతో పోడి చేసి నిలువవుంచి వాడుకోవచ్చు. ఇందులో 1.5 శాతం ఖనిజ లవణాలున్నాయి. ఎండుటాకులలో మాంస కృత్తులు 6 శాతం క్రొవ్వులు 3 శాతం ఖనిజ లవణములు. 8.5 శాతం ఇనుము యెక్కువగా వున్నాయి. 'ఎ' విటమినులు కూడా యెక్కువగా వున్నవి. .

**అవిసె ఆకు :** దీని ఆకును పువ్వుతో కలిపి గాని లేక విడిగా గాని కూరచేసుకొని తినవచ్చు. దీని కూర పైత్యమును తగ్గిస్తుంది. ఇది క్రిమినాశనకారి ఇందులో మాంస కృత్తులు 8.4 శాతము, ఖనిజ లవణములు 3.1 శాతము వున్నవి. క్రొవ్వుకూడా తగు మాత్రమున్నది. ఇందులో విటమిను ఎ. సి. లు యెక్కువగా వున్నాయి. సున్నము, భాస్వరముకూడా యెక్కువే. రేచీకటి గలవారు దీని కూర తిన్న మంచిది. పౌష్టికశక్తి బాగున్నది.

**కరివేపాకు :** దీనిని పిండి వంటలలోనూ, కూరలలోను యెక్కువగా వాడుతుంటారు. మంచి రుచి, వాసన యిస్తుంది. ఇందులో విటమిను ఎ, బి, ఇనుము, సున్నముకూడా హెచ్చుపాళ్ళలో వున్నాయి. కరివేపాకును మెత్తగానూరి, వుండలు చేసి అన్నములో తినవచ్చు. కఫము, మూలవ్యాధి, అతి సారము గల వారికి మంచిది. నోటికి రుచిని కలిగించి, ఆకలిని పుట్టిస్తుంది. గర్భకోశములోని విషవాయువులను బయటకు వెళ్ళగొడుతుంది. ఆకు నుండి కషాయాన్ని తయారు చేసి వాడిన వాంతులను అరికట్టవచ్చు. రక్తస్రావమగుచున్న దీని ఆకులను మూడు నాలుగు రోజులు రోజూ రెండు పూటలు వాడిన తగ్గుతుంది. ఇందులో 6.1 శాతం మాంస కృత్తులు, 4.2 శాతం ఖనిజలవణము లున్నవి. క్రొవ్వు పదార్థములుకూడా వున్నవి.

**ముల్లంగి ఆకులు :** దీనిని చాలా రుచికరమయినకూరగా చేసుకోవచ్చు. ఇందులో విటమిను ఎ,సి, లు యెక్కువగా నున్నవి. కాలేయపు వ్యాధి గలవారు కామెర్ల రోగులు దీనిని వాడుట మంచిది. రక్త స్రావము సంబంధించిన జబ్బులు, కీళ్ళ నొప్పులు తగ్గును. ఇందులో 2.7 శాతం మాంస కృత్తులు 1.2 ఖనిజ లవణములు, సున్నము, భాస్వరము కూడా యెక్కువగా గలవు.

**చేమ ఆకు :** దీనిలో 'ఎ' విటమిను యెక్కువగా నున్నది. 'బి' విటమినులు కూడా వున్నవి. అప్పుడే మడత విడుచు లేత ఆకులు కూరకు వాడిన మంచిది. పౌష్టికశక్తి. మాంస కృత్తులు, మామూలు ఆకు కూరలంటే రెట్టింపు వున్నాయి. మాంస కృత్తులు 4 శాతం, ఖనిజ లవణములు 1.7 శాతం, క్రొవ్వు పదార్థములు 1.2 శాతం వున్నాయి.

ఆకు కూరలలో యింతగా విలువలుంటె మనం ఎందుకు వాటిపట్ల అనాసక్తత, అశ్రద్ధ చూపిస్తున్నామో తెలియటం లేదు. ఇప్పుడయినా ఆకు కూరల విశిష్టత, ప్రాధాన్యత ఆహారపు విలువలలో యెంతవరకు వున్నదో తెలుసుకొని, మన దేశంలో పోషకాహార లోపము యెక్కువగానున్న ఈ పరిస్థితుల్లో ప్రతి వ్యక్తి ఇతోధికంగా ఆకు కూరలను పండించి తింటూ తన ఆరోగ్యాన్ని అభివద్ధి చేసుకొని ఆర్థికంగాకూడా కొంతమేరకు సమృద్ధిని సాధించి జీవనంచేసూ, దేశాభ్యుదయానికి చేయూత నీయవచ్చును.





and no investment opportunities such as these, for NRIs.

Bank of Baroda offers you various investment opportunities with HIGH RETURNS and SECURITY.

**FCNR Accounts**
1. Deposit can be kept in currency of your choice i.e. US $, UK £, DM, Jap ¥
2. Deposit will be free from fluctuations in the rate of exchange.

**NRE Accounts**
1. Interest rate up to 13% p.a. for deposits depending upon the period of deposit.
2. Various schemes available to suit individual needs.

• *Loan/Overdraft facility can be availed of • Tax benefits available • No ceiling on investment amount • Deposit/Interest fully repatriable.

Bank of Baroda also offers portfolio management services to enable NRI's to make investments in India.

For further details please contact:
**Bank of Baroda**
(A Government of India Undertaking)
1, Park Avenue, New York, N.Y. 10016 U.S.A. Tel. No. 212-578-4550

(* subject to RBI regulations)



# DAMA VENKAIAH ASSOCIATES

TAXES, INSURANCE AND PENSION

SERVICES

**140-14 Laburnum Ave.**
**Flushing, NY 11355**

(718) 762-7173
(718) 961-3654
(201) 463-0876

SEMINARS ON TAXES, INSURANCE
AND PENSION TOPICS

CALL FOR CONVENIENT LOCATIONS

**COMPARE:** WITH U.S. Life, Metropolitan, Prudential, N.Y. Life, Equitable, MONY, Travelers, John Hancock, etc.

**Level premium (does not go up) cash value insurance**—Insurance offered by Northwestern Mutual Life Insurance Co. Home office: Milwaukee, Wis.

**Rated #1 in Low Cost** by A.M. Best's actual 20 year surrender cost index.

**NOTICE: This is not a Universal life product—we *do not* recommend Universal life products.**

| EOL Plan Age | Insurance Amount | Premium | 10th Year Cash Value* | 20th Year Cash Value* |
|---|---|---|---|---|
| 30 | $100,000 | $ 741 | $ 7,774 | $ 29,951 |
| 35 | 100,000 | 893 | 9,355 | 35,422 |
| 40 | 100,000 | 1,094 | 11,270 | 41,857 |
| 45 | 100,000 | 1,357 | 13,638 | 49,272 |
| 50 | 100,000 | 1,709 | 17,183 | 59,802 |
| 53 | 100,000 | 1,979 | 19,716 | 67,237 |
| 55 | 100,000 | 2,189 | 21,661 | 72,897 |
| 60 | 100,000 | 2,856 | 27,484 | 89,470 |
| 65 | 100,000 | 3,805 | 36,012 | 112,320 |

*Includes dividends which reflect current claim, expense, and investment experience and are not guarantees of future results.

## NEW FIVE PAYMENT PLANS

**Insurance Amount $100,000** ACL Plan

| Age | Premium | Age | Premium |
|---|---|---|---|
| 35 | 1,336 | 50 | 3,120 |
| 40 | 1,750 | 55 | 4,158 |
| 45 | 2,332 | 60 | 5,477 |

**WE HAVE PLANS WITH EVEN LOWER PREMIUMS—CALL FOR RATES**

**If you can find a truly less expensive policy we will refund your premiums. Ask for details.**

**Northwestern Mutual Life®**

The Quiet Company.® Where actions speak louder than words.

INDIA LITERACY PROJECT COORDINATING COMMITTEE

SUPPORTERS
Lakshmi Anand
201/285-0311
V.R. Bandaru
201/821-4268
S.N. Bulusu
201/539-5474
R.K. Chalikonda
201/937-6991
R.K. Jonnada
201/267-1764
Indira Kolli
914/357-1196
K.S. Murthy
201/285-9718
K. Pamidimukkala
201/262-1658
S. Patibandla
201/428-8571
M. Pillalamarri
201/402-8290
S.R. Ponamgi
609/883-9707
K. Raghunath
201/463-0876
Anu Ramakrishnan
201-463-7369
K.V. Rao
718/886-4647
K. Vadaparty
201/878-1661
Dama Venkaiah
718/762-7173

Dear Friend:

You might have recently heard Dr. B.V. Parameswara Rao speak at a meeting or on BBN TV about LAMP. After working in the villages over two decades, men and women of voluntary agencies have realized illiteracy is the root cause of the poverty in India. In July of 1989, 1150 participants from the states of AP, Assam, Bihar, Gujarat, New Delhi, Orissa, Rajastan, Tamil Nadu, UP and W. Bengal met in Bangalore and concluded that the citizens should take the lead in this matter and conceived LAMP - Literacy as a Movement of People.

Dr. B.V. Parameswara Rao, the National Convenor for the Common Action Program in India, came here in August of 1989, and visited many U.S. cities looking to us for help. His rural development work for over twenty years received peak recognition when he became the Man of the Year of India's "Week" magazine.

On November 4th, 1989, eleven people met in Chicago and formed the India Literacy Project Coordinating Committee and proposed a pilot project to make one million people literate in India in the International Literacy Year 1990. We also received a letter appreciating our involvement from the Indian Government.

We, the intellectuals of Indian origin, who enjoyed a heavily subsidized education in India, need to think about this issue and help India in whatever way we can. Some of the actions we can take are:

* get emotionally involved - find out how other countries have solved their literacy problems, talk to friends, organize group discussions, develop communtiy plans to fight illiteracy, write to family and friends to get involved, and write to government officals to get involved as well

* visit India and spend as much time as we can to work for LAMP

* provide support to the pilot project described in the attachment by contributions

Please feel free to call or write to me to discuss how we can work together to improve literacy rate and restore India to her pristine glory. You may also talk with other supporters of this crusade to generate ideas.

Sincerely,

Murty P. Bhavaraju

1061 Vail Road
Parsippany, NJ 07054
Ph. No. 201/334-4586

భాగవతుల చారిటబు
ట్రస్టును జయప్రదంగా నిర్వ
హిస్తూ, పెక్కు గ్రామములలో
ఎన్నో సాంఘిక కార్యక్రమ
ములను 1968 నుండి మొ
దలుపెట్టి, పట్టుదలతో,
ఏకాగ్రతతో ఏ కార్యక్రమ
ములనైనా నిర్వహించవచ్చు
నని నిరూపణ గావించిన
డా. బి.వి. పరమేశ్వర రావు
గారు ఈ విద్యా వితరణ
కార్యక్రమమును మొదలుపె
ట్టడం ఎంతో ముదావహం.
ఆయన చూపించిన ఉదా
హరణను చూస్తే ఈ
విద్యావితరణ విషయము
లలో ఎంతో ఆరాటం కలు
గుతుంది. మనమందరం
తలా ఒక చేయి వేస్తే ఈ
పని మనం సాధించగలం.
మీరూ, మీ మీ ప్రదేశాల
లోనున్న స్నేహితులకు,
సన్నిహితులకు ఈ విష
యములన్నింటినీ చెప్పి
వారి సహాయాన్ని ఆపేక్షించి,
ఈ మహోన్నతమయిన
ప్రాజెక్టుకు చేయూత
నియ్యగలరనే ఆశిస్తున్నను.
మీ మీ సలహాలను
కూడా అందివ్వగలరు

— క.ర.

INDIA LITERACY PROJECT
Coordinating Committee

V. R. Veluri 312-960-5076
Rani Chintam 312-654-3904
National Coordinators

Recently Dr. B. Parameswara Rao made a tour of the United States and Canada with a message that jolted many of us.

If the present trend continues unabated, by the year 2000, every second illiterate person in the world will be an Indian.

Meeting Parameswara Rao and hearing his plans inspired many of us. Several of us met in Chicago on November 4, 1989. We realized that the only way things can be changed is to mobilize the will of the people. We need to make a personal commitment to change, and be emotionally involved in bringing about the change.

It takes so little to reverse the tide of illiteracy. It costs only $7.00 to enable one person to read and write.

The undersigned who gathered in Chicago have proposed to raise a minimum initial fund of $100,000 by the end of this year for a pilot project of teaching literacy to one million people. With your participation, support, and commitment, we can make the pilot project a success, and turn it into a nation-wide movement in India to achieve a near 100% literacy.

| | |
|---|---|
| Ramesh Bellamkonda(OH) | Murty P. Bhavaraju(NJ) |
| Ranisamyukta Chintam(IL) | V. Ratnam Devineni(NY) |
| Indranand Jha(MI) | K. P. S. Menon(MN) |
| Runi Mukherjee(NY) | B. Venkateswara Rao(MI) |
| A. Sasitharan(MA) | Janaki Venkayya(OH) |
| | V. R. Veluri(IL) |

Authentic

South Indian Cuisine

35-66 73rd Street
Jackson Heights, N.Y. 11372
(718) 478-8822

UDUPI

UTHAPPAM DOSAI UPPUMA POORI IDLI

---

Authentic

North Indian Cuisine

72-23 37th Avenue
Jackson Heights, New York
(718) 424- 2299

UDUPI

EXPRESS



**"There is no equal to these in all the worlds to captivate people — charity, friendship, compassion towards beings and sweet words."**

**—Subhashita**

MADRAS WOODLANDS

Management Welcomes

# ALL OF YOU.

AUTHENTIC SOUTH INDIAN CUISINE
WITH DELICIOUS VEGETABLE SPECIALITIES
OPEN 7 DAYS - CREDIT CARDS ACCEPTED

FOR RESERVATIONS CALL: (212) 759-2440/1

208 E 49th Street (Between 1st & 2nd Ave.)
New York, NY. (Near U.N.)

# KAMALA ENTERPRISES

## INDIAN GROCERY STORE

(ROUTE 27)
251 FRENCH STREET
NEW BRUNSWICK, N.J.
08901
(201) 246-8262
Y.S. MURTHY

*Full line of Indo-Pak & West Indies Grocery
*Jewelry (Semi-Precious Stones, Crystals etc.
*Sarees, *Video Movies, Telugu, Tamil, Hindi, Malayalam, English - Rent from $1.00 a day
*Fresh Vegetables every week including

$$ CHECK SALE PRICES ON SELECTED ITEMS $$

OPEN SEVEN DAYS A WEEK
RAIN OR SHINE
STORE HOURS:
8:00 A.M. TO 8:30 P.M.

Century 21

ANN CAIAZZO REALTY, INC.
1525 HIGHWAY 1 SOUTH
NORTH BRUNSWICK, NEW JERSEY 08902
Business (201) 246-2220
Residence (201) 297-7422

REALTOR MLS

FOR YOUR EVERY REAL ESTATE NEED

* Buying a home
* Selling a home
* Commercial and Investment Property
* Relocation assistance

**MURALI B. MANIKONDA**
Sales Associate

*Each Office is Independently Owned and Operated*

## LAKSHMI PALACE

HOUSE OF QUALITY PRODUCTS
103 ROUTE 46 WEST, FAIRFIELD, NJ 07006
NEAR THE PARKING LOT OF DISCOUNT LIQUOR

★ SAREES
★ GROCERIES
★ COSTUME JEWELREY & SEMI-PRECIOUS STONES
★ 110 / 220 VOLTS SMALL APPLIANCES

VIDEO MOVIE RENTAL IN HINDI, TELUGU, TAMIL, MALAYALAM, KANNADA, PUNJABI, GUJRATI & BENGALI

VIDEO RENTAL OF MOVIES BY MAIL

24 kt GOLD BARS, BANGLES, COINS & CHAINS
HOURS: WEEKDAYS 5 - 8 P.M., SAT. 12 - 6 P.M.
SUN. 12 - 5 P.M.

(201) 227-3564

**WITH BEST COMPLIMENTS FROM**

*DR.PRASAD R.GUDAVALLI*

*AND*

GOOD CARE NURSING AGENCY

SUITE 1412, 1 Hanson Pl
BROOKLYN, N.Y. 11243

(718) 622-4300

ఇందుప్రియ - సీరియల్

7 — పాటిబండ్ల విజయలక్ష్మి

ప్రియాదేవి బలవంతం చేయడంతో వసుధా, ఇందూ ఆపూట అక్కడే భోంచేశారు. ఆ తర్వాత వున్న రెండు గంటలూ ఎంతో సరదాగా నవ్వుతూ నవ్విస్తూ కబుర్లు చెప్పింది ప్రియాదేవి.

"ఇందూ!నీకు ఇష్టమైన పెరుగువడ ఇంకోటి పెట్టించుకో!" అంటూ బలవంతంగా ఇందు ప్లేట్‌లో మరో ఆవడ వేసింది వసుధ.

"చూడండి! ఆంటీ అదేమో తినదు. అన్నీ నా ప్లేట్‌లో నింపేస్తుంది. పేరుకు నేను ఆర్టిస్టును డయటింగ్ అది చేస్తోంది" అంది ఇందు నవ్వుతూ.

"తమకిష్టమైనవి ఇష్టమైన వాళ్ళకు పెట్టాలని వుంటుంది. ఇందూ! అయినా నీకు డైటింగ్ అవసరంలేదు లే. నువ్వు సన్నగానే వున్నావు ఎంతతిన్నా లావవుతావన్న భయం లేదు."

"అవునాంటీ! దాని శరీరతత్వం అంతే! లేకపోతే అది తినే ఐస్ క్రీం నేనుతింటే "టున్ టున్" లా తయారైవుండేదాన్ని ఈపాటికి"

"అన్నట్లు ఇందూ ఐస్‌క్రీం వుంది ఫ్రిజ్‌లో. మరిచిపోయాను. "మరి ఇందాకటినుంచీ చెప్పరేవిటి ఆంటీ!" అంటూ చిన్నపిల్లలా ఫ్రిజ్ దగ్గరకు పరుగెతుతున్న ఇందును చూసి వసుధా, ప్రియాదేవి ఇద్దరూ మనసారా నవ్వుకున్నారు. నెమ్మదిగా ప్రియాదేవి "వసుధా! వీలైతే సాయంత్రం ఒకసారి నువ్వు మళ్ళీ వస్తావా? ముఖ్యమైన విషయం మాట్లాడాలి." అలాగే ఆంటీ! అంటుండగా ఐస్‌క్రీం వున్న గిన్నె అలాగే పట్టుకొని టేబుల్ దగ్గరకు వస్తూ "నీకూ కావాలా వసూ!" అని అడుగుతున్న ఇందువైపు చూసి పెద్దగా నవ్వుతూ

"అంతా నువ్వొక్కదానివే తినేస్తావేమిటి కొంపదీసి" అంది ప్రియాదేవి.

"ఆహా! మనం ఊరుకుంటే నిరభ్యంతరంగా తినేస్తుంది ఆంటీ. అందులో ఏమాత్రం సందేహం లేదు."

"ఏయ్ ఇందూ! మర్యాదగా మూడు కప్పులలో పెట్టి మిగిలింది ఫ్రిజ్‌లో పెట్టేయ్ అంతా తింటే రేపు డబ్బింగ్ చెప్పేటప్పుడు గొంతు పెగలదు" అంది.

"చూశారా ఆంటీ, ఇదేం స్నేహితురాలు? నేను తింటే చూడలేదు. ఎప్పుడు ఐస్‌క్రీం తినబోయినా గొంతుపోతుంది అంటూ అడ్డుపుల్లలు వేస్తుంది కుళ్ళుమోతు" అంటూ బుంగమూతి పెట్టిన ఇందువైపు చూసి ప్రియాదేవి, వసుధ ఇద్దరూ తనివితీరా నవ్వుకున్నారు.

"ఫర్వాలేదులేమ్మా! ఇవ్వాళ్టికి తన ఇష్టమొచ్చినంత తిననివ్వు అడ్డుచెప్పకు."

"ఓ.కే. తిను నాకేం? పోతే నీగొంతే పోతుంది. నీకు బదులు ఆపిక్చర్‌లో మరొకళ్ళ గొంతు వినలేక మేంచావాలి. నీ ముఖం చూస్తూ ఆ గొంతు వింటూ ఆపాట్లేవో జనం అనుభవిస్తారు." అంతవట్టు పట్టిన ఇందు చివరికి వసుధ చెప్పినట్లే చేయడం చూసి "మరోకప్పు తినమ్మా ఏంఫర్వాలేదులే" అంటున్న ప్రియాదేవి ఎంత బలవంతం చేసినా

"ఒద్దాంటీ" ఏదో సరదాగా అన్నాను లంచ్ చాలా తినేశాను ఇంక ఐస్‌క్రీంకు ఖాళీలేదు. మరోరోజు ఈ వసుధ లేకుండా వచ్చి తింటాను" అంటూ మృదువుగా చెబుతున్న ఇందును మరి బలవంతం చేయలేదు ప్రియాదేవి.

ం ం ం

అన్న మాటప్రకారం ఆరోజు ఐదు గంటలకు ప్రొడ్యూసర్ పాపారావును తీసుకొని ఇందు ఇంటికి వచ్చాడు నారాయణరావు. సింగపూర్‌లో 20రోజులు షూటింగ్, ఇండియాలో పదిరోజులు షూటింగ్‌తో చిత్రం పూర్తవుతుందని ప్లాన్ చేసినట్లు చెప్పారు. డైరెక్టర్ దిలీప్ కూడా వచ్చాడు. అతని దర్శకత్వంలో ఇందు ఒక చిత్రంలో నటించింది. చాలా డీసెంట్‌గా బిహేవ్ చేసేవాడు.

సీన్ చక్కగా ఆర్టిస్టులకు వివరించి వాళ్ళనే నటించమని తన ప్రభావం వాళ్ళమీద పడకుండా, వాళ్ళనుంచి ఎంత బెస్ట్‌పర్ఫ్ తీసుకోగలడో అంత తీసుకునేవరకూ వదిలేవాడు కాదు.

కెమేరా, రాబర్ట్‌గారేనని తెలిసిన తర్వాత ఇందుకు మరింత సంతోషమైంది.

అయితే హీరో విషయమే ఇంకా కొంత సందిగ్ధంగా వున్నట్లు వాళ్ళు చెప్పారు. అది రెండు మూడు రోజుల్లో నిర్ణయిస్తామని చెప్పారు.

"మేడమ్ అడ్వాన్స్ ఎంతిమ్మంటారు?" అంటున్న పాపారావుకు ఇందు సమాధానం చెప్పేలోపే

"ఒక లక్ష రూపాయలివ్వండి, సగం బ్లాక్, సగం వైటూ" అన్నాడు నారాయణరావు.

మారుమాట్లాడకుండా యాభైవేలరూపాయలూ, మరోయాభైవేలకు చెక్కూ ఇచ్చాడు పాపారావు.

యాభైవేలూ తీసి తన బ్రీఫ్‌లో సర్దుతున్న నారాయణరావు వైపు మిర్రి మిర్రి చూస్తున్న మురళివైపు చూసి పళ్ళికిలిస్తూ

"ఇదిగో మురళీ ఈ చెక్కు దాచిపెట్టు రేపు ఎకౌంట్‌లో వేయవచ్చు." అంటూ అందించాడు.

ఇందు ఏమీ అనలేకపోయింది. ఇందు మాటాడకుండా తను ఏమైనా అంటే ఇందుకు కోపం వస్తుందేమోనని మౌనంగా తల వంచుకొని చెక్కు అందుకున్నాడు మురళి.

"చూడండీ! ఇందుప్రియగారూ! ముందు షూటింగ్ ఇండియాలో జరుపుతాం. అదిపూర్తయిన తర్వాత నెలరోజులు సింగపూర్‌లోనే మీరు మాతో వుండాల ఏరికైందా?" అంటున్న పాపారావు మాటలు ఆమాయకంగా అనిపించినా అహంకారం కూడా ఎక్కువే వున్నట్లు అతని ప్రవర్తనా, మాటతీరూ తెలియజేశాయి.

దానికి తగ్గట్టు పాత చింతపండులాంటి ఒంటి రంగూ, తెల్లగా మెరిసే పళ్ళమధ్య పచ్చగా మెరిసే బంగారపుపన్నూ, జ్యోతుల్లా వెలుగుతున్న కళ్ళూ, చేతికి బంగారచైన్ రిస్ట్‌వాచీ మెళ్ళో పలుపుతాడులా వేలాడుతున్న పవికాసుల బంగారు గొలుసూ, ఎంత నీట్‌గా సూటు వేసుకున్నా మొరటుగా అసహ్యంగా వున్న నిర్మాతను చూసిన ఇందుప్రియకు ఆచిత్రంలో నటించాలనే కోరిక నెమ్మదిగా సన్నగిల్లడం మొదలుపెట్టింది కానీ, ఇందు ఇష్టా ఇష్టాలతోనిమిత్తం లేకుండా అన్ని మాటలు తనే మాట్లాడేసి అడ్వాన్స్ కూడా పుచ్చుకున్నాడు నారాయణరావు. ఇంక చేసేదేముంది?

"అమ్మాయ్! ఇందూ! విదేశం కనుక నీ మేకప్ నువ్వే చేసుకోవాల్సి వుంటుంది. అసిస్టెంటును తీసుకెళ్ళడానికి వీలవ్వదు"

"అయితే ఇందూ ఒక్కతే వెళ్ళాలా?"

"మురళీ! నీకు ఆవేశం ఎక్కువ, ఆలోచన తక్కువయ్యా. ఇందు ఒంటరిగా ఎందుకు వెళతుంది! యూనిట్ వాళ్ళంతాలేరూ. పాపారావుగారూ, రాబర్ట్‌గారూ మన దిలీప్‌గారూ పోతే, ప్రొడక్షన్ కంట్రోలర్‌గా నెనెలాగూ వెళతానుగా ఇక ఇందుకు భయమేమిటి నేను వుండగా? అంటున్న నారాయణరావు వైపు తెల్లముఖం వేసుకు చూడటం పాపారావు వంతైంది.

అది గ్రహించిన నారాయణరావు "పాపారావుగారూ మా ఇందుకు తోడుగా నేను వస్తున్నాను. అలాగే ప్రొడక్షన్ వ్యవహారాలు చూస్తాను. మీకు తోచింది ఇవ్వండి నేనేమీ డిమాండ్ చేయను" అన్నాడు తెలివిగా

ఏడవలేక నవ్వుతూ

"ఎంత మాటెంతమాట! అలాగే కానివ్వండి. మీరెలా చెబితే అలాగే" అన్నాడు పాపారావు.

అతని అవస్థచూసి ప్రక్కకుతిరిగి నవ్వుకున్నారు మురళి, ఇందూ. అందరూ శలవు తీసుకొని వెళ్ళిపోయారు.

"ఇందూ! అంకుల్ డబ్బింతా తీసుకెళ్ళారేమిటి?"

"అబ్బ! నీకన్నింటికీ తొందరేనన్నయ్యా. ఎక్కడికి వెళతారు మళ్ళీ వస్తారుగా" అంటూ విసుగ్గా తన రూమ్‌లోకి వెళ్ళిపోయింది.

ం ం ం

విశాలంగా మొసాయిక్ ఫ్లోరింగ్ చేసిన పెద్దగది. అందులో అందంగా అమర్చిన పెద్ద డబుల్ కాట్ బెడ్, లేత నీలం రంగులో పెయింట్ చేసినగదిలో తెల్లగా కాంతులీనుతూ వెలుగుతున్న కాండిలియర్ ప్రక్కగా రివాల్వింగ్ ఛైరూ ఆ ప్రక్కనే షెల్ఫులో ప్రముఖ రచయితల రచనలు.

అందులోనుంచి తనకిష్టమైన కృష్ణశాస్త్రిగారి గేయసంపుటి

తీసుకుని రివాల్వింగ్ ఛైర్‌లో కూర్చుంది ఇందు. చేతిలో పట్టుకుందన్న మాటేకాని ఆ రోజు మనసు లగ్నంకావడం లేదు దేనిమీదా. పదే పదే తన నిర్ణయం తప్పా రైటా అన్న ఆలోచన కలుగుతోంది.

వసుధా, ప్రియాదేవి ఆంటీ తనక్షేమం కోరే వ్యక్తులవడంలో ఎలాంటి సందేహంలేదు. వాళ్ళిద్దరికీ తను సింగపూర్ వెళ్ళడం ఆచిత్రంలో నటించడం బొత్తిగా ఇష్టం లేదు. అది తనతో స్పష్టంగా చెప్పలేక మరోలా నేను సెటిలైతే బావుంటుందని సున్నితంగా చెప్పారు.

తను కోరుకున్నట్టు సినీ మానటి కాగలిగింది. మంచి నటిగా గుర్తింపును పొందగలిగింది. ఎందరో అభిమానులను సంపాదించ గలిగింది. రోజుకు కొన్నివందల ఉత్తరాలు వస్తున్నాయి అభిమానులనుంచి ఇంతకంటే కళాకారిణికి తృప్తి కలిగించేది మరేముంటుంది? పుస్తకం షెల్ఫ్‌లో పెట్టి బెడ్‌మీద పడుకుంది ఇందు.

తనింకా ఏం కోరుకుంటోంది? కోరికల మాట ఎలా వున్నా ఈ బాధ్యతల మధ్య కూరుకుపోతోంది. ఇప్పటికి సంపాదించింది అమ్మా నాన్నలకు యిచ్చి తను హాయిగా కృష్ణను పెళ్ళిచేసుకుంటే అతనితో ఆనందప్రదమైన జీవితాన్ని గడపగలదా?

ఎంత మంచివాడైనా ఈ చిత్రపరిశ్రమను గురించి క్షుణ్ణంగా తెలిసిన కృష్ణ తనను మనస్ఫూర్తిగా నమ్మి అన్నీ మరచి పెళ్ళి చేసుకోగలడా? అతను తనను నమ్మినా అతని తల్లిదండ్రులు ఈ పెళ్ళికి ఒప్పుకుంటారా? అసంభవం. ఒక సినిమానటిని తమ కోడలుగా చేసుకోడానికి సభ్య సమాజంలోని వాళ్ళెవరూ ముందుకురారు కానీఅలా సహృదయంతో ఎవరైనా పెళ్ళి చేసుకునేవాడుంటే వెంటనే పెళ్ళి చేసుకోవడం మంచిదని ప్రియా ఆంటీ ఎంతగానో చెప్పింది.

ఒకవేళ వసుధ కృష్ణ విషయం ఆంటీతో చెప్పిందేమో? అందుకే ఆమె అలా అన్నారేమో! ఆలోచనలతో తలనొప్పి స్టార్ట్ అయింది.

"అమ్మాయ్! ఇంకా భోంచేద్దాం రామ్మా!" అంటూ వచ్చాడు మురళి.

"ఆకలి లేదన్నయ్యా, నువ్వెళ్ళి భోంచెయ్ వాదపేదీ కనిపించలేదే?

"దానికి రేపటినుంచి పరీక్షలుట. చదువుకోడానికి వాళ్ళ మిస్ ఇంటికి వెళ్ళింది "నీకు ఓ గ్లాసు పాలు పంపించనా?"

"ఊఁ"

* * *

ఉదయం ఏడు గంటలకల్లా స్నానం చేసి రెడీ అయింది ఇందు వాహిని స్టూడియోలో ఒక పిక్చర్ పాచ్‌వర్క్ పూర్తి చేసుకొని అక్కడి నుంచి ప్రసాద్‌స్టూడియోలో మరో చిత్రం డబ్బింగ్‌కు అటెండవ్వాలి. డ్రైవర్ కారు తీసుకొచ్చి పోర్టికోలో పెట్టాడు. జయ కావలిసిన పైరూ. మేకప్ డ్రెస్, నగలూ, కాస్ట్యూమ్స్ అన్నీ కారులో పెట్టింది. ఆతర్వాత వచ్చి "అమ్మగారూ బండిరెడీగా వుంది" అనడంతో మౌనంగా వచ్చి కారెక్కింది ఇందు.

రాత్రంతా సరిగ్గా నిద్రలేదు. ఏవేవో ఆలోచనలు. అంతూ దరీ లేని ఆలోచనలు. మనసంతా ఏదో చేదు తిన్నట్లుగా వుంది. రాత్రి భోంచేయలేదు ప్రొద్దున ఒక కప్పుకాఫీ మాత్రం త్రాగింది.

మేకప్ మ్యాన్ ఫ్రంట్ సీట్‌లో కూర్చుని వున్నాడు. ఇందు కారెక్కితే స్టూడియో చేరేంతవరకూ ఏదో ఒకటి మాట్లాడుతూ పనివాళ్ళతో ఎంతో అప్యాయంగా ఆదరంగా మసులుకుంటుంది. వాళ్ళ కష్టసుఖాలు విని, తనకు చాతనయినంత వరకూ వాళ్ళకు సాయం చేస్తుంది.

ఆరోజు మూర్తీభవించిన మౌనంలా వున్న ఇందు క్రొత్తగా వింతగా కనిపించింది మేకప్ మ్యాన్ మధుకు.

"ఏంటమ్మా ఈరోజు ఎలాగో వున్నారేం?"

"ఏంలేదు మధూ, మనసంతా చికాగ్గావుంది ఎందుకో"

"ఎందుకమ్మా? సింగపూర్ పిక్చర్‌లో బుక్ అయ్యారంటే హుషారుగా మా అందరికీ ఇంక్రిమెంట్లు ఇస్తారని మేం ఆశగా ఎదురు చూస్తుంటే, మీరేమో డల్‌గా వున్నారేం?"

"అవును సింగపూర్ పిక్చర్‌లో బుక్ అయిన మాట నిజమే ఇంక్రిమెంట్లదేముంది మధూ: అవి ఎప్పుడైనా యివ్వచ్చు నేను ఆ పిక్చర్‌లో చేస్తానా చేయనా, అన్నది ఇంకా నిర్ణయించుకోలేదు సరిగ్గా. వేవరింగ్‌గా వుంది మైండ్."

"అదేవిటమ్మా అడ్వాన్స్ కూడా పుచ్చేసుకున్నారు. అగ్రిమెంట్ అయిందని మురళి బాబు చెప్పారే?"

అన్నీ నిజమే అడ్వాన్సు ఇస్తే తిరిగి ఇచ్చేయకూడదా? అగ్రిమెంట్ రద్దు చేసుకోకూడదా?

అమ్మగారి మనస్తత్వం ఏమిటో ఆమె ఆలోచనలు ఏ మార్గాన పోతున్నాయో బొత్తిగా అర్థంకాలేదు మధుకు, అయినా నెమ్మదిగా ధైర్యం చేసి అన్నాడు.

"అన్నీ చెయ్యొచ్చమ్మా, కానీ ఎందుకు చేయాలని? ఈ పిక్చర్ కోసం నలుగురు హీరోయిన్లు పోటీ పడితే, మీకు వచ్చింది. అలాంటప్పుడు అగ్రిమెంట్ రద్దు చేసుకోడం, అడ్వాన్సు ఇచ్చేయడం గురించి ఎందుకమ్మా ఆలోచిస్తారు? కావాలంటే మట్టుకు అందరికీ ఇంతమంచి అవకాశాలు వస్తాయా? అదృష్టం మిమ్మల్ని ఎదుక్కుంటూ వచ్చింది అడ్డం కొట్టడం మంచిది కాదమ్మా!"

మౌనంగా మళ్ళీ ఆలోచనల్లో పడిన ఇందును మరి పలకరించలేదు మధుకూడా.

సాయంత్రంవరకూ ప్రసాద్‌లో డబ్బింగ్ జరిగింది. డబ్బింగ్ జరుగుతుండగానే నారాయణరావు హడావుడిగా వచ్చి

"ఇందూ! పాపారావు చిత్రంలో ఎవరో క్రొత్తహీరోని పెడతాడట. వాడికి పోయేకాలం దాపురించింది. లేకపోతే బంగారంలా శ్రీహర్ష దెబ్బకూడా పట్టుకొచ్చాను నానా అవస్థపడి. ఇంతలో ఏమొచ్చిందో కొత్త హీరోని పెడతామని పట్టు పడుతున్నారు. ఇది చాలవని తనకు డైరెక్షన్, ఛాన్సు రాకుండా చేశానని నామీద ఇంతెత్తున ఎగురుతున్నాడు మా అల్లుడు గౌతమ్."

"మీరు రాకుండా చేశారా?"

"అబ్బే లేదమ్మా! అసలీ పిక్చర్ వాళ్ళను నేను పట్టుకునేటప్పటికే దర్శకుడు దిలీప్‌ను నిర్ణయించుకున్నారు. కథ కూడా అతనిదే! పైగా స్క్రీన్‌ప్లే దర్శకత్వం, మాటలు పాటలు, అన్నిటికీ కలిపి గుత్తగా బేరం చేసుకున్నారు అలాంటప్పుడు నేను గౌతమ్‌ను రికమండ్ చేస్తే వున్న పలుకుబడి కాస్తాపోతుంది. అందుకే వాళ్ళు మా దర్శకుడు "దిలీప్" అని చెప్పగానే ఆయనకేమండీ సూపర్ డైరెక్టరు అన్నాను. ఇదెవరో గౌతమ్ దగ్గరకు మోశారు. ఇంకెవరు: ఆ వాసుగాడు లేడూ జర్నలిస్టు వాడే. అప్పుడు వాడే అక్కడ వున్నాడు. నేనన్న మాటకు మరో నాలుగు జోడించి అల్లుడి చెవిలో ఊదాడు. దానితో ఆయన నిప్పు తొక్కిన కోతిలా గంతులేస్తున్నాడు.

"కాఫీ తీసుకోండి సార్!"

"ఏవయ్యా మీ ప్రొడక్షన్‌లో హీరోయిన్‌తో పాటే హీరో పర్క్స్ తీసుకోరా? టాప్‌లో అమ్మాయి డైలాగ్ చెబుతోంది. హీరోగారేమో లేరు.

ఆయనకివ్వాళ షూటింగ్ వుందండీ. రేపేమో ఇంద్రప్రియ గారికి షూటింగ్ వుందన్నారు. అందుకని ఈరోజు మీ వర్క్ ఫినిష్ చేసి రేపు హీరోగారి వర్క్ తీసుకుంటాం." అంటున్న అసిస్టెంట్ డైరెక్టర్‌తో.

"ఏవిటోనయ్యా ఇప్పుడు ఫీల్డు బొత్తిగా పాడైపోయింది. అన్నింటికీ అడ్జస్టుమెంట్లే ఒకప్పుడు అంతా కలిసి ఎంత ఆనందంగా పని చేసుకునేవారు. ఆ రోజులేవేరు. ఆ ఆర్టిస్టులేవేరు. ఇంక వదలిపెడితే ఉపన్యాసం మొదలు పెడతాడని

"స్టార్ట్ ద లూప్" అన్నాడు అసిస్టెంట్ డైరెక్టర్

తెరమీద బొమ్మపడింది. ఇందు లేచి మైకుదగ్గరకు వెళ్ళింది. కాఫీ త్రాగుతూ మౌనంగా తెరపైపు చూస్తున్నాడు నారాయణరావు. ఆ చేక్ పూర్తికాగానే నారాయణరావు దగ్గరకి వచ్చిన ఇందు

"పదండి అంకుల్ వెళదాం నావర్క్ పూర్తయింది" అంది

"ఉండండి మేడమ్! ఒకసారి చెక్ చేసి. చెబుతాను. ఓ. కే. మీరు వెళ్ళొచ్చు" అన్నాడు అసిస్టెంట్ డైరెక్టర్.

ఇద్దరూ కారెక్కారు.

"అంకుల్ కొత్త హీరో ఎవరట"?

"ఏమోనమ్మా! నాకు మాత్రం ఏం తెలుసు? రాత్రివరకూ నేను శ్రీహర్షపేరు చెబుతుంటే ఊకొట్టారు. మధ్యాహ్నం ఫోన్‌చేసి నన్ను పిలిపించి ఈ మాట చెప్పారు. మా మేనేజింగ్ పార్టనర్‌గారికి బంధువండీ అన్నారు!"

"మధ్యలో ఈ మేనేజింగ్ పార్టనర్ ఎక్కడినుంచి వచ్చాడయ్యా అంటే. అదంతా మనకవసరం మీరు చెప్పిన హీరోన్‌కు సరిపడే మంచి హీరోయినే మీకేదైనా అభ్యంతరం వుంటే చెప్పండి. అగ్రిమెంట్ క్యాన్సిల్ చేసుకుందాం" అన్నారు.

"పోనీ కాన్సిల్ చేసుకోమని చెప్పాల్సింది అంకుల్"

"అదేమిటిరా ఇందూ! నేనింత కష్టపడి చచ్చీ చెడి ఈ ఛాన్సు నీకు వచ్చేలా చేసింది. అంతతేలికగా వదిలేయడానికా! 'నో' అలా ఎప్పటికీ జరగదు. నువ్వు నటిస్తున్నావు. కొత్త హీరో ప్రక్కనే నటిస్తున్నావు. నీవల్ల అతను షైన్ కావాలని వాళ్ళ ఉద్దేశం అనుకుంటాను. సారా కాంట్రాక్టులు చేసి కోట్లు సంపాదించారు వాళ్ళకు ఈ పిక్చర్ ఒక లెక్కలోది కాదు. నేను డైరక్టర్ దిలీప్‌తో మాట్లాడి. కొంత కమీషన్ ముట్టచెప్పి. నీ క్యారెక్టర్ స్ట్రాంగ్‌గా మెయిన్‌గా వుండేలా చూడమని చెబుతాను.

"అవన్నీ ఏంచెప్పద్దు అంకుల్! ఎలా వుంటే అలా జరగనివ్వండి. ఈ పిక్చర్ ఒప్పుకొని తొందర పడ్డామేమో అనిపిస్తోంది"

"నువ్విలాంటి ఆలోచన లేమీ మనసులో పెట్టుకోకు. ఎల్లుండి ముహూర్తం నిర్ణయించారు పిక్చర్ పూజ ఎ. వి. యమ్. స్టుడియోలో. బహుశా అప్పటికి కొత్త హీరో కూడా రావచ్చు" అన్నాడు నారాయణరావు....

ఆ రోజే లతామూవీస్ వారి కొత్త చిత్రం ప్రారంభం. ఎ వి. యం. లోని ఒక ఫ్లోర్‌లో పెద్ద జమిందారు ఇంటి సెట్టు వేశారు. ఒక ప్రక్కగా పూజకు అవసరమైన ఆర్భాటం నిలువెత్తు పూలమాలల్తో, టెంకాయలూ అన్నీ అరేంజ్ చేసి వున్నారు. బ్రాహ్మడు మంత్రాలు చదువుతుండగా పూజా కార్యక్రమం ప్రియాదేవి చేతులమీదుగా జరిగింది. ఆమె ముందు కొబ్బరికాయ కొట్టింది. ఆ తర్వాత పాపారావు ఇందు, డైరెక్టర్, కెమెరామెన్, పూజకు వచ్చిన శ్రీహర్ష మరికొందరు చిత్ర ప్రముఖులూ టెంకాయలు కొట్టి భక్తిగా దేవుడి పటాలకు నమస్కరించి ప్రొడ్యూసర్ పాపారావుని ఇందునూ అభినందించి, వెళ్ళారు.

ప్రియాదేవి ఉన్నంత సేపూ ముక్కుమీద ఉన్నట్లే అటూ ఇటూ తిరిగాడు నారాయణరావు.

ఎందుకో ఆంటీ అంటే ఇతనికి ఇష్టం లేనట్లుంది అనుకుంది ఇందుప్రియ.

ఇందుప్రియను దగ్గరకు తీసుకొని

"ఐ విష్‌యూ ఆల్‌దబెస్ట్ మైడియర్ ఇందూ!" అంటూ ముద్దు పెట్టుకుంది ప్రియాదేవి.

శ్రీహర్ష కూడా ఇందుకు కంగ్రాట్స్ చెప్పి వాహినీకి వెళ్ళిపోయాడు షూటింగ్ వుందని.

"ఏం సార్! మీ కొత్త హీరో ఎక్కడ కనిపించలేదేం?" అన్నాడు నారాయణరావు ఇక ఆగలేక.

"అతను ఇప్పుడు సింగపూర్‌లోనే ఉన్నాడు. రెండు రోజులు ఇక్కడ పనిపూర్తిచేసుకొని. మనం సింగపూర్‌పోయి అతన్ని కలుద్దాం" అన్నాడు పాపారావు నవ్వుతూ.

హరిపిడుగా ఇదా నీప్లాను ఇంకో టిక్కట్టు ఖర్చు తప్పించుకో డానికి అక్కడే ఉన్న ఒక హీరోని పట్టుకున్నావన్న మాట! అని మనసులో అనుకొని.

"ఇందూ! టిక్కట్టు ఖర్చు తప్పుతుందని తనే హీరోగా వేస్తాననలేదు. అదికొంత నయమే రక్షించావు" అంటున్న నారాయణరావు మాటలకు ఫక్కున నవ్వింది ఇందు.

"సరే మీ షూటింగ్ వ్యవహారమేదో ప్రారంభించాలి కాబోలు కానివ్వండి మరి ఆలస్యమైపోతుంది."

"ఒక్క నిముషం ప్రియాదేవి క్లాప్ ఇస్తారన్నారు. ఆమె వెళ్ళిపోయారేం సార్!" అంటూ వచ్చాడు జర్నలిస్టు వాసు,

ఇప్పుడే వస్తారు అంటూండగానే శ్రీహర్షను తీసుకొని, మళ్ళీ లోపలికొచ్చింది ప్రియాదేవి.

నారాయణరావు "ఇందూ! నేను వెళ్ళి ఎపెన్ చేస్తాను" అంటూ బయటకు వెళ్ళిపోయాడు.

ఇందుప్రియ! బాబోయ్! నేనా, ఆ పిచ్చి బావను పెళ్ళాడడమా! ఛస్తే చేసుకోను" అన్న డైలాగ్ మీద ముహూర్తం షాట్ తీశారు, ప్రియాదేవి క్లాప్ ఇవ్వగా, మరో పెద్ద డైరక్టర్ రఘు స్విచ్ఛ్ ఆన్ చేశారు.

ఫస్ట్ టేక్ ఓ కే అయింది.

"ఆంటీ! ఇక నేను వెళ్ళవచ్చా! ఇప్పటికే ఆలస్యమైంది"

"ఆల్ రైట్ హర్షా! ఇక నువ్వెళ్ళు నేను సాయంత్రం వివరంగా మాట్లాడుతాను" అంది ప్రియాదేవి.

"మేడమ్ ఒక్కస్నాప్ మా "సంధ్య" పత్రికకు" అంటూ ఫోటో గ్రాఫర్‌ను తీసుకొని ముందుకొచ్చిన వాసు వైపు చూస్తూ

"నో! నో! యిప్పుడు ఫోటోలు వద్దు, ఏమీవద్దు వెళ్ళవయ్యా! "పిల్లా! అన్నట్లు వాసూ, ముందు నువ్వు తెలుగును ఖూనీ చేయకుండా వ్రాయడం నేర్చుకోవయ్యా స్వామీ-నువ్వు కనిపెట్టిన పదాలతో ఆంధ్ర పాఠకులమీద పగతీర్చుకుంటున్నావు" అంటున్న ప్రియాదేవి మాటలకు సెట్‌లో అందరూ నవ్వుతుంటే.

"ఎంతైనా జోక్స్ కట్ చేయడానికి మేడమ్ తర్వాతేనండీ శ్రీహర్షగారూ ఎంత స్పాంటేనియస్‌గా మాట్లాడతారో చూడండి" అంటూ తనూ నవ్వుతున్న వాసును చూసి "ఖర్మ" తిట్టినా దులపరించుకొని దబ్బా కొట్టడం మానడుకదా!" అని మెల్లగా శ్రీహర్షతో అంటూ "ఇందూ వెళ్ళొస్తానమ్మా!" అంటూ వెళ్ళిపోతున్న ప్రియాదేవి వైపే చూస్తున్న లైట్‌బోయ్ 60 ఏళ్ళ నరసింహం కళ్ళు చెమర్చుతుండగా "నమస్కారమమ్మా" అంటూ ప్రియాదేవికి ఎదురెళ్ళాడు.

"ఓ! నువ్వా నరసింహం కదూ, బావున్నావా? ఎన్నాళ్ళయిందో నిన్ను చూసి.

"మీ దయవల్ల బాగున్నామమ్మా, పిల్లలిద్దరికి పెళ్ళి చేశాను. మరో అమ్మాయి కాలేజీలో చదువుతోంది"

"మంచిది. ఇదిగో ఈ డబ్బుతీసుకొని మీ బోయస్ అందరికి పంచు" అంటూ కొన్ని వందలరూపాయిలనోట్లు అతని చేతిలో వుంచి గబగబా ముందుకు వెళుతున్న ప్రియాదేవి వైపు చూస్తూ ప్రక్కనే నుంచున్న రామయ్యతో "చూశావా రామూ! మొదటినుంచీ ఈ అమ్మ బుద్ధేవేరు. అసలు కష్టమంతా లైట్‌బోయస్‌ది, అసిస్టెంట్స్‌ది. ప్రొడక్షన్ అసిస్టెంట్లది అంటూ ఎప్పుడూ షూటింగ్‌కు వచ్చినా మాకష్టసుఖాలు అడిగి తెలుసుకుంటూ వుండేది ఈ అమ్మ, మహాదొడ్డమనసు. ఈ అమ్మ వయసులో ఉండగా ఇప్పుడు వస్తున్న ఈ హీరోయిన్లను తల దన్నేట్లు వుండేవారు"

"ఈ అమ్మయాక్టరస్సా మావా?"

"ఓరి ఎదవా నీకు తెలీనా! అవునురే నువ్వు చూసి వుండవు. చేసింది కొన్ని సినిమాలైనా మహాగొప్పగా పేరుతెచ్చుకుంది. కానీ ఉన్నట్టుండి ఒక్కసారే 5 6 సంవత్సరాలు కనిపించకుండా పోయింది. ఆతర్వాత మళ్ళీ ఈ సినిమా వాళ్ళందరికీ పెట్టుబడి పెట్టే డిస్ట్రిబ్యూషన్ యాపారం చేస్తుండారంట ఇప్పుడు."

"ఒరే నరసింహా, రామూ ఏంటి అలా నిలబడి కబుర్లు చెప్పుకుంటున్నారు లైట్స్ ఆన్ చేయండిరా" అని మరో లైట్ బోయ్ వేసిన కేకకు ఈ లోకంలోకివచ్చి కబుర్లు ఆపి షూటింగ్ వైపు దృష్టి మరల్చారు.

## బాపూజీ పుట్టిన రోజు

జ్ఞానపీఠ ఆవార్డు గ్రహీత పద్మశ్రీ డాక్టరు సి. నారాయణరెడ్డి

బాపూ నీ పుట్టిన రోజు
భగవానుడు పుట్టిన రోజు
ఒక రాముడు పుట్టిన రోజు
ఒక రహీము పుట్టిన రోజు
చావులేని పుట్టుకలేని
సత్యమూర్తి పుట్టిన రోజు
దాస్యంలో విల విల లాడే
ధర్మం తొడగొట్టిన రోజు
కుత్సితాల కుల మతాల
కోటలుపడగొట్టిన రోజు
చురకత్తుల గుండెల్లోన
చిరునవ్వులు మెట్టిన రోజు

దారలకు శిరస్సొగ్గని రోజు
మరలకు మనసివ్వని రోజు
చరఖాతో భారత మాతకు
పరువును నిలబెట్టిన రోజు
సత్యాగ్రహ మంత్రం వింటూ
సంకెళ్ళను ఛేదించుకుంటూ
నోరులేని వీరసంతతి
హోరున గీపెట్టిన రోజు
ఆలయాన దాగిన దేవుని
అస్పృశ్యులు ముట్టిన రోజు
హరి జనుడై పుట్టిన రోజు
హరిజనుడే పుట్టిన రోజు.

ఎన్నో సంవత్సరాల
అనుభవంతో

**I A T A**

**With Best Compliments From**

*"For a fare deal ........" dial*

"మీ ప్రయాణ సౌకర్యాలకు, వసతులకు
మమ్మల్ని సంప్రదించండి. మీ రక్షణే
మా కర్తవ్యం"..................

## SKYLINE INTERNATIONAL TRAVEL CORP.,

307 East 44th. Street Suite 514
New York, N.Y. 10017

*All domestic and International Travel.*
*Prompt and Excellent Service.*
*Competative Air Travel Fares.*

*For more information please call:-*
*Mr. VIVIAN*
*Chairman*

*Tel : 212-573-9016*
*212-370-9392*
*Telex : (ITT) 4941370*
*(answer back) SKYLINE*

---

718-899-5959

OPEN SEVEN DAYS A WEEK

# ALI ENTERPRISES

# AUDIO VIDEO OUTLET, INC.

**73-08 37TH AVENUE, JACKSON HTS. NY 11372**

TV'S, VCR'S, MAJOR APPLIANCES, ETC. (110-220 VOLTS)

RETAIL . WHOLESALE . EXPORT

MAIL ORDERS EXECUTED PROMPTLY

BIGGEST EXPORTER OF 220 VOLTS APPLIANCES TO INDIA

SPECIAL DISCOUNTS FOR TFAS MEMBERS

# శ్రీ అమరావతి కథలు

సత్యం శంకరమంచి

## ముత్యాలవాన

మోగులూరు నుంచి కనకాంగి తల్లితో శివరాత్రికి అమరావతి వచ్చింది. పినతల్లికి సుస్తీ చేయడంతో రథోత్సవం వెళ్ళిపోయినా అమరావతిలోనే వుండిపోయారు. పండుగ సందడిలో ఊరి జనం కనకాంగిని అంతగా పట్టించుకోలేదు గాని ఓ రోజు కృష్ణలో స్నానం చేసి బిందెత్తుకు ఇంటికి వస్తుంటే వూరు వూరంతా తిరణాలయిపోయింది.

కనకాంగి ఐదున్నరడుగుల మనిషి. పద్దెనిమిదేళ్ళ పడుచుదనం. పేరుకు తగ్గట్టు మెరిసిపోయే శరీరం. వాల్జడ వీపుమీద అల్లల్లాడుతుంటే, కాలి పట్టీలు ఘల్లు ఘల్లున మ్రోగుతుంటే కనకాంగి నడక ఓ సొగసు. అడుగు అడుగుకీ తాళం వేసినట్టు, మెత్త మెత్తగా పాదాలు నేలని ముద్దిడినట్టు, కాలు తీసి కాలు వేయటంలో లయ తొణికినట్టు, చిక్కుపడ్డ చీర అంచుల్ని సవరించుకోటానికి వంగినప్పుడు పాటలో జాగా వచ్చినట్టు సంగీతమయంగా వుండేది. వరద పొంగులాంటి యౌవనం వొంటినిండా తుళ్ళి తుళ్ళి పడుతుండగా గల గల నవ్వేది కనకాంగి. ఆ నవ్వుకి అందరి గుండెలూ ఉలిక్కి పడేవి. పశువులూ, పక్షులూ గిరుక్కున అటు పక్కకి తిరిగి చెవులు రిక్కించేవి. కనకాంగి నవ్వితే ముఖమంతా బుక్కాయి కమ్మినట్టు వెలిగిపోయేది. వొత్తయిన కింది పెదవి విల్లులా వంగేది. ముత్యాల పళ్ళు మురిసిపోయేవి. కళ్ళ కాటుక సంబరాన కరిగిపోయేది. చెక్కిళ్ళు పొంగి జేగురులయ్యేవి. బుగ్గలు విచ్చుకున్న కల్వపూరేకు లయ్యేవి.

అమ్మలక్కలతో ఆ మాటా ఈ మాటా చెప్పుకుంటూ ఎత్తయిన వక్షాల్ని కప్పటానికి చాలని పవిట కొంగుని మళ్ళీ మళ్ళీ ముందుకు లాక్కుంటూ, బిందెని ఆ నడుం మీంచి ఈ నడుం మీదికి మార్చుకుంటూ కృష్ణ కెడుతున్న కనకాంగిని చూడటానికి ఇళ్ళలోని జనం వీథిలో కొచ్చారు. ఆకాశం నుంచి నక్షత్రం తెగిపడ్డట్టనిపించింది.

అప్పుడే ఏమయింది? కృష్ణలో స్నానం చేసి తడి చీరతో బిందెత్తుకు వస్తుంటే అందరి కళ్ళూ కనకాంగి మీదే! వొంటి కంటుకున్న తడి చీర నడక సాగనివ్వటం లేదు. అందరూ గుచ్చి గుచ్చి చూస్తుంటే బిందెలోని నీళ్ళలా గుండె అల్లల్లాడుతోంది. నుదుట చెమట పడ్తోంది. ఒక్క ఉదుటన ఇంట్లోకొచ్చిపడి బిందె పక్కన పారేసి 'హమ్మయ్య' అని కూలబడిపోయింది.

ఆ సాయంత్రం గుళ్ళోకి వెళ్తుంటే ముందు జనం, వెనక జనం. కనకాంగి నందిని ముట్టిన చోటే తామూ నందిని తాకేవారు. కనకాంగి వినేట్టు పెద్దగా మాట్లాడేవారు. కనకాంగి తమ వైపు చూస్తే చాలు సార్థకత అనుకునేవారు. వాళ్ళను చూసి కనకాంగి సిగ్గుపడలేదు. తను ఎంత అందమైందో ఇన్నాళ్ళకి తెలిసొచ్చింది కనకాంగికి. వాళ్ళని క్రీగంట చూస్తూ ఆడవాళ్ళతో కావాలని కబుర్లు చెప్పింది. కిల కిల నవ్వింది. పకపకనవ్వింది. తెరలు తెరలుగా నవ్వింది. జమ్మిఆకులు జల్లుమని రాలేటట్లు నవ్వింది. తానో మహారాణిలా అనిపించింది. ఆ ఠీవితో, ఆ హుందాతో విసవిస నడిచింది. తలవిదిలించింది. ఆ విసురులో జడ పక్కనున్న రాయ తగిలింది.

రాయుడి వొళ్ళు పులకించింది. చకితుడైనాడు. రాత్రికి రాత్రి కనకాంగి తల్లికి కబురు పెట్టాడు. కనకాంగి తల్లి అన్నీ విచారించి ముహూర్తం నిశ్చయించింది.

కనకాంగిని గదిలో చూసి రాయుడు ఆశ్చర్యపోయాడు. రెండు కళ్ళు పట్టని అందం. రాయుడూ అందగాడే! కనకాంగి చిరునవ్వు నవ్వింది. అగరొత్తుల గంధం మత్తుగా వుంది. కనకాంగి రాయుణ్ణి కళ్ళతో పిలిచింది. రాయుడు నగలు కుమ్మరించాడు. పట్టు చీరలు పాదాల మీద పోశాడు. ఓ మహా సౌందర్యానికి

ముద్దేలనయ్యా మనసు నీదై యుండ



దాసుడైపోయాడు. ఆ దేవత భక్తుణ్ణి తరింపచేసింది.

రోజులు గడుస్తున్నాయి. కనకాంగి కాలమంతా పట్టు చీరలు, నగలు, పువ్వులు, తినుబండారాలు, మంచి గంధాలతో నిండిపోయింది. ఒక్కోసారి రాయుడు జులుం చెలాయించేవాడు. అధికారం ప్రయోగించేవాడు. అప్పుడు కనకాంగి మనస్సు చివుక్కుమనేది. కళ్ళలో నీళ్ళు గిర్రున తిరగ్గా ముఖం తిప్పుకునేది. రాయుడు కరిగిపోయేవాడు. కోరినవన్నీ తెస్తానని బతిమాలుకునేవాడు. కనకాంగి మళ్ళీ మామూలుగా అయిపోయేది.

ఆర్నెల్లు గడిచిపోయాయి. కనకాంగికి ఏ లోటూ లేదు. అంతేకాదు ఎవరికీ పట్టనంత ఐశ్వర్యం! కనకాంగి రాయుడు తాలూకు మనిషని వూరంతకీ తెలిసినా కనకాంగిని ఒక్కసారి చూద్దామన్న కోరికతో ఇంకా జనం ఆ వీథి వెంట తరుగుతూనే వున్నారు. కిటికీ వైపు కళ్ళు పెట్టుకుని చూస్తూనే వున్నారు.

కనకాంగిని గడప దాటి బయటకు రానిచ్చేవాడు కాదు రాయుడు. కొంత కాలానికి కనకాంగికి పట్టు చీరలన్నా, నగలన్నా, మల్లెమాలన్నా ఇష్టం తప్పిపోయింది. ఓ రోజు ఉదయం వాళ్ళమ్మ 'చాకలికి బట్టలు వేయవే!' అంటే దొడ్డి వసారాలో కూర్చుని చాకలి సంగడికి బట్టలు వేస్తోంది. సంగడు బట్టలు సమంగా మడుచుకోవడం లేదు. కనకాంగి వైపే చూస్తు న్నాడు. కనకాంగి సాదా చీర కట్టుకుని వుంది. స్నానం చెయ్యలేదు. జడ వేసుకోలేదు. సంగడు దొంగచాటుగా తన్ని అలా చూస్తుంటే కనకాంగికి ముచ్చటేసింది. సంగడితో కావాలని ఎక్కువ సేపు మాట్లాడి పంపేసింది. సాయంత్రం ఉతికిన బట్టలు మళ్ళీ తీసుకొస్తే సంగడికి ఎదురుగా కూర్చుని లెక్క వేసుకుంది. చొక్కా లేని సంగడి నల్లటి శరీరాన్ని తదేకంగా చూసింది. బట్టలు సరిచూశాక సంగడేవో కబుర్లు చెప్తే శ్రద్ధగా వింది. ఇంతలో తల్లి పిలిస్తే ఇంట్లోకి వెళ్ళిపోయింది.

రాత్రిళ్ళు నగలూ, పట్టుచీరలూ, పూలూ, అత్తర్లూ ఇచ్చే సుఖంకంటె, ఉదయం సాయంత్రం నీరెండ మీద పడ్తుంటే, సాదా చీర కట్టుకుని సంగడితో ఐదు నిమిషాల కోసమే రోజల్లా ఎదురు చూసేది కనకాంగి.

ఆ ఐదు నిమిషాల కోసమే బతుకుతున్నట్టుండేవాడు సంగడు.

ఓ రోజు సాయంత్రం బట్టలు లెక్క చూసుకొన్నాక వూరు సంగతులు చెప్తున్నాడు సంగడు. బలమైన చేతులు అటు ఇటు వూపుతూ కథ చెప్తున్నాడు. కనకాంగి కళ్ళు మెరిశాయి. అతని వొంటి వైపు ఆశగా చూసింది. కథ మధ్యలో ఆపి "ఈ జరీ అంచు ఎంత ఉతికినా సాఫీగా రావటం లేదు సంగా!" అంది.

"ఏది చూణ్ణివ్వండి" అన్నాడు సంగడు.

పవిట సగం విప్పి చీర అంచు చేతికిచ్చింది. సంగడు జరీ సరిచేశాడు. సంగడు ముఖం కనకాంగికి చేరువలో వుంది. కళ్ళలో కళ్ళు పెట్టి చూసుకున్నారిద్దరూ. సంగడు కనకాంగిని దగ్గరకు తీసుకుంటే ఏమయ్యేదో తెలియదు.

సంగడు ముద్దు పెట్టుకోలేదు.

కనకాంగి ముద్దివ్వలేదు.

ఇద్దరి కళ్ళలో నీళ్ళు.

---

## సానుభూతి

ఒక కవి తనస్నేహితుడైన ధనవంతుని దగ్గరకు వెళ్ళి ఇలా అడిగాడు— "ఒక అయిదు రూపాయిలుంటే బదులివ్వండి. ఇంట్లో బియ్యంలేవు. గోలగావుంది." అడగాలేక తడబడుతూ అడిగాడు. "నా దగ్గర దమ్మిడీలేదు. డబ్బెక్కడనుంచివొస్తుంది? నాదొడ్లో పండుతూ వుందా? అదికాక నేనిన్నిసార్లివ్వలేను" అన్నాడు ధనవంతుడు.

"నాకెప్పుడిచ్చారు ?"

నువ్వు మరణించిన తర్వాత శిలావిగ్రహానికి ఇవ్వొద్దూ ? ఇప్పుడూ ఇచ్చి అప్పుడూ ఇచ్చి నాకిదేపనా?" అన్నాడు ధనవంతుడు.

కవికి ఆరోజు రాత్రి కలలో, కనిపించినై, తన భార్యా పిల్లలు తిండిలేక ఒక పక్కన ఏడుస్తూ వుంటే, ఒక ప్రక్కన తన శిలావిగ్రహం తయారవుతూ ఉంటుంది. ఆ శిలావిగ్రహానికి డబ్బిచ్చిన ధనవంతుని దాతృత్వాన్నీ, రసహృదయాన్నీ ప్రజలు వేనోళ్ళ కొనియాడుతూఉంటారు.

**LAKSHMI VADAPALLI, M.D.**

Board Certified in Internal Medicine

SPECIALIZING IN DIABETES

*** New Patients always Welcomed

*** Accept Co-Med, Medicare, Pro-Care, Healthways

(201) 821-0873

Located at:

1950 Highway 27
North Brunswick, NJ

CALL FOR HOURS AND APPOINTMENT

WEEKEND AND EVENING HOURS AVAILABLE

## Livingston Pediatrics

(Limited to infants, children & adolescents)

**RAMALAKSHMI YERRAMILLI M.D.**

*****************************************
VISIT OUR NEW OFFICE IN EAST BRUNSWICK, NJ
*****************************************

BY APPOINTMENT

345 LIVINGSTON AVE.
NEW BRUNSIWCK
NJ 08901

(201) 246-7171

85 BRUNSWICK WOOD DR.
EAST BRUNSWICK
NJ 08816

(201) 238-6644

WEEKEND AND EVENING HOURS AVAILABLE

## INDO PAK GROCERIES

(An Indian Grocery Store in Parsippany Area)

FULL LINE OF INDIAN GROCERY
FRESH VEGETABLES EVERY WEEK
AND
VIDEO MOVIES: Telugu, Tamil, Hindi & Malayalam

*****************************************
OPEN SEVEN DAYS A WEEK
*****************************************

Store Hrs: Mon to Sat: 9.30 AM to 7.00 PM
Sun : 9.30 AM to 2.30 PM

+++++++++++++++++++++++++++++++++++++++++++

GREEN HILL SHOPPING CENTER
C/O CARD & GIFT BOX
160 PARSIPPANY ROAD
PARSIPPANY, NJ 07054
(201) 887-4777

## Sari Emporium

**A UNIQUE SARI AND FABRIC STORE**

Serving Central New Jersey

WHERE EVERYDAY IS A SALE DAY

**Save upto 40%**

16 Marconi Avenue
1341 Corner Oak Tree Road
Iselin, NJ 08830
**(201) 283-4768**

§ Exit 131 off Garden State Parkway-Left at light - First Left Turn - Right at the Light Two Blocks and make a left and find the store at the right shopping center.

# ఏక్లా చలో - హరిప్రియ

ఈ ఎండలకు అంతం అంటూ ఉంటుందా?

ఎండిపోయి పగుళ్లు చూపుతున్న ఈ నేల మీద నాలుగు చినుకులు రాలుతాయా?

ఆకులు కదలవు - నిశ్శబ్దం గుబులు పుట్టిస్తుంది. నీడల్లో ఉక్కపోతకు తట్టుకోలేని నిట్టూర్పులు - తడి లేని గుసగుసలు.

ఎప్పుడో ఒకసారి చిన్న అలలాగా గాలి తగులుతుంది. వెచ్చగా...చెంపలకు తగిలి మంటలు పుట్టిస్తుంది. కానిచల్లబరచదు.

దూరం దూరంగా...ఉండుండి నోరెండిన కుక్కల అరుపులు. లారీల చప్పుళ్లు - తిరుగుతున్న మిషన్ చక్రాలు.

అంతా, కరకరలూ -గరగరలూ ప్రాణాలు తోడేసినట్లు.

గౌతమి లేచింది. తలుపు తీసి వాకిట్లోకి వచ్చింది. ఎక్కడా మనుష్య సంచారం లేదు.

పదకొండు కావస్తున్నది. కాస్తయినా చల్లబడదు. లైట్లు జీవం లేనట్లు వెలుగుతున్నాయి.

గాజుపారిన కళ్ల మీద రెప్పలు బరువుగా మండుతున్నాయిగాని నిద్రరాదు.

ఎంతసేపు?

ఎంతసేపని గతాన్ని చదువుతూ కదలని రాత్రిని కదిలించటం?

గతానికి ప్రాణం లేదు...భవిష్యత్తు కనిపించదు.

వర్తమానంలో ఆశలు లేవు.

హాయిగా ఉన్న రోజులు వేళ్ల మీద లెక్కపెట్టితే...

వేళ్లే మిగులుతాయేమో.

చేదుగా నవ్వుకొంది గౌతమి.

దూరంగా, పాట వేడి గాలిలోంచి దూసుకొనివస్తోంది.

"నీలి మేఘాలలో గాలి కెరటాలలో... నీవు పాడే పాటా"

వేపపువ్వు వాసనలాగా, కొండరాళ్ల మీద వాన పడుతున్నట్లు "వినిపించెనీవేళా" బూట్ల కిరకిరలు.

తూలుకుంటూ...రాళ్లు తన్నుకుంటూ...కానుగుచెట్ల నీడల్లో... పెదవుల చివర గొణుక్కుంటూ...

"ఏ పూర్వపుణ్యమో నీ పొందుగా మారీ..."

మత్తుగా బండగా తలుపు తోసుకొని లోపలికి వచ్చాడు సోమూ. బూట్లు అలా పక్కలకు విసిరేసి మంచం మీద అడ్డంగా పడ్డాడు.

అలా మురికిగా చెమటకు తడిసి పక్క మీద దొర్లుతుంటే కంపరంగా ఉంది గౌతమికి.

చల్లనిగాలి...హాయిగా స్నానం చేసి... మెత్తని బట్టలతో, ఆరు బయట చాపవేసుకొని... నిట్టూర్చింది.

పొడుగు చాలని మంచం అటూ ఇటూ కదులుతోంది. ఎండిన పెదవుల్లోంచి పాట ముద్ద ముద్దగా వినబడుతూనే వున్నది.

వేసంకాలపు రాత్రి... ఆవిర్లుజిమ్ముతోంది.

"సోమూ... సోమేశ్వర్... లే"

"నీ చెలిమిలో ఉన్న నెత్తావి మాధురులే..."

"అబ్బ... లేవరా గోల. అర్ధరాత్రి అవుతోంది. లేచి స్నానం చెయ్యి."

ఎర్రబడిన కళ్ళతో "స్నానం...హు...స్నానం" అంటూ వికారంగా నవ్వి పక్కకు తిరిగాడు.

"లేవరా సోమూ. ఆ బకెటులో నీళ్లున్నాయి. లే బాబూ."

సోమూ...పక్కకు తిరిగి పాంటు జేబులో నుంచి పచ్చని అట్టముక్కతీసి,

" ఇదిగో అమ్మా నన్ను పడుకోనియ్యి. నహానానై ఖానానై జానానై..."

గుప్పెట్లోని టికెట్టుని చూసి గౌతమికి కన్నీళ్లు తిరిగాయి. పొద్దున్న ఏదో విసుగులో అందికాని నిజంగా తెస్తాడనుకోలేదు.

ఒకసారి సోమూకేసి చూసింది. ఆ పొడుగాటి ఎర్రటి శరీరం కమిలిపోయింది. మొహమంతా చెమటపట్టింది. ఆ చెమటను డబ్బుగా మారిస్తే ఇదిగో... ఈ టిక్కెట్టు... ఇవాళ... ఉదయం... గుర్తొచ్చింది అంతా.

* * * *

ఆ రోజు ఉదయం లేచినప్పటి నుంచీ నీరసమూ. విసుగూ.

ఎన్నాళ్లని ఈ బరువుమొయ్యటం.

భాష తెలియని చోటు. మనసు పంచుకోని మనుషులు. పై పూతకు నోచుకోని ఇటిక గోడలు అస్తవ్యస్తంగా పరుచుకుపోయిన సామానూ.

ఈ వేడికీ, ఎండకీ తోడుగా ఈ రాక్షసి బొగ్గుపొయ్యిలూ - ఉప్పుడు బియ్యం అన్నం. చపాతీలూ.

"మేరెసప్ నోంకిరాణి ఫిర్ ఆయెగా..."

రాళ్లు అడ్డంపెట్టిన బాత్‌రూంలోనుండి సోమూ పాట.

అర్ధం లేని ఆ పాటలూ, రాగాలూ వింటూ ఉంటే లాగి చెంప పగలకొట్టాలనిపిస్తూ ఉంటుంది గౌతమికి.

విసుగ్గా గోడకేసి తిరిగింది.

పిల్లవాడికి పాలిస్తున్న ఆదివాసి స్త్రీ బొమ్మ. పక్కన వినాయకుడి ఫోటో, కాస్త కిందుగా సోమూ బూటు పట్టుకున్న ఫోటో. కొంచెం పైగా ఎవరిదో సినిమా తార కాలెండరు.

అంతా అస్తవ్యస్తమే.

తనకు తీరికా, ఓపికా రెండూ లేవు.

వాడికా ఆలోచనే రాదు.

"మేరెసప్‌నోంకి రాణి..."

"సోమూ...సోమేశ్వర్"

తువాల తాడు మీద పడేస్తూ కళ్లెగరేశాడు.

"నేను... అన్నయ్య దగ్గరకు వెళ్తానురా."

"ఇప్పుడా? ఈ ఎండల్లో?"

"అవును. నువ్వూరా. పది రోజులు సెలవుపెట్టు. పది రోజులుండి వద్దాం. ఈ ఎండలు తట్టుకోవడం నావల్ల కాదు."

"కాని ఇప్పుడు రైళ్లలో వెళ్లటం మరీ కష్టం గదమ్మా... ప్రతిఏడూ ఉండే ఎండ లేగా! నాకిప్పుడు చావటానికి కూడా తీరికలేదు. నెలాఖరులో ఇన్‌స్పెక్షన్ ఉంది.... ...సింగూ, రంగా ఇద్దరూ అప్పుడే సెలవు మీద ఉన్నారు..."

డ్రస్ చేసుకుంటున్న సోమూని చూస్తే ముచ్చటగా ఉంటుంది గౌతమికి. వీడేనా రాత్రిళ్లు దుమ్ముకొట్టుకొని తూలుకుంటూ వచ్చేది! వేసుకొన్నవి కాకీ బట్టలే అయినా, పాత బూటే అయినా వాడు అలా టక్ చేసుకొని బెల్టు పెట్టుకొని వర్కు షాపుకి వెళుతుంటే దర్జాగా, నిండుగా అనిపిస్తుంది.

ఎప్పుడూ పెదవుల చివర ఏదో పాట గొణుగుతూనే ఉంటాడు.

"ఏమంటావు సోమూ."

"అలాగే చూస్తానన్నానుగా. వారం రోజులకిగాని డబ్బు చేతికి అందదు. కొన్నాళ్ళు ఆగకూడదూ..."

"డబ్బు చేతికి వస్తే మాత్రం మిగులుతుందా వస్తుందా?" — అనబోయిన మాటను పెదవులు ఆపేశాయి.

ఎడంచేతిలో పళ్లెం పట్టుకుని కుడిచేత్తో చపాతి నములుతున్నాడు.

శుచీ శుభ్రమూ, నెమ్మదీ పద్ధతీ ఈ మాటలకు అర్థమే లేదిక్కడ. అంతాతొందరే..

అంతా పరుగులే.

"సోమేశ్వర్..."

"ఊఁ.."

"నువ్వు... ఇంక పెళ్లి చేసుకోవాలిరా."

కొరబోయేటట్లు నవ్వాడు... ఇటుక గోడల్లో నవ్వు వికృతంగా మోగింది.

"నాకెందుకు శిక్షా? ఇది ఏమి పరీక్షా..."

సమయం సందర్భం లేని వాడి ధోరణి గౌతమికి ఒళ్లు మండిస్తున్నది.

"అమ్మా రాత్రి నిద్రపట్టలేదు గదూ. చాలా వేడిగా ఉంది. ఈ నెల పోతేగాని కాస్త చల్లబడదు. పోనీ... సాయంకాలం నువ్వూ, సోనా ఆంటీ వెళ్లి బి.పి. చూపించుకొని రాగూడదూ..."

"ఏమిట్రా నీ వాగుడు? నేననేదేమిటి? నీ వాగుడేమిటి?"

"పోనీలేమ్మా...ఓపిక లేకపోతే ఈ పూట వంట చెయ్యొద్దులే. అక్కడే కాంటీనులో ఏదో తింటాను."

విసురుగా బియ్యం చేట ముందుకి లాక్కుంది.

"లేకపోతే ఏంటమ్మా... పెళ్లాన్ని ఇంట్లో పెట్టి నువ్వూ నేనూ బయట నించుందామా ఈ హవేలీలో. ఇప్పుడు జీతం ఇరవై రోజులకే సరిపోతున్నది. ఇంకా..."

"నువ్వు రోజూ రాత్రిళ్లు ఆ డోసు వేసుకురావటం మానేస్తే..." అనబోయి. మానేసింది.

యాంత్రికమైన బ్రతుకులు. శరీరానికి మించిన శ్రమ. నైట్ డ్యూటీ... ఈ వాతావరణంలో అది తప్పదు. ఇక్కడ అందరికీ అది మామూలే.

"ఓహ నాపెళ్లంట... అహనా పెళ్లంట... అమ్మా ఈ పాట ఏ సినిమాలోదీ? చాలా రోజులైందమ్మా తెలుగు సినిమా చూసి... సావిత్రా భానుమతా పాడింది. అమ్మా... నువ్వు మా అమ్మవు కాదా అమ్మా... ఆ పెళ్లిమాట తీరిగ్గా మాద్దాం కాని సాయంకాలం మసాలా వేసి బటానీ కూర చెయ్యి.ఆ సందీప్‌గాడు వస్తున్నాడు."

"మరే... ఆ సందీప్‌కీ దిలీప్‌కీ కూరలూ పచ్చళ్లూ చెయ్యటానికే నేనిక్కడుంది. నువ్వేమన్నా తగలడు. నన్ను మాత్రం అన్నయ్య దగ్గరకు పంపించు."

సోమూ బాణం లాగా చూశాడు. ఎండ కరకరా పొడుచుకు వస్తోంది.

* * * *

పొగలు కక్కుతూ ఆవిరి విడుస్తూ వచ్చి ఆగింది రైలు.

చాయ్...చాయ్ గరమ్ ఛా...

కేలా కేలా...

కూల్‌డ్రింక్స్, పాన్, సిగరెట్...

ఇండియన్ ఎక్స్‌ప్రెస్, హిందూ...

పగిలిన టీ కప్పుల గలగలలు. పిల్లల ఏడుపులు. అమ్ముకునేవాళ్ల రణగొణ ధ్వనులు.

గౌతమి కిటికీ దగ్గర కూర్చున్నది.

ప్లాట్‌ఫారం మీద సోమూ... సందీప్.

పనిచేసి వాడిన ముఖాలు మరకలు నిండిన బట్టలు - రేగిన తలలు.

ఇంక రేపటి నుంచీ వాడే లేచి చాయ్ పెట్టుకోవాలి. ఎప్పుడు వస్తుందో తెలియని కుళాయిలో నుంచి నీళ్లు పట్టుకోవాలి - ఆ సోనా దీదీకి మన కూరలు చెయ్యడం రాదు. ఏం తింటాడో ఏమో...

అబ్బ... ఈ మనసుకి పట్టిన వాసనలు వదలవు. ఎంత గట్టిగా మూయాలన్నా తలుపులు తెరుచుకొంటూనే ఉంటాయి. హిందీ తెలుగు కలిపి ఖూనీ చేస్తున్నాడు సందీప్. "ఆప్ జల్దీ రా మాజీ... ఆప్ రాకుంటే ఖానానై, సోనాభీనై!"

"ఎవరికి?" సమోసాల పొట్లం అందిస్తూ అన్నాడు సోమూ." ఖానానై. ఆంధ్రా చెట్నీనై మసాలా నజ్జూనై... సబ్‌కుఛ్‌నై. అమ్మా నువ్వలా కిటికీ దగ్గర కూర్చుంటే దుర్గా ఖోటే అదేదో పిక్చరులో..."

"ఆపరా...నీ గోల.కాస్త తిండీ తిప్పలూ చూసుకుంటూ ఉండు."

కళ్లల్లో నిర్లక్ష్యం. పెదవుల మీద నవ్వు... సోమూని చూస్తుంటే కడుపులో ఏదో కలిచేసినట్లుగా ఉంటుంది. ఏదో కసితో బతుకుతున్నట్టు అనిపిస్తుంది. ఒక్కసారి ఉలిక్కిపడ్డట్లు పిచ్చిగా అరిచింది ఇంజన్. రైలు కదిలింది. ఆ కుదుపుకు తూలి సర్దుకున్న గౌతమికి పొగ తప్ప ఇంకేమీ కనిపించలేదు.

సందీప్ సోమూ రుమాలలు ఊపుతున్నారు.

దీపాలు సందడీ— సందీప్ సోమూ అంతా వెనక బడిపోయారు.

కొత్త ప్రపంచంలోకి ప్రయాణం సాగుతోంది.

సాయంకాలాన్ని రాత్రి మింగేస్తున్నది.

సంజ రంగులతో ఆకాశం క్షణానికోసారి మారుతోంది.

ఎన్ని రంగులు? ఎన్ని అనుభవాలు కలిస్తే జీవితం?

కొద్దిసేపట్లో ఏ రంగూ మిగలదు. అంతా చీకటి ముద్ద.

అయినా ఎలాగో చోటు చేసుకొని సన్నగా గీతలాగా జ్ఞాపకాలు మనస్సులోకి చొచ్చుకోకుండా ఊరుకోవు. ఎన్ని చేదు గుర్తులు. ఎప్పటికప్పుడే యాత్ర చెయ్యాలేననిపించడం.

మళ్లీ ఇంకో మజిలీ...

ఏక్‌లా...ఏక్ లాచలో...ఏక్.

సోమూ ఇప్పటికి ఇల్లు చేరుకుంటాడో? కానుగు చెట్ల నీడల్లో...పాట గొణుక్కుంటూ తూలుతూ... రాళ్ళు తన్నుకుంటూ...

విసుగ్గా వుంది గౌతమికి. ఏదీ మరిచిపోనీయదు పాడు మనస్సు.

ఎన్నాళ్ళు... ఇంకా ఎన్నాళ్ళు వీడితో వేగుతాను? ఏదో ఇంక పెద్దవాడి దగ్గరే ఉంటాను.

నాలుగేళ్ళయింది చంద్రాన్ని, సూర్యాన్ని చూసి - బాబాయితో పాటు తన పక్కన పడుకోవాలని పేచీ పెట్టేది చంద్రా. ఇంక ఆ పిల్లలతో బాటే ఉంటాను. హాయిగా మన ఊరూ, మనగాలీ, మన నేలా...

వెలుగులోనుంచి చీకటిలోకీ, చీకటి నుంచి వెలుగులోకి ప్రయాణం చేస్తూనే ఉంది రైలు. టక్ టకాటక్...టక్ టకాటక్.

ఏక్ లాచలో...ఏక్...ఏక్‌లాచలో...

* * * *



"అరె...అమ్మ వచ్చిందే... రైలు ఇవాళ టైముకి వచ్చిందన్నమాట - ఇంకా నాగరాజును పంపించాలనుకుంటున్నాను. తెలిసిన ఊరేగా రావడం ఏమంత కష్టంగాని! ఇంత ఎండల్లో రాకపోతే ఏం మునిగిపోయిందమ్మా. వడకొట్టి ఎక్కడన్నా పడిపోతే మేమంతా హాస్పిటల్స్ చుట్టూ తిరగలేక చావాలి!"

రాముా మాటలకు మనసు కలుక్కుమన్నా కూడదీసుకుంది.

"ఇంతకీ సోముా ఏమంటున్నాడో! ఆ కూపంలోనే ఉన్నాడో? ఇల్లు మారాడో ప్రమోషన్లు అవీ వచ్చే సూచనలు ఏమన్నా ఉన్నాయా లేకపోతే గానుగెద్దులాగా..."

"సరేలెద్దురూ... వచ్చీరాగానే...మీగోల. పెద్ద పెద్ద చదువుకున్న వాళ్లకే ఈ రోజుల్లో దిక్కు లేదు. నాగరాజూసామాను లోపల పెట్టు. మీరు లోపలికి రండి-" కోడలి మాటలు. చంద్రం బాగా పొడుగైంది - దగ్గరకు తీసుకోబోతే, "పో బామ్మా... నేనింకా పసిపిల్లనా ఏమిటి!" అని తుర్రుమన్నది.

సూర్యం కుర్చీ వెనక నిలుచుని "ఎవరీ బూఢీ" అన్నట్టు చూస్తున్నాడు.

కుళాయి కింద హాయిగా స్నానం చేసింది. అబ్బ ఎన్నాళ్ళైంది ఇలా చన్నీళ్ళు నెత్తిమీద పోసికొని!

దేవుడికి దీపం పెట్టివచ్చింది.

అందరూ భోజనాలకు కూర్చున్నారు. ఏవేవో మాట్లాడుకుంటున్నారు. కొడుకు ఏదో ఆఫీసు సంగతులూ, ప్రమోషన్ విషయంలో తనకు జరిగిన అన్యాయం, పైవాళ్ల అహంకారం, కింది వాళ్ల పొగరూ ఏవేవో చెప్పుతున్నారు. కోడలు పెరిగిపోతున్న ధరలూ, పనివాళ్లు పెడుతున్న ఇబ్బందులూ ఏకరవు పెడుతోంది. చంద్రం, సూర్యం క్రికెటూ సినిమా సంగతులు చెప్పుకుంటూ దెబ్బలాడుకుంటూ తింటున్నారు.

గౌతమి చూస్తూ కూర్చున్నది.

"ఏం బామ్మా...నువ్వేం తినడం లేదే? బాగా ఎండ కొట్టిందేమో. బాబాయిని కూడా రమ్మనక పోయావా? చాలా రోజులైంది బాబాయిని చూసి. నాన్న నాకు సైకిలు కొన్నారు. అప్పుడు నువ్వు అన్నావుగా అమ్మాయిలు సైకిలు తొక్కుతుంటే బాగుంటుం దని. సాయంకాలం తొక్కి చూపిస్తాను. కిందటిసారి నువు నేర్పావు చూడు ఆ పాట నేను ప్రేయర్‌లో పాడాను. అందరూ ఎంత మెచ్చు కున్నారో" అంటోంది చంద్రం.

"ఒరే సూర్యం... ఏమిటిరా అలా పిచ్చిక పిల్లలాగా చూస్తున్నావూ- బామ్మరా! చిన్నప్పుడు నువ్వు అన్నం తినటానికి భలే పేచీ పెట్టేవాడివి. అపుడు బామ్మ గోరుముద్దలు తినిపించేది. కిందటిసారి మీరు వచ్చినపుడు చిన్నవాడు గదండీ. ఇంకా కొత్తగా ఉంది. వీడు క్రికెట్ బ్రహ్మాండంగా ఆడతాడండీ. ఎన్ని ప్రైజులు కొట్టేశాడో! ఒరే నీ బూటు చూపించరా బామ్మకు...మీ అబ్బాయి ఫ్రిజ్ కొన్నారు చూశారా? పెరుగు చల్లగా ఉంది. ఇంకొంచెం వేసుకోండి. అసలే వేడి చేసి వుంటుం ది." అంటోంది కోడలు.

"అమ్మా...నీ వంట్లో కులాసాగా ఉందా... మందులు ఏమన్నా వేసుకుంటు న్నావా? కిందటిసారి కంటె మరీ నీరసంగా కనిపిస్తున్నావ్... అమ్మా రేపు పులిహోర చెయ్యమ్మా వసంతకు ఎన్నిసార్లు చేసినా ఆ రుచి రావడం లేదు -పక్కన విశ్వేశ్వరా లయంలో సాయంకాలం గీతోపన్యాసాలు జరుగుతున్నాయిట. ఓపిక ఉంటే సూర్యాన్ని తీసుకొని వెళ్లు. వసంతా అమ్మకు ఆ ఫాను కింద మంచం వేయించు. సూర్యం బామ్మతో కబుర్లు చెప్పు. వస్తానమ్మా. సాయంకాలం తొందరగా వస్తాలే! అన్నట్లు వాసుతో చెప్పాలి నువ్వు వచ్చినట్లు..."అంటున్నాడు కొడుకు.

ఏదో గల్లుమని శబ్దం అయింది. గౌతమి కళ్లు తెరిచింది. కొడుకూ పిల్లలూ ఎప్పుడో లేచి వెళ్ళిపోయారు. కోడలు గిన్నెలు సర్దుతోంది. భారంగా నవ్వుకుంది గౌతమి. బతుకంతా కలలే - ఈ కలలకు మాత్రం కరువు లేదు.

* * * *

సాయంకాలం పొద్దు వాలుతోంది.

చెట్లకు నీళ్లు పెట్టినట్టున్నారు. అంతా చల్లగా హాయిగా ఉంది.

సందులో మంచం వేసుకొని భారతంలో పద్యాలు చదువుకుంటోంది గౌతమి.

చాలా రోజులైంది తెలుగు పద్యాలు చదువుకొని. తెలుగు నేల మీదకు వస్తేగాని తెలుగు పద్యాలు జ్ఞాపకం రావుగాబోలు.

మల్లెపందిరి దగ్గర మాటలూ, నవ్వులూ వినిపిస్తున్నాయి.

చంద్రం, దాని స్నేహితులూ గాబోలు మాట్లాడుకుంటున్నారు.

అలా ఎదిగిన ఆడపిల్లలు మాట్లాడుకుంటూ సెలయేరులా గలగలా నవ్వుకుంటూ ఉంటే ఎంత ముచ్చట గౌతమికి.

చిన్నప్పుడు జానకీ, చారుమతీ, వెంకటలక్ష్మి తనూ ఇలాగే గంటలకు గంటలు మాట్లాడుకొనేవారు. కృష్ణశాస్త్రి పాటలూ, విశ్వనాథవారి పద్యాలు, వివేకానంద సూక్తులూ చిన్నచిన్న తెల్ల కాగితాల్లో అందంగా వ్రాసుకొనేవారు. అచ్చులో చూడటం కంటే అలా వ్రాసుకోవటం ఎంతో బాగుండేది. జానకికి శ్రీశ్రీ అంటే చాలా ఇష్టం. మరో ప్రపంచం మరో ప్రపంచం కదిలిందీ..దాని గొంతులో ఏదో పదునుండేది.

తనకూ, చారుమతికీ పద్యాలంటే ఇష్టం.

జానకికి అవి ఏమీ నచ్చేవి కావు. "అబ్బా అదేం పద్ధతినే. మగవాడు కనిపించగానే ఎక్కడివాడో అంటూ వెంటబడటం. ఐ డోంట్ లైకిట్. కదిలేదీ కదిలించేదీ కావాలోయ్ అన్నారు శ్రీశ్రీ..."

"మరి ఇది కదిలించిందిగా!"

"కదిలించబట్టేగా నువ్వు బాగుండలేదంటున్నావు!"

ఎక్కడో నలభై ఏళ్ళనాటి జ్ఞాపకాలను కొత్త గొంతు మూసివేసింది.

"అప్పుడు నేనేం చేశానో తెలుసా చంద్రా. మా ఆడపడచు పెళ్ళి. ఇల్లంతా చుట్టాలు. వాళ్ల మాటలు పరమబోర్. మా గదిలో మా మంచం మీద చిన్నపిల్లాడిని ఎవరినో పడుకోబెట్టారు. మా వారు ఇంకో పక్కగా పడుకున్నారు. ఆ పిల్లవాడిని లాగి గది అవతల పడుకోబెట్టి తలుపు బిగించుకున్నాను. అందరి బట్టలూ, సామానూ అదే గదిలో ఉన్నాయి. ఇంక చూసుకో వాళ్ల గోల... .."

చంద్రా దాని ఫ్రెండ్స్ అదే అభ్యుదయం అన్నట్లు నవ్వుతున్నారు.

"మీ వారేమీ అనలేదూ అప్పుడు?"

"మా వారా? అంటే నేనూరుకుంటానా? ఎవరో తలుపు కొడితే లేచి బయటకు వెళ్లిపోయారు. మరీ మంచిదని హాయిగా పడుకున్నాను"

"విమల పెళ్లవగానే మారిపోయిందే. "పెద్ద పేరక్క అయింది"అంటోంది" ఇంకో అమ్మాయి.

"చాలా ఇంటరెస్టింగ్‌గా ఉందే నీ సంగతి. ఇంకా చెప్పు-"ఈ మాటలు అంటున్నది చంద్రం-గౌతమి ఉలిక్కిపడింది.

"కన్నవాళ్లకు అందరూ ఒకటే గోంగూరా అంటారు గాని నేను వస్తే ఒప్పుకోనే! మా బావ వేధించుకు తింటాడని మా అక్కకు టి.వి.కోసం రెండువేలుఇచ్చారు మా నాన్న. ఈయనకు నోట్లో నాలుకలేదు గదూ. వాళ్లు ఎంచక్కా తప్పించుకుంటు న్నారు. ఏమన్నా అంటే అప్పులూ బాధలూ అంటారు. ఈయనే మో 'వాళ్లను అడిగేది ఏమిటి? మనమే కొనుక్కుందాం' అంటారు. నేనుమాత్రం అక్కలాగా పుట్టలేదా ఏమిటి! అసలు మా ఆయనే మా బావ కంటే పెద్ద ఉద్యోగం చేస్తున్నారు. అయినా కట్నం తక్కువే తీసుకున్నారు. 'ఈసారి నాకూ రెండువేలు ఇస్తేగాని కదలను' అంటున్నాను. సరే-అమితాబచన్ పిక్చర్ ఆడుతోంది లక్ష్మీటాకీస్‌లో. వెళదామా భలేగా ఉన్నాడుట అమితాబ్..."

కాస్త ఇవతలకి వచ్చింది గౌతమి. మా బామ్మ అని పరిచేయం చేస్తుందేమోనని చూసింది.

"మీరంతా మా చంద్రం స్నేహితులా అమ్మా. నేను చంద్రం బామ్మను. మా చిన్నబ్బాయి దగ్గర ఉంటున్నాను. తెలుగు మాటలు వినిపించి ప్రాణం లేచివచ్చినట్టు కనిపించి మిమ్మల్ని చూద్దామని ఇలా వచ్చాను. మీరంతా ఎంచక్కా కాలేజీలో చదువుకుంటున్నారా. నాకు మీలా చదువుకొనే అమ్మాయిలను చూస్తే ఎంతో సరదాగా ఉంటుంది" అని తనే కలుగచేసుకొని మాట్లాడింది.

"నేను చదువుమానేసి మ్యారేజి చేసుకున్నానండీ. వీళ్లిద్దరూ మాత్రం కాలేజీలో చేరారు. మేమంతా హైస్కూల్లో క్లాసుమేట్సుము" అంది విమలఅన్న అమ్మాయి.

"బాగుందమ్మా. చిన్నతనంలోనే పెళ్లీ సంసారం ముచ్చటగా వుంది. పూర్వపు రోజులయితే అవి పెట్టలేదనీ, ఇవి ఇవ్వలేదనీ అమ్మాయిలూ, అల్లుళ్లూ అలిగేవారు. ఇప్పుడు అంతా కష్టం సుఖం తెలుసుకుంటున్నారు. అమ్మ చేతి భోజనం కమ్మగా నాలుగు రోజులు తినివెళ్ళాలి.

కానీ వాళ్లను కానుకలనీ, అవనీ బాధపెట్టడం, భయ పెట్టడం ఈ కాలం అమ్మాయిలకు నచ్చవు. పెద్దదాన్ని గదూ. మీతో మాట్లాడుతుంటే నాకు మళ్లీ చిన్నతనం వచ్చినట్లుగా వుంది. చంద్రా. ఇదివరకు జుట్టులేకపోయినా పూలజడ వెయ్యమని పేచీ పెట్టేదానివి. ఇప్పుడు వేయించుకుంటావా."

"ఇంత పెద్ద దాన్నయ్యాక పూలజడ ఏమిటి బామ్మా!"

విమల "వస్తానే చంద్రం మళ్లీ ఒకసారి వస్తాలే" అని వెళ్లిపోయింది.

బరువుగా కదిలింది గౌతమి. చంద్రం చిన్నప్పటి నుంచీ క్లాసు ఫస్టుగా రావాలని తనెంతో తంటాలు పడింది. అదీ చాలా తెలివైనదే. ఎన్ని పుస్తకాలో, ఎన్ని కథలో తనే చదివి వినిపించేది. ఇప్పుడు తన ప్రమేయమే అక్కర్లేదు. పోనీ ఈ తరం ఎటువైపు ఎళ్లుతోంది?

సూర్యం వరండాలో ఇంగ్లీషు పాఠం చదువుతున్నాడు. వాడు ఇంగ్లీషు టకటకా మాట్లాడాలని వాళ్లమ్మ తాపత్రయం.

"సూర్యం...ఇంగ్లాండ్ అనకూడదురా,ఇంగ్లండ్ అనాలి. ఈజ్ అని అలా పలక్కూడదు.""మాది ఇంగ్లీషు మీడియం కాన్వెంటు తెలుసా. మా టీచర్ ఇలాగే చెప్పింది"అన్నాడు వాడు తలబిరుసుగా.

నవ్వింది గౌతమి."ఇప్పుడంటే తల నెరిసి మొహం ముడుతలు పడి ఇలా ఉన్నాను గాని ఆ రోజుల్లో నలభై ఏళ్లకిందట ఎసెసెల్సీలో ఈ జిల్లాకి ఫస్టుగా వచ్చానురా. మీరూ మీ చదువులు నాకు తెలీదూ" అనాలనుకుంది గాని అనలేదు.

''మీరు భోజనం చెయ్యండి. మీ అబ్బాయి ఆలస్యంగా వస్తారేమో.''

''నువ్వో...పిల్లలో!''

''నేనూ సూర్యం తినేశాము. నాకీ మధ్య ఆలస్యంగా తింటే అరగటం లేదు. చంద్రం దాని ఇష్టం వచ్చినపుడు తింటుంది.''

మాట్లాడకుండా భోజనానికి లేచింది గౌతమి.

చంద్రం అంటోంది-''మాడమ్మా, బామ్మ నేనూ మా ఫ్రెండ్స్ ఏదో మాట్లాడుకుంటుంటే మధ్యలో కల్పించుకొని ఏదో మాట్లాడుతుంది. విమలకు కోపం వచ్చి వెళ్ళిపోయింది. బామ్మను లోపలే కూర్చోమని చెప్పమ్మా.''

''పోనిద్దూ...మళ్లీ మీ నాన్న వింటే ఆవిడమీద కేకలేస్తారు. ఆయనకసలే ఇలాంటివి నచ్చవు. నాలుగు రోజులు ఉండిపోవడానికి వస్తే నాన్నచేత కేకలేయించామని అందరూ అనుకుంటారు. రాళ్లూ కొండల్లో ఉండి వచ్చిన వాళ్లకి సిటీ మర్యాదలేం తెలుస్తాయి? అక్కడ అందరూ లొల్లాయి పదాలు పాడుకుంటూ... మాజీ మాజీ అని కూడా కూడా తిరుగుతారు. ఆ కొంపల్లో కోళ్ళుకూడా వుండవు. అలవాట్లు ఎక్కడికి పోతాయి?''

ఇంక వినదలుచుకోలేదు గౌతమి.

రాత్రి అయింది. గాలి చల్లగా ఉంది. మెత్తని పరుపూ, తెల్లని దుప్పటీ.

కానీ గౌతమి మనస్సుమాత్రం తాపంతో ఉడుకెత్తుతోంది.

చంద్రం బామ్మ ఎవరూ మీలో ఒక మనిషేగా. ఎందుకూ మీలో కలుపుకోరు? మీకు నచ్చకపోతే సరాసరి నా దగ్గరికి వచ్చి ''బామ్మా అలా మాట్లాడకు. వాళ్లకు కోపం వస్తుంది'' అని చెప్పవచ్చునుగా.

నేటి వ్యష్టి జీవనం ఇంకో మనిషి ఉనికినే సహించదు గాబోలు.

స్కూటర్ చప్పుడు. కాలింగ్‌బెల్ మోత. ముద్దగా మత్తుగా మాటలు.

''ఏరా రామూ ఆలస్యం అయిందే. వసంత పడుకున్నట్లుంది. నేను వడ్డిస్తారా. కాళ్లూ చేతులు కడుక్కుంటావో, స్నానం చేస్తావో!

''కాళ్ళూ చేతులూ... నాకొళ్ళేవో.. ఇవిగో బూట్లున్నాయిగా, కాళ్ళూ ఉంటాయి ఎక్కడో, అమ్మా ఆ మంచంకింద ఉన్నాయేమో చూడు-''

అర్థం అయింది గౌతమికి.

''మీరేం వడ్డించక్కర్లేదు పడుకోండి. కాసేపున్నతర్వాత ఆయనే పెట్టుకు తింటారు కావాలంటే. అన్నీ అక్కడేఉన్నాయి''. అంది వసంత కసిరినట్లుగా.

తెలుసుకోలేని తెలివితక్కువది కాదు గౌతమి.

ఇదీ నాగరికత.

*** ** ***

''ఇదిగో వసంతా! ఈ రోజు రాత్రి మా కంపెనీ మానేజరుకి డిన్నరు మనింట్లోనే. ఐదారుగురు వస్తారేమో. ఏంకావాలో చెప్పించు.''

''ఈ డిన్నర్లు ఇవ్వటమే సరిపోతోంది గాని ప్రమోషన్ రావటం కనిపించడం లేదు. ఒక్కసారికి నాలుగైదు వందలు అవుతోంది...''

''నోరు ముయ్యి.. ఏదో నీ బాబుగాడిసొమ్ము పెడుతున్నట్టు.. ఎప్పుడూ ఏడుస్తూనే చేస్తావు... అందుకే--''

లోపలికి రాబోతూ గౌతమి ఆగిపోయింది.

ఇలా మాట్లాడుకోవటం సంస్కారం.

కొడుకు గొంతు మారింది.''స్వీట్సు కావాలంటే నాగరాజును పంపించి తెప్పించు. మామూలు పార్టీయేలే. మా మేనేజర్ అర్థడాక్కు.''

ఎందుకురా అలా రహస్యంగా నానుండి దాచాలనుకుంటారు. నన్నూ మీలో కలుపుకోండి. ఎందుకు నన్ను దూరదూరంగా ఉంచుతారు. మీలో ఒకరిగా ఎందుకు అనుకోరు! ఏ తల్లి అయినా కొడుకును ఏమని అడుగుతుంది? తరాల అంతరం కావచ్చు. తనకేమీ ప్రత్యేకత ఇమ్మని అడగటంలేదు. ఒక మంచిమాట, మామూలు పిలుపు!అదే బ్రహ్మాండం అయిపోతోంది....

రామూ, రామేశ్వర్ ఎన్నిసార్లు నీకూ, నీ స్నేహితులకూ బొబ్బట్లు అవీ చేసి పిక్నిక్కులకు పంపించానురా! ఇవాళ నా ఫ్రెండ్స్ వస్తున్నారు, ఏం చేస్తే బాగుంటుందో చెప్పలమ్మా. నువ్వూ నార్తులో కొత్తస్వీట్సు ఏమన్నా నేర్చుకున్నావా? వసంతా నువ్వూ కలిసి అన్నీ చూసుకోండి అనకూడదురా?

మూలుగుతున్న మనస్సును జోకొట్టింది.

''అమ్మాయ్ వసంతా, ఆ కూర తరిగి ఇస్తాను ఇలా ఇవ్వమ్మా, నువ్వు ఇంకోపని చూసుకో?''

''ఎందుకండీ! మీకు శ్రమ. ఇది ఎప్పుడూ ఉండేదే - లక్ష్మమ్మ తరిగిఇస్తుంది లెండి''

''లక్ష్మమ్మా నేను పూరీలు వత్తి ఇస్తాను, నువ్వు వేయించు!''

''అమ్మో, అమ్మగారు కోప్పడతారు. పెద్దవారు మీ చేత చేయిస్తున్నా. మీరు వెళ్ళి పడుకోండి.''

''చంద్రా, నేను డిన్నర్ సెట్టు కడిగి ఇస్తాను. నువ్వు తుడిచి బల్లమీద పెట్టు ఏం?''

''వద్దు బామ్మా. ఇది చాలా ఖరీదయిన సెట్టు నాన్న కలకత్తా నుండి తెప్పించారు. జారవిడిచావంటే.. అయినా ఇదంతా నీకెందుకులే వెళ్ళి హాయిగా కూర్చో''

''రామూ వచ్చావురా.ఏమిటవీ జీడిపప్పులా! ఇలా ఇవ్వు - ఎండలో తిరిగి వచ్చినట్టు న్నావు, కాఫీ కలిపి ఇవ్వనా...''

''అబ్బబ్బ నువ్వు ఊరికే కూర్చోమంటే వినవుగదా, నీకెందుకమ్మా ఇదంతా, వసంత చూసుకుంటుందిగా.''

''పెద్దమ్మగారిచేత అమ్మగారూ అయ్యగారూ ఒక్కపని చెయ్యనివ్వరు. ఎంత అదృష్టం, రామా కృష్ణా అంటూ కూర్చోవచ్చు'' అంటున్నాడు నాగరాజు..

ఇదివరకు అత్తలూ కోడళ్ళూ సూటిపోటీ మాటలతో, దెబ్బలతో హింసించుకొనే వారుట.

ఇప్పుడు?

నాగరికంగా మూగగా ఒకరిపొడ ఒకరు గిట్టకుండా మౌనయుద్ధం చేస్తున్నారు.

కోడలు స్త్రీ సంక్షేమ శాఖవారు నడిపే క్లబ్బులో మెంబరు. స్త్రీ స్వాతంత్ర్యం, అభ్యుదయం, సమాన హక్కులు, ఆర్థిక సమానత్వం అని రేడియోలో అక్కడా ఉపన్యాసాలు ఇస్తూఉంటుంది.

పిల్లలు అంటే భావిభారత పౌరులు. మన దేశపు పునాది రాళ్ళు అని గొంతు చించుకొని చెప్పతూ ఉంటుంది.

వాళ్ళ దృష్టిలో స్త్రీలు అంటే నడివయసులో అందంగా ఉండి, సినిమాకు టికెట్టు దొరకలేదనో, మాచింగ్ జాకెట్టు ఎంత తిరిగినా కనపడలేదనో, పాలు పిల్లితాగి పోయిందనో బాధపడే పీడితులూ తాడితలూ.

పిల్లలు అంటే నీటుగా కాన్వెంటు డ్రెస్సులో, ముద్దుముద్దుగా ముప్పైమూడు తప్పులతో ఇంగ్లీషు మాట్లాడేవారు భావి పౌరులు.

తల నెరిసినవాళ్ళూ, శరీరం ఒంగినవాళ్ళు స్త్రీలు కారు, వాళ్ళకు హక్కులూ అక్కర్లేదు.

''ఎందుకు? ఓ మూల కృష్ణారామా అనుకోక?'' అని తేలిగ్గా అనేస్తారు.

రాళ్ళుమోస్తూ చింపిరి తలలూ, చిరిగిన బట్టలలో ఉండే పిల్లలు కాదు భావిభారత పౌరులు.

వెనక తప్ప ముందులేని ముసలితనంలో నాలుగు మాటలు చెప్పటం,'ప్రకృతి సహజంగా నీ శక్తి తగ్గిందికాని నీవూ మాలో ఒకరివే, నీ అనుభవంతో మాలో బలం కలిగించు...ఈ ఉద్దేశం ఎవరికీ ఎప్పుడూ రాదు.

*** ** ***

పదిహేను రోజులూ రంగులరాట్నంలో తిరుగుతోంది గౌతమి.

తన మాట అలా ఉండనీ..

ఎవరికీ ఏ విలువలూ కనిపించటంలేదు.

పై ఆఫీసర్లను ఎలాగైనా మంచిచేసుకొని పైకి పోవాలి అనుకునే కొడుకు ఎక్కడో వేల మైళ్ళ దూరంలో చాలని జీతంతో తమ్ముడు ఎలా బతుకుతున్నాడో ఆలోచించడు. వాడూ తనతో బాటే పుట్టినవాడని ఏనాడూ అనుకోడు.

తనకున్న హోదా నలుగురిలో ప్రదర్శించాలన్న తాపత్రయంతప్ప ఇంకేమీ అక్కర్లేని కోడలు.

తమ డ్రెస్సులూ, వస్తువులూ, పిచ్చికబుర్లూ, కష్టపడకుండా ఎలా మార్కులు కొట్టెయ్యాలా అని చూసే పిల్లలూ-

ఏ లక్ష్యమూ లేకుండా అలా ప్రవాహంలో కొట్టుకుపోయే పూచిక పుల్లలు.

'ఒరే!ఆ రోజుల్లో మేం ఏటికి ఎదురీదాంరా, హరిజన స్నేహితుడిని ఇంట్లోకి రానివ్వలేదని మా అన్నయ్య భోజనంమానేశాడు - పదిహేనేళ్ళ వయస్సులో అందరూ నిద్రపోయిన తరువాత లాంతరు పెట్టుకొని చదివి ఫస్టుక్లాసులో పాసయి మీ ఇద్దర్నీ చదివించాను. కులాలు, మతాలూ, ఈ తేడాలు పెళ్ళిళ్ళకూ, పంక్తి భోజనాలకూ ఉండేవేమోకాని మా మనసుల్లో ఎలాంటి భేదం ఎరగం. కోటమ్మ పురుటిమంచం దగ్గర కూర్చుంటేగాని మా కాన్పులు పూర్తయ్యేవి కావు. కోటమ్మ ఏ కులమో మాకు తెలీదే! ఆచారి మామయ్య బాలింతను తాకి నాడి చూస్తేగాని పత్యం తినేవాళ్ళు కాదు. వంట చేసే సుబ్బమ్మత్త మా అందరికీ అత్తయ్యే - ఆవిడకు నడుంపట్టితే కాపడం పెట్టేదాన్ని. కులాలు మతాలు లేవని గంగవెర్రులెత్తుతున్నారుగాని అంతకంటే గొప్ప తేడా, కుళ్ళూ మీ మనసుల్లో నాటుకొనిపోయాయి.

మావి బూజుపట్టిన భావాలు! మీవి? సోమరితనం పెంచుకోటానికి,పనివాళ్ళచేత పని చేయించుకోవటానికీ 'మాకేం తేడాలేదు' అంటూ ఆ నాగరాజుచేత నీళ్ళు తెప్పించుకు తాగుతున్నారు. సరే బాగుంది.వాడు 'జ్వరంతో కొడుకు చస్తున్నాడయ్యా పది రూపాయిలు ఇమ్మంటే నానా తిట్లూ తిట్టాడు మీ నాన్న-పై అధికార్లకు

MATRIMONIALS:

M401: For a Vysya Gentleman, 26 yrs., 5'4", MBBS, living in India; from US PR/CT Girls. Please Call Mr. Murthy (216) 779-4963

M402: For a Brahmin Gentleman, 27 yrs. 5'4" MD, living in India; from US PR/CT girls. Please call Mrs. Lalitha (508) 681-0757

M903: For a 27 yrs. Telugu Vydeeki Brahmin, 5'6" tall, well employed in US; from Nn- Koundinyasa girls. Write to address below

M1001: Uncle invites for a 29 yr engineer working in India; from US PR/CT girls. Recently completed special training in Canada. Please call Rao Kattoju (201) 529-1237

M1201: Parents seek alliance from Non-Bharadwaj Niyogi Girls 25-28 yrs. Tall, Home-loving for their son, 32 yrs. 6' tall, fair & Handsome, presently working in reputed US Firm. Early Marriage expected: Contact: (412) 279-3136.

F401. For Andhra Vysya girl, 27 yrs, fair looking, M.Tech(EE), working in India; from US imigrnt/ctzn gentlemen. Please call Mrs.Murthy (216)779-4963.

F902. Sister looking for prof. below 45 yrs men for S.Indian physician, well settled, US citizen, 40 yrs never married. Call Chandra at (718)447-3192 .

F903. Sister invites for a telugu speaking S.Indian girl, 20 yrs, 5'4", doing BS in US, PR, from telugu prof. boys. Call Chandra at (718)447-3192.

FD04. Parents invite- for attractive, well educated daughter, 29 from US PR/CT Andhra Brahmin prof'nls. Please call (201)248-1436.

F904) For a bright attractive lady, 34 yrs, PR of US, innocently divorced within days; From Brahmin Profnls. Call (201)539-6504.

F905) For a bright attractive girl, MD, lvng in India, 5'2" tall, 27 yrs; From US PR/CT Engg/Doctors. Call Mrs.Rao (504)392-3326.

**************************************************

Matrimonial enquiries & information may be sent to: TFAS - MS, One Woodlake Dr, Piscataway, NJ 08854.

PLEASE NOTE THAT NEITHER TFAS, TELUGU JYOTHI NOR ANY OF IT'S MEMBERS ARE RESPONSIBLE FOR ANY CONSEQUENCES RESULTING OUT OF THIS COLUMN.

We appreciate a note if any of the above ads are to be discontinued. For immediate relatives of TFAS members, we publish upto six mnths free. After this period, a $10 service fee per insert for next three months is charged. For non-members of TFAS, a fee of $5 per insert/per month will be charged.

**************************************************




RENEW YOUR MEMBERSHIP

వందలకు వందలుపెట్టి మేపే మీ నాన్న.

ఎండలో రిక్షాతొక్కి చెమటలు కక్కే ఆ దౌర్భాగ్యుడితో గంటసేపు బేరం చేస్తారు.

ఒక్క రోజు సెలవిమ్మని అడిగితే లక్ష్మమ్మను బయటకు పొమ్మంది మీ అమ్మ.

ఇదిరా మీ సామ్యవాదం, మీరు వట్టి అవకాశవాదులురా, మీకేవిలువలూ లేవు.

ఇప్పటికీ నా మనసులో నలుగురినీ పిలిచి సమానంగా కూర్చోబెట్టి తలోముద్దా పెట్టగల శక్తి ఉందిరా.

శరీరంలో శక్తి ఉడిగిపోయింది. కాని ఈ దేశమే నేను. నేనే ఈ దేశం. ఎప్పటికి తెలుస్తుందిరా దౌర్భాగ్యుల్లారా! మీకీ సంగతి!

***   **   ***

"రామేశ్వర్"

పేపర్ చూసుకుంటున్న కొడుకు తలెత్తాడు.

"నాకు టిక్కెట్టు తెప్పించరా, సోమూ దగ్గరకు వెళ్తాను!"

"అప్పుడేనా? ఇంకా నాలుగు రోజులుంటావనుకున్నానే!"

అంతేగాని 'ఎక్కడికమ్మా వెళ్ళటం? పెద్దదానివయ్యావు ఇక్కడే పిల్లలతో ఉండు' అనడు.

"సోమూను వీలుచూసుకొని ఒకసారి వచ్చి వెళ్ళమను. ఎంతసేపూ ఆ స్నేహితులనీ అదనీ ఆ వచ్చిన నాలుగు డబ్బులూ తగలేసుకోవద్దను. ఇదిగో వసంతా ఇలారా, అమ్మ వెళతానంటోంది---"

"అప్పుడే తొందరేమొచ్చింది. ఇంకా ఎండలు తగ్గలేదుగా! మొన్ననేగా వచ్చారు! పది రోజులుండి..."

"లేదమ్మా సోమూ ఒక్కడే వండుకుతినాలి. ఏదో ఓపికున్నన్నాళ్ళూ చేసిపెడితే"

"అవును. అదీ నిజమేననుకోండి. తొందరగా గంతకుతగ్గ బొంతను చూసి ముడిపెట్టండి. లక్ష్మమ్మా, పెద్దమ్మగారి బట్టలు ఉతికి ఇస్త్రీ చెయ్యి."

సాయంకాలం పొరుగు ఇల్లాలుతో అంటోంది కోడలు. "మా అత్తగారు వెళ్ళిపోతానంటున్నారు. ఎంత చెప్పినా వినటంలేదు. మేం ఎంత బాగా చూసినా ఆవిడ ప్రాణం అంతా చిన్నకొడుకు మీదే. ఇక్కడేం తక్కువ చెప్పండి. లంకంత ఇల్లూ, పనివాళ్ళూ, నెత్తిమీద పెట్టుకునే కొడుకూ.."

"అవునమ్మా దేనికయినా పెట్టిపుట్టాలి!" అంటున్నది పొరుగావిడ.

'అవును. అదీ నిజమే! పెట్టిపుట్టాలి.'

***   **   ***

ప్రభా, పత్రికా, వీక్లీ..

లిమ్కా, గోల్డుస్పాట్,...

వేడిగా ఆవిరి విడుస్తూవచ్చింది రైలు. కిటికీదగ్గర కూర్చున్నది గౌతమి. టీ కప్పుల గలగలలు - పిల్లల ఏడుపులు- మామిడిపళ్ళ వాసనలు.

ప్లాట్‌ఫారం మీద రామూ, నాగరాజు.

"సోమూను అడిగానని చెప్పమ్మా.. వైరు ఇచ్చాకే. నాకు క్లబ్బులో మీటింగుంది. వెళ్ళగానే ఉత్తరం వ్రాయి-"

రైలు కదిలింది.

చీకట్లోంచి వెలుగులోకి - వెలుగులో నుండి చీకట్లోకి ... మళ్ళీ మళ్ళీ..

కానుగుచెట్ల నీడలు ఊగుతూ రాళ్ళు తన్నుకుంటూ వచ్చే సోమూ.

ఇటిక గోడలూ - అస్తవ్యస్తంగా సామానూ మసాలా బటానీ కూరా.. ఏముందీ?

ఇక్కడ తంతే అక్కడ... అక్కడ తంతే ఇక్కడ?

సంజ వాలుతోంది. చీకటిపడేలోగా ఎన్ని రంగులు? ఎన్ని రంగులు?

చివరికి అన్నీ కలిసిన చీకటి ముద్ద.. వెలుగులోంచి చీకటికీ - చీకటిలో నుండి వెలుగులోకీ.

రైలు వెళుతూనే ఉంది. టక్ టకాటక్-- టకాటక్--ఏక్ లాచలో.

ఏక్ - ఏక్ లాచలో...

TEASERS!

1. In what country where peaches originated in?
2. What city in the U.S has the most snow falls per year?

— Anu Kattoju
Mahwah - NJ

(ANSWERS on P.37

# Mukkavilli & Company, P.C.

## Certified Public Accountants

- Audits, Reviews & Compilations
- Financial Planning
- Tax Planning
- Minimizing Personal and Business Taxes
- Tax Return Preparation for Individuals, Partnerships and Corporations
- Computerized Accounting Services
- Small and Emerging Business Services

143-02 Laburnum Avenue
Flushing, New York 11355
(718) 358-4361

CONVIENIENT **ONE STOP** SHOPPING

VISIT Sugar Tree Plaza-Oak Tree Rd. Edison, N. J.
& FIND EVERYTHING YOU NEED FOR YOUR TRAVEL TO INDIA.

**VIRANI JEWELER'S**

WEDDING SETS • NECKLACES
BRACELETS • BANGLES •
CHAINS • RINGS • TOPS

24kt GOLD BARS, COINS,
BANGLES, KARAS & CHAINS

*All our products are fully guaranteed!*

548-4111

**Jesal Sari**

LATEST IN FASHION
SARIS
PUNJABIS
MENS SUITING
30%-50% off
ON SELECTED ITEMS

548-4110

**EDISON APPLIANCES**

House of 110/220 Volt Appliances
Digital Tape Conversion Lab.
PAL-NTSC-SECAM & Vice Versa
Special:$18.99 per Tape.

494-8040

**DIRECTIONS: FROM N.J. TURNPIKE, RT 1&9 & RT 287** Go to Parkway, then get off on Exit 131 Right turn (Rt 27 South) > Traffic light, right turn > 1st light left>Pass Shop Rite traffic light, drive about ¼ mile on right side, SUGAR TREE PLAZA

1692 Oak Tree Road Edison, NJ

# కామాక్షి-కొత్తచీర....

కామాక్షి మనసు మంచిది.... చాల మంచిది. స్నేహితురాళ్ళంతా కొంచెం 'భోళా' మనిషి అని కూడా అంటారు. చదువులో ఫస్ట్ క్లాసులు రాకపోయినా మీడియమ్ స్టాండరులో ఓపట్టా పుచ్చుకుంది ప్రక్కనే టైపు, షార్ట్ హ్యాండ్ కలుపుకొని ఓ పెద్ద కంపెనీలో ఓ చిన్న ఉద్యోగం సంపాయించి, ఆ తర్వాత ఓ మనసున్న "మనిషి"ని అతి నిరాడంబరంగా పెళ్ళి చేసుకుంది.

చేయి, చేయి కలిపితే "దోసిలి" అయినట్లు ఓ చిన్న యింట్లో ఆ నవ దంపతులు ముచ్చటైన కాపురం పెట్టి గుట్టుగా కాలం గడపసాగారు వీధివారంతా వారిని చూసి "మంచి జంట" అనుకున్నారు.

ఓ ఆదివారం ఉదయం తలంటి పోసుకొని కురులు చిక్కు తీస్తున్న కామాక్షి చెవుల్లో వీధినుంచి ఓ మైకు పాట గింగురుమంది—"చీరగట్టి సింగారించి..." అర క్షణంలో పాట ఆగి వెంటనే ఓ దండకం వినవచ్చింది "మహిళలకు శుభవార్త! నగరంలోని "సంతర్ మంతర్" ప్యాలెస్‌లో "అంతర్" గ్రూప్‌వారి చీరల ఎగ్జిబిషన్ జరుగుతూంది వెల బజారు ధరలో మూడోవంతు మాత్రమే! తప్పక విచ్చేయండి.... మీకే తెలుస్తుంది...."

మైకు బండి ముందుకు సాగిపోయింది. కామాక్షి కళ్ళు మెరుస్తూ భర్తవైపు చూశాయి. తను నవ్వుముఖంతో తలాడించాడు. అంతే సాయంకాలం చల్లబడగానే "సంతర్ మంతర్" దారి పట్టింది.

ప్యాలెస్ లోపల అడుగు పెట్టింది కామాక్షి మిరుమిట్లు గొలిపే వెలుగులో జిగేల్ జిగేల్ మనే చీరలు!

చుట్టూ కలియ తిరిగింది

"అబ్బ, ఎన్ని వెరయిటీలో!" అనుకుంది.

ఒక కౌంటర్ ముందు ఆగింది, కొన్ని చీరలు తిప్పి చూసింది

"షోలెస్ చీరలమ్మగారూ!" అన్నాడు కౌంటర్ బోయ్.

కామాక్షి అర్థం కానట్లు అతని ముఖంకేసి చూసింది.

"షోలెస్ వెరైటీ అండీ! అంటే ఈ చీరలు ఎక్కువ వాడకుండానే కొంటారు. చాల మంచి వెరైటీ!" అన్నాడతను.

చీరలు కొన్ని తిరగేసి చూసింది. బాగానే వున్నవనిపించాయి.

ధర అడిగింది

"నలభై అయిదు!" అన్నాడతను.

కామాక్షి ముఖంలో కొంత ఆశ్చర్యం చోటుచేసుకుంది.

అది గమనించి మరల అన్నాడతను— "నలభై అయిదు రూపాయిలమ్మగారూ! పోనీ నలభై వేసుకోండి. బజారులో నూటయాభయి ఉంది దీని ధర!"

నిజమే! బయట షోరూముల్లో అలాంటి చీరలు దాదాపు నూట యాభయి పలుకుతున్నాయి.

"ఇంత తక్కువ ధరకు మీకెలా గిట్టుబాటవుతుంది!" కుతూహలంగా అడిగింది

"మాది కొత్తకంపెనీ అండి! అడ్వర్టయిజ్‌మెంటుగాను ముందుగా దేశవ్యాప్తంగా ఎగ్జిబిషన్‌లు పెట్టాము. రెండు నెలలు గడిస్తే మా కంపెనీ కూడ పాప్యులారిటీ అందుకుంటుంది. అప్పుడు ఈ చీర ఖరీదు కూడ నూటయాభయి తాకుతుంది ప్రస్తుతం దాదాపు నష్టాని' అమ్ముతున్నామన్నమాట!" వివరించాడతను.

చివరకు తనకు బాగ నచ్చిన చీర సెలెక్ట్ చేసింది కామాక్షి— లేత గులాబీ రంగుపై పింక్ కలర్‌లో దాని మ్మపూలు పర్చుకున్నాయి. థిక్ బ్రౌన్ కలర్‌లో మామిడిపిందెల బోర్డర్.

"సింపిల్ అండ్ అట్రాక్టివ్!" అనిపించింది.

మనీ కౌంటర్‌లో యాభయి రూపాయిల నోటు యిచ్చింది చీర ప్యాకెట్‌తోపాటు పదిరూపాయిలు తిరిగి యిచ్చాడతను.

ఇల్లు చేరిన కామాక్షి ఆ చీరను చాల మురిపెంగా మరోసారి చూసుకుంది. పండుగల కోసమని అట్టిపెట్టకుండ మరు రోజు ఆఫీసుకు కట్టుకెళ్ళింది. రెండు రోజుల తర్వాత ఆ చీరతోనే సినిమా చూసింది.

తిరిగి ఆదివారం వచ్చింది

చీరను ఒకసారి నీళ్ళలో జాడిస్తే బావుంటుందనుకుంది కామాక్షి.

మిగతా బట్టలతోపాటు నానబెడితే వాటి మురికి, రంగు కొత్తచీర కంటుకుంటాయని వేరే బొక్కెనలో కొంచెం వాషింగ్ పౌడర్ వేసి నానబెట్టింది

సరిగ్గా పావుగంట గడిచింది.

ముందుగా కొత్తచీర పిండి, ఆ నీళ్ళలో మిగతా బట్టలు పిండుదామనుకుంది. పెరట్లో నవ్వుతున్న తెల్లగులాబీల వైపు చూస్తూ బొక్కెనలో చెయ్యి పెట్టింది కామాక్షి.

ఆశ్చర్యం! చేతికి చీర తగల్లేదు.

"ఇంతలోనే ఏమయిందా!" అని బొక్కెనలోకి చూపు సారించింది.

షాక్ తిన్నట్లనిపించింది.

ఓ కొత్తరకంపాకంలాగా అనిపించింది. చేతితో దేవి చూసింది సన్నని సేమ్యా తీగల్లాంటి దారాలు తేలియాడుతున్నాయి.

"పాయసం"లో (బొక్కెనలో) చేయి అట్లాగే ఉండిపోయింది. కళ్ళు కొంచెం బైర్లు కమ్మినట్లున్నాయి. అక్కడే కూర్చుంది కామాక్షి.

"ఎగ్జిబిషన్‌లో. బట్టలు తొందరపడి కొనరాదు" — లోగడ ఓ స్నేహితురాలు అన్నమాటలు లీలగా వినిపించసాగాయి.

—కెప్టెన్ షేక్ మౌలాలీ

---

ఒక కంపెనీలో పనిచేస్తున్న ఉద్యోగి కాషియర్ దగ్గరికెళ్ళి తనకందిన నెలజీతం కవరు టేబుల్ మీద పెట్టాడు.

"జీతం తక్కువిచ్చారు."

కాషియర్ కవరులో నోట్లు తీసి లెక్కపెట్టి "అవును ఇరవై రూపాయలుతగ్గింది" అంటూ లెడ్జర్ తీసి చూశాడు "మిస్టర్! కిందటినెల నీకు ఇరవై రూపాయలు ఎక్కువిచ్చాము. అప్పుడాచ్చెప్పలేదే నువ్వు?"

"ఒకసారి తప్పుచేస్తే పోనీలే అని సర్దుకున్నాను. వరసగా మీరిలా తప్పుచేస్తుంటే ఎలా సహించగలను!"

---

బాగా తాగొచ్చిన వీరుబాబు భార్యకేం చెప్పాలో రిహార్సల్ వేసుకొని, ఇంట్లోకి వచ్చి రాగానే "ఇదిగో చూడు కనకం! ఇవాళ ఏం జరిగిందంటే" అంటూ తమావణగా మాట్లాడబోయాడు.

"మీరేం చెప్పక్కర్లేదు. వాసనే చెప్తూంది" అందా సత్యభామ ముక్కు మూసుకుంటూ.

—కె. మదన్‌మోహన్‌రావ్

విజయవాడ

---

**THE TELUGU FINE ARTS SOCIETY, Inc.**

( A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION )

77 Hillcrest Avenue, Morristown, NJ 07960

తెలుగు కళాసమితి

TELUGU FINE ARTS SOCIETY

MEMBERSHIP APPLICATION FORM

19___( NEW/RENEWAL)

MEMBER: MR/MRS DR/MS ____________________
LAST FIRST

SPOUSE: MR/MRS DR/MS ____________________
LAST FIRST

CHILDREN/ DATE OF BIRTH ____________ ____________
____________ ____________
____________ ____________

ADDRESS: ____________________
NO./STREET/APT.NO.
____________________
CITY/STATE/ZIP CODE

PHONE: ____________________

OCCUPATION: ____________ ____________
MEMBER'S SPOUSE'S

I DO NOT HAVE ANY OBJECTION TO PUBLISH MY NAME/SPOUSE'S NAME/ CHILDREN'S NAMS/CHILDREN'S AGES/ADDRESS/PHONE No/MY OCCUPATION/ SPOUSE'S OCCUPATION IN YOUR ANNUAL MEMBERSHIP DIRECTORY.

(PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

DATE____________ SIGNATURE____________

MEMBERSHIP: ( ) LIFE $125/YR ( ) FAMILY $20/YR
( ) SINGLE $15/YR. ( ) STUDENT $10/YR.

CHILDREN ABOVE 18 YEARS AND WORKING SHOULD OBTAIN SEPARATE MEMBERSHIP.

PLEASE MAIL CHECKS WITH THE APPLICATION FORM TO, TFAS C/O RAMAKRISHNA CHALIKONDA, 1650 OHIO AVE NORTH BRUNSWICK, NJ 08902. (201) 937-6991

Children of the members automatically becomes members of the TELUGU YOUTH ASSOCIATION.

Telugu Jyothi is being sent every month to the members of the Telugu Fine Arts Society. The Mailing is done through THIRD CLASS MAIL and it normally takes between one and three weeks to reach the members. First Class Mail is expensive costing about $0.85 per issue. The Post Office will not redirect the third class mail unless specific instructions are given to the mail-person. When the issue is returned to us, TFAS will be charged about $0.60 for every such returned issue. Therefore it imperative on the partof the members to send in their CHANGES IN THE ADDRESS AS SOON AS IT IS AVAILABLE. The printing and publication of the magazine has also become expensive and as such we request you to send in the membership fees right away. TELUGU JYOTHI IS THE ONLY TELUGU MAGAZINE PUBLISHED IN THE UNITED STATES AND DISTRIBUTED NATIONALLY TO ALL MEMBERS.

++++++++++++++++++++++++++++++++++++++++++++

Change in Address:

Name:____________________

Address:____________________

City, State, Zip:____________________




• 22 kt. GOLD SETS

EXCLUSIVELY DESIGNED With.

- Precious & Semi Precious Stones
- Ear Rings, Rings, Bangles,
- Bracelets, Pendants, etc.
- Both South & North Indian Designs.

24 kt. GOLD BANGLES,

- CHAINS, COINS etc.
- PEARLS • CORAL
- JADE • GARNET
- CRYSTALS etc.

• FASHION JEWELRY SETS

(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

CORAL & JADE NOVELTY INC.
80-35 159th STREET, JAMAICA N.Y. 11432
CALL SHANTA BHAT • 718-591-5154

# A Message From The Bank Non-Resident Indians Like To Call Their Own....

**Watch Your NRI Deposits In India Grow Fast With Our Highly Competitive Interest Rates!**

EARN:

**Upto 17.92% Per Annum On Your Non-Resident Rupee (NRE) Deposits**
(Yield for a 5-year deposit with reinvestment plan)

**Upto 11.34% Per Annum On Foreign Currency Non-Resident (FCNR) Deposits**
(Yield for a 3-year deposit with reinvestment plan)

Your Deposits Are:

**REPATRIABLE.**
**FREE** of income tax and wealth tax in India.
**FREE** of gift tax for gifts to close relatives.

With our **Personalized Service** we can provide you with details on many more attractive schemes to suit your particular needs. Just contact any of our nearest overseas branches, or one of the 1900 branches in India.

**Current Effective FCNR Rates (in US$)**

| PERIOD | SIMPLE INTEREST | EFFECTIVE ANNUAL YIELD |
|---|---|---|
| 6 Months | 9.50% | 9.50% |
| 1 Year | 9.75% | 9.99% |
| 2 Years | 10.00% | 10.77% |
| 3 Years | 10.00% | 11.34% |

बैंक ऑफ़ इंडिया
(भारत सरकार का उपक्रम)

**Bank of India**
(Government of India Undertaking)

**HEAD OFFICE:** Express Towers, Nariman Point, Bombay 400021, India
**NEW YORK BRANCH:** 277 Park Avenue, New York, NY 10172 • (212) 753-6100
**SAN FRANCISCO AGENCY:** 555 California Street, Suite #4444, San Francisco, CA 94104 • (415) 956-6326
**WEST INDIES BRANCH:** P.O. Box 694, Grand Cayman, Cayman Islands, West Indies

FOR FDIC INSURED LOCAL DEPOSITS & NON-RESIDENT INDIAN DEPOSITS
PLEASE CALL OUR TOLL-FREE NO: **1-800-232-2828**

## ANSWERS TO THIS MONTH'S 20 QUESTIONS



1. Right now, there are 210 countries (independent) in the world; and in cours of time, some more 'protectrate' colonies may become independent.
2. The world's smallest independent state is Vatican City with 0.17 sq mile area, about 1000 population and "0" birthrate. (for obvious reasons).
3. China with an estimated population of 1054 millions in 1986 (almost 1 in 4 of world population) leads the rest; India is expected to overtake China by the year 2000 according to WHO experts.
4. The countries are : Albania, Algeria, Andora, Angola, Anguilla, Antigua, Argentina, Australia, and Austria.
5. Zaire, Zambia and Zimbabwe, all in Central and Southern Africa, more or less North to South in order. Zaire is the biggest of the three.
6. Monaco! If Monaco's ruling King or Queen should ever be without an heir, the country ceases to be a sovereign state, under a 1918 agreement with France. It becomes a self governing French Protectrate.
7. Bolivia ! After its independence in 1925, Bolivia lost much of its territor in wars, including its Atlantic coastline and the navigational route along Parguay River to Atlantic. Its navy now protects the Lake Titicaca.
8. Canada! Indonesia, consisting manily of some 14,000 islands has the second largest coastline of the world, although it is 15th largest nation.
9. The West Indian Island of Tobago changed hands 31 times in 17th and 18th centuries as one country after another, sought to use the island as a naval base. In 1814, Britain got it, joined it with Trinidad in 1899 as a British Crown Colony. It got its independence in 1962.
10. Believe it or not, there is one ! British National Anthem "God Save the King (or Queen)" TUNE, was used by Germany, Switzerland, USA for varying periods of time, although the exact words used, were different, until each country reaslised that they should have their own tunes/music. Denmark, Sweden, and Russia also used the same tune. Liechtenstein still uses the tune.
11. Little Diomede island (USA) and Big Diomede (USSR) are only 2.5 miles apart but are one day apart, as the international date line crosses between them
12. You guessed it right ! America ! No other country in the world has this diversity.
13. Oman. It is ruled by the Sultan; population 1.25 million.
14. Yugoslavia ! It is the one country with two alphabets (Roman and Cyrillic), three religions, four principal languages, five main nationalities, six republics and seven bordering countries !
15. Bolivia lost more than 50% of its territory after independence, due to wars with neighbours; so too, Poland. It was second biggest in Europe once. Some was lost in wars by 1772; but by 1795 nothing of Poland was left. Poland reemerged in 1918, after WW I; Poland was 'wiped' out of map in a 24 hrs 'blitz' by Germany, Austria and Prussia in the beginning of WW II, but came back into existance again after WW II, thanks to Russia.
16. Apart from Vatican (0.17 sq.mi), Monaco (0.7 sq.mi) and Gibralter (2.2 sq m
17. Canada, China and USA in that order. Do you know, USSR is more than twice the size of USA ?
18. Some 50 countries are not members of United Nations for some reason or othe The notable ones are : Switzerland, Taiwan, both North and South Korea,
19. Sudan with 967,500 sq.miles leads; Algeria with 919,590 sq mi and Zaire with 905,365 sq mi come next.
20. Of course, India with 68 documented languages (including some without scrip

---

## TELUGU JYOTHI'S QUESTION OF THE MONTH (DEC '89) KVR

Q : Which is the only city in the world which is on two continents ?

Answer in next month's issue.

---

YOUR CONTRIBUTIONS & PARTICIPATION IS ENCOURAGED.

TEASERS (FROM P ) 1. CHINA, 2. BUFFALO, NY

ന്യൂയോർക്കിൽ നിങ്ങൾക്കുവേണ്ടി ഒരു വിശ്വസ്ത സ്ഥാപനം

# "Masters of the Masala Dosai"

*-Barney Pace, New York Post, 4/16/89*

## "Lovingly prepared Indian Food"

*-Sylvia Carter, Newsday*

## "Tandoori and Mughali Cooking are First rate"

*-Walter Kaner, New York Daily News*

*Catering for All Occasions Birthday, Wedding, Anniversary.......*

**Full Bar**

- Chicken Tikka
- Lamb Jalfrazi
- Kadai Paneer
- Rava Dosai
- Iddly.......

If they have said this much, what would you like to say? Come to DELHI PALACE, The only place in Queens where south and north meets in "Harmony"

**DELHI PALACE**

**INDIAN CUISINE**

37-33 74th Street, Jackson Heights, NY

Tel:718-507-0666

*Special Lunch 7 Days a Week, Open Mon - Thur* 12-10.30

*Fri* 12-11, *Sat* 1-11, *Sun* 12-10

# INDIA BAZAAR

FOR FINEST INDIAN GROCERIES & LATEST VIDEO MOVIES

VISIT US AT

## INDIA BAZAAR

42-65 Main St., Flushing, N.Y. 11355
(718) 358-5252
OPEN 7 days 10:00 AM to 7:30 PM

NEW JERSEY
170 South Main St., Metuchen, N.J. 08840
(201) 549-8444
Tue-Fri 2:30 PM-7:30 PM
Sat-Sun 11:00 AM-7:30 PM (Monday closed)

204 Hudson St., Hoboken, N.J. 07030
(201) 653-8116
Mon-Fri 4:00 PM-8:30 PM
Sat-Sun 10:00 AM-7:30 PM

## GANESH GROCERIES

72-26 37th Ave., Jackson Heights, N.Y. 11372
(718) 458-7100
OPEN 10:00 AM to 7:30 PM, closed Tuesday

42-75 Main Street, Flushing, N.Y. 11355
(718) 961-9311
OPEN 10:00 AM to 7:30 PM, closed Monday

***COME TO OUR STORES WHERE QUALITY COUNTS MORE AND COSTS LESS***

**Mail orders shipped everyday by UPS/cod**

# GANESH GROCERIES

# ONE·STOP·TRAVEL

## Travel is more than tickets—and we're more than an average agency—we're full service!

- Business travel
- Complete vacation planning
- Cruise Specialists
- Club Med Experts
- Gift Cheques
- 1400 Offices* worldwide for your convenience and assurance
- American Express® Travelers Cheques

WORLDWIDE · CUSTOMER CARE

AMERICAN EXPRESS Travel Service

* Offices of American Express Travel Related Services Company, Inc., its affiliates and representatives.

*Shanthi Travel, Inc.*

194 DIAMOND BRIDGE AVE., POST OFFICE BOX 446,
HAWTHORNE, NEW JERSEY 07507
(201) 423-4444

Member ASTA American Society of Travel Agents

AMERICAN EXPRESS Travel Agency Representative

# SAM & RAJ





**NEW YORK'S NEWEST LANDMARK**

Sam Raj

KING OF OVERSEAS AND DOMESTIC APPLIANCES

SEIKO AND CITIZEN WATCHES - UP TO 50% OFF

•

LARGE SELECTION OF COLOR TV'S

•

STEREO

•

LARGE SELECTION OF HOUSEWARE PRODUCTS

•

MICROWAVE OVENS, MAJOR APPLIANCES, TELEPHONES

•

ALL KINDS OF AUDIO AND VIDEO CASSETTES

•

LARGE SELECTION OF CAMERA, V.C.R.'s & CAM CORDERS

•

CANON COPIERS

(718) 651-6969

(718) 446-1004

Sam and Raj

**The Appliance People**

37-08 74th Street, Jackson Heights, N.Y. 11372

(718) 651-6969 / (718) 651-6971

Open 7 Days A Week ★ ~~14~~ 16 Years of Savings & Service

**Transfer of residence customers should call for special deals on all major appliances and shippings**